ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM, SRIKAKULAM

24-11-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 294, పేజీలు : 12 వెల : 6.50

అప్పన్న సన్నిధిలో భారత్ క్రికెటర్లు 2లో

సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి కన్నుమూత 9లో

# విద్యార్హతతోనే 'కల్యాణమస్తు'

## షాదీ తోఫాకు కూడా అవే నిబంధనలు


గురువారం కల్యాణమస్తు, షాదీతోఫా నగదు జమచేస్తున్న సిఎం జగన్

### ఆ రెండు పథకాల లబ్ధిదారులకు నగదు జమ చేసిన సిఎం జగన్

### నూరుశాతం అక్షరాస్యత దిశగా సాగుతున్న రాష్ట్రం

**విజయవాడ, నవంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం రాష్ట్రంలో ఏ సంక్షేమ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చిన భవిష్యత్తు ప్రయోజనాలకు దృష్టిలో పెట్టుకుంటుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రాన్ని సంపూర్ణ సాక్షరాతాంధ్రగాచూడాలన్నదే తన లక్ష్యం అన్నారు. చదువులను మరింతగా ప్రోత్సహించే దిశలోనే వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా కార్యక్రమాలను నిర్మాణాత్మకంగా అమలులోకి తీసుకుని వచ్చామని ఏపీ .కేవలం వందకు వందశాతం సాక్షరతే అనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచించడం లేదన్నారు. నూటికి నూరుశాతం పట్టభద్రులుగా ఉండాలన్నదే లక్ష్యంగా పెట్టుకుందన్నారు.అప్పుడే సంపూర్ణ అక్షరాశ్యతను సాధిస్తామన్నారు. కల్యాణమస్తు, షాదీతోఫా కార్యక్రమం ద్వారా లబ్ది లభించాలంటే వధువు,వరులు ఇద్దరు కచ్చితంగా 10వ తరగతిలో కనీస ఉత్తీర్ణతను సాధించాలన్నారు. బాల్య వివాహాలను నివారిం ≫2



## విశాఖలో 35 ప్రభుత్వ శాఖలకు భవనాల కేటాయింపు

### ఉత్తర్వులు జారీ

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ పట్టణంలో 35 ప్రభుత్వ శాఖల కార్యాలయాలను ఏర్పాటుకు భవనాలను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మంత్రులు,ఉన్నతాధికారులు,కార్యదర్శులకు భవనాలు కేటాయిస్తూ ఆదేశాల జారీ చేసింది.2.27లక్షల చదరపు అడుగుల స్దలం అందుబాటులో ఉందని ప్రభుత్వం ఉత్త_ర్వుల్లో తెలిపింది. కార్యాలయాలు,విడిది అవసరాలకు కుడా భవనాలు కేటాయించింది. ఆంధ్ర యూనివర్శిటీ, రుషికొండ, చినగదిలి సమీపంలో భవనాలు కేటాయించారు.పలు శాఖలకు ఎండాడ, హనుమంత్వాక ప్రాంతాల్లో కేటాయించారు.జీఏడీ,ఆర్థిక, గ్రామ,వార్డు సచివాలయ, ఇంధన మినహా ఇతర శాఖలకు భవనాలు కేటాయించారు.

అధికారుల కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వ శాఖలకు భవనాలు కేటాయించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.సీఎం క్యాంపు కార్యాలయం ఎక్కడో ప్రభుత్వం జీవో వెల్లడించలేదు.ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాలను అనుసరించి విశాఖలో వివిధ కీలక శాఖలు మజిలీ కార్యాలయాలను నిర్వహిస్తాయని భావిస్తున్నారు.ఏపీ ప్రభుత్వ పరిపాలనా వికేంద్రీకరణలో భాగంగా విజయవాడ(అమరావతి)లో శాసన రాజధాని, విశాఖ పరిపాలన రాజధాని ఏర్పాటు చేస్తానని ప్రకటించింది.కర్నూలు హైకోర్టును ఏర్పాటు చేసి న్యాయరాజధానిని చేస్తానని వెల్లడించింది.ఈ ప్రతిపాదనకు అసెంబ్లీ మద్దతు ≫2

## ఒబిసి జాబితాలోకి తూర్పు కాపులు!

### రంగం సిద్ధం: ఎంపి జివిఎల్



**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** తూర్పు కాపులను ఒబిసి జాబితాలో చేర్చేందుకు పూర్వరంగం సిద్ధమైందని భారతీయ జనతాపార్టీ ఎంపి జివిఎల్ నరసింహారావు స్పష్టం చేసారు.ఈ విషయంలో సందేహాలకు తావులేదన్నారు.నేషనల్ కమిషన్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (ఎన్‌సిబిసి) తూర్పు కాపులను ఒబిసి జాబితాలో చేర్చేందుకు ఒకటి, రెండు రోజుల్లో సిఫార్సు చేయనుందన్నారు. విజయవాడలో ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనల్లో గత సెప్టెంబరు13న జరిగిన ఎన్‌సిబిసి సమావేశంలో తూర్పుకాపులను ఒబిసి జాబితాలో చేర్చే విషయంపై అన్ని కొణాల్లో చర్చ జరిగిందన్నారు. ఎన్‌సిబిసీ సిఫార్సు చేస్తే ,దాదాపు పని అయిపోయినట్లేనన్నారు.గత ప్రభుత్వాలు ఆ దిశగా ఏ మాత్రం కృషి చేయలేదని ఆయన విమర్శించారు.

ఏపీ సచివాలయంలో డిస్ట్రిక్ డెవలప్‌మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ తొలి సమావేశం జరిగిందన్నారు.తాను ఈ సమావేశంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం పథకాల వారిగా జారీ చేసే నిధులకు తగిన ప్రచారం కల్పించకోవడంపై ప్రశ్నించినట్లు తెలిపారు.జలజీవన్ మిషన్(జేజెఎం) కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు ఎందుకు కేటాయించడంలేదని ప్రశ్నించినట్లు తెలిపారు.దేశంలో నరేంద్రమోడీ ప్రధాని కావడం ఖాయమన్నారు.

తమ పార్టీ తెలంగాణాతో సహా ఎన్నికలు జరిగే అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తోందన్నారు.తమ పార్టీ ఏపీలో జనసేనతో మాత్రమే కలిసి పోటీ చేయలనుకుంటుందన్నారు. పార్టీలో కొందరు వ్యవహర నాయకుల వ్యవహర సరళి వారి ఆలోచన వైఖరికి అనుకూలరీతిలో ఉంటుందన్నారు.ఆ అంశాలు అధిష్టానం పరిధి లోనివన్నారు.


బస్సుయాత్ర సభకు హాజరైన జనసందోహం


గురువారం బొబ్బిలిలో జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్ర సభలో మాట్లాడుతున్న డిప్యూటి సిఎం ముత్యాల నాయుడు తదితరులు

## వైఎస్సార్ ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం


**బొబ్బిలి (విజయనగరం జిల్లా) నవంబరు 23 ప్రభాతవార్త:** గిరిజన ప్రాంతానికి చెందిన వ్యక్తిని ఉప ముఖ్యమంత్రిని చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని, సామాజిక సాధికారత అంటే ఇదేనని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. గురువారం సాయంత్రం బొబ్బిలిలో స్థానిక శాసన సభ్యులు శంబంగి వెంకట చినప్పలనాయుడు అద్యక్షతన వైఎస్సార్సీ సామాజిక బస్సు యాత్ర జరిగింది. దీనికి ముందు వైఎస్సార్సీ ప్రజా ప్రతినిధులు, పార్టీనాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ పరిధిలోని రామభద్రపురం నుండి భారీ బైకుర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్సు యాత్ర జరిగింది. ఈ సందర్భంగా బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ బొబ్బిలిలో గతంలో ఎన్నడు చూడని అభివృద్ది జగన్‌మోహనరెడ్డి పాలనలో చూస్తున్నామన్నారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడంలో భాగంగానే విశాఖలో పరిపాలన రాజధాని పెట్టాలనే సిఎం జగన్‌ఆలోచన అని, ఇదిఉత్తరాంధ్రాకి సువర్ణ అవకాశమన్నారు. సామాన్య రైతుకుటుంబంలో పుట్టిన వ్యక్తులను ప్రజాప్రతినిధులుగా చేయడమేకాకుండా ఉన్నత ≫2

### ఐఆర్‌ఆర్ కేసు:

## బాబు బెయిలుపై నేడు హైకోర్టు విచారణ

**విజయవాడ, నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:**రాజధాని ప్రాంతంలో అంతర్గత రహదారి (ఐఐఆర్)లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిందితునిగా ఉన్నారు.ఈ కేసులో తనకు ముందస్తుగా బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఆయన తరపు న్యాయవాదులు ఎపి హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్ ఈ నెల24న అంటే శుక్రవారం హైకోర్టు విచారించనున్నది.ఇప్పటికే ఈ కేసులో చంద్రబాబు న్యాయవాదులు హైకోర్టు ముందు తమ వాదనలు విన్పించారు.గురువారం సీఐడి న్యాయవాది శుక్రవారం తన వాదనలను విన్పిస్తుంది.

## నేడు విశాఖకు పవన్



**అమరావతి, నవంబరు 23, ప్రభాత వార్త ప్రతినిధి:** మత్స్యకారులకు ఆపత్కాలంలో అండగా నిలబడేందుకు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ శుక్ర వారం విశాఖపట్నం రానున్నారు. మత్స్యకారుల జీవనోపాధికి దోహదపడే ఫిషింగ్ బోట్లు ఇటీవల అర్ధరాత్రివేళ అగ్ని ప్రమాదంలో దహనం అయ్యాయి... ఆ బోట్లు యజమానులను పరామర్శించి రూ.50వేలు చొప్పున ఆర్థికాసయం అందజేయనున్నారు.. మత్స్యకారులకు అండాగ నిలిచేందుకు స్వయంగా తానే సహాయం చేయటానికి వస్తానని పవన్ మాట ఇచ్చారు.. ఈమేరకు శుక్రవారం మధ్యాహ్నం విశాఖకు చేరుకుని ఫిషింగ్ హార్బర్‌లోని ఘటనాస్థలాన్ని పరిశీలిస్తారు. బాధిత మత్స్యకారులతో సయయంగా ఆయన మాట్లాడతారు.. వారి జీవనస్థితిగతులను అడిగి తెసుకుంటారని పార్టీశ్రేణులు తెలిపారు.


ఉపాధ్యాయులను విచారిస్తున్న డిప్యూటీ డిఇఒ రాజగోపాల్‌రెడ్డి

## విద్యాశాఖాధికారితో విచారణ కమిటీ ఉక్కిరిబిక్కిరి

- డెలివరీ చలానాతో పరారైన అధికారి
- అయోమయంలో విచారణ కమిటీ, కస్తూర్బా యాజమాన్యం
- అధికారి ఆదేశాలు బేఖాతరు
- స్కూళ్ల విచారణకు డుమ్మా

**రాజంపేట, నవంబరు 23, ప్రభాతవార్త:** విద్యాశాఖలో జరుగుతున్న మండల విద్యాశాఖాధికారి అక్రమాలకు ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాలోని విద్యాశాఖ ఉన్నతాధికారులకు పెద్ద సమస్యగా మారింది. గత ఆరు నెలల నుంచి ఓబులవారిపల్లె మండలంలో విద్యాశాఖాధికారిగా అక్రమాలు, అవినీతి,ఆగడాలు 6నెలలుగా మితిమీరిపోతూ మండలంలోని ఉపాధ్యాయులను విద్యపట్ల ఆసక్తిలేకుండా వివాదాలతో ఊగిసలాడు ≫2



టన్నెల్ నుండి కార్మికులను వెలికి తీసేందుకు ప్రభుత్వం చర్యలు


ఘటనా ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్ సింగ్

## తుదిదశకు 'టన్నెల్' రెస్క్యూ ఆపరేషన్

### 41 మంది కార్మికులను రక్షించేందుకు చర్యలు

**డెహ్రాడూన్, నవంబరు 23:** ఉత్తరాఖండ్ సిల్క్యారా టన్నెల్ కుప్పకూలిన ఘటనలో అందులో చిక్కుకు పోయిన 41 మంది కార్మికులను రక్షించేందుకు రెస్క్యూ కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయి. విదేశీ నిపుణులతో పాటు ఎన్డిఎంఎ, ఇతర ఏజెన్సీలు గత 12 రోజులుగా వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. తాజాగా వారి ప్రయత్నాలు తుది దశకు చేరుకున్నాయి. మొత్తం 52 మీటర్ల దూరంలో చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు మరో 10 మీటర్ల డ్రిల్లింగ్ చేస్తే సరిపోతుంది. వారిని విజయవంతంగా బయటకు తీసుకురావచ్చు. తాము మిమ్మల్ని రక్షించే పనుల్లో దగ్గరకు వచ్చామని కార్మికులకు ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ దామి భరోసా ఇచ్చారు. ఇదిలా ఉంటే ఉత్తరకాశీ సొరంగం వద్దకు స్థానిక గ్రామస్తులు దేవతామూర్తులను పల్లకీలో అక్కడికి తీసుకు వచ్చారు. టన్నెల్‌లో కార్మికులు చిక్కుకు పోయినప్పటి నుంచి స్థానికంగా ఉన్న ≫2


గురువారం శ్రీసిటీలో ఏసి పరిశ్రమను ప్రారంభించిన జపాన్ ప్రతినిధులు

## శ్రీసిటీలో మరో ఏసి పరిశ్రమ

### ఆగ్నేయ ఆసియాలోనే అతిపెద్ద ప్లాంట్

### 75.5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు

**తడ, నవంబరు 23 ప్రభాతవార్త:** తడకు సమీపంలోని శ్రీసిటీ పారిశ్రామిక వాడలో జపాన్‌కు చెందిన బహుళజాతి ఎయిర్ కండిషనింగ్ తయారీ కంపెనీ డైకిన్ తన ఉత్పత్తులు ప్రారంభించింది. డైకిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (డిఐఎల్) అనుబంధ సంస్థ డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ గురువారం శ్రీసిటీలోని డొమెస్టిక్ టారిఫ్ జోన్‌లో 75.5 ఎకరాల విస్తీర్ణంలో ఈ అధునాతన పరిశ్రమను ప్రారంభించింది. ఇది ఆ సంస్థకు సంబంధించి మన దేశంలో ప్రారంభించబడిన మూడవ యూనిట్. ఆగ్నేయ ఆసియా ఖండంలో అతిపెద్ద పరిశ్రమగా చెబుతున్నారు.

జపాన్ కాన్సుల్ జనరల్ మసయుకి టాగా, ఇన్వెస్ట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మరియు సిఇఓ నివృతిరాయ్, జపాన్‌లోని మాజీ భారత రాయబారి సుజన్ హినోయ్, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సమక్షంలో ఈ పరిశ్రమను ప్రారంభించారు. డిఐఎల్ సిఇఓ మరియు ప్రెసిడెంట్ మసనోరి టోగావా, డైకిన్ ఇండియా ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కన్వల్‌జీత్ జావా నూతన ఉత్పత్తి కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్లాంట్‌లో ఏడాదికి 1.5 మిలియన్ ఏసి యూనిట్లతో పాటు కంప్రెసర్లు, కంట్రోలర్ బోర్డులు, ఇతర విడిభాగాలను ఉత్పత్తి చేయనున్నారు. పెరుగుతున్న దేశీయ అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా ఈ పరిశ్రమ అత్యాధునిక ఉత్పత్తులను అందిస్తుందని నిర్వాహకులు తెలిపారు. 2050నాటికి నికర జీరో కార్బన్ ఉద్గారాలను సాధించాలనే డైకిన్ ఆకాంక్షకు అనుగుణంగా దేశీయ అవసరాలతోపాటు పశ్చిమఆఫ్రికా, శ్రీలంక, భూటాన్,నేపాల్, బంగ్లాదేశ్, దక్షిణ అమెరికా, తూర్పు ఆఫ్రికా వంటి ఎగుమతి ≫2



గురువారం వైఎస్ జగన్‌తో రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్ చాంగ్- న్యూన్ కిమ్ భేటీ

# సిఎం జగన్‌తో కొరియా కాన్సుల్ జనరల్ భేటీ

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితో రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్ చాంగ్- న్యూన్ కిమ్ గురువారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌తో సమావేశమయ్యారు.రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్ చాంగ్- న్యూన్ కిమ్‌కు సీఎం జగన్ ఆయన రాక సందర్భంగా పుష్పగుచ్ఛం అందించారు.ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున జ్ఞాపికను అందించారు.ఈ సందర్భంగా రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్ చాంగ్- న్యూన్ కిమ్ ఏపి ప్రభుత్వ విధానాలు,అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు గురించి విన్నానని తెలిపారు.పేదరిక నిర్మూలన దిశలో విద్యకు ఇంత ప్రాధాన్యతను ఇవ్వడం,అందరికి వైద్య అందించం విశేషంగా అభివర్ణించారు.తమ రాష్ట్రంలో యువతలో సృజనాత్మకత శక్తి అధికంగా ఉందని సీఎం జగన్ రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్ చాంగ్- న్యూన్ కిమ్‌కు వివరించారు.కృత్రిమ మేధస్సు ను వినియోగించుకునే దిశలో వారికి విద్యా సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులకు ప్రాథమిక విద్యాస్థాయి నుంచే ఏఐ అభివృద్ధి చేస్తామన్నారు. పారిశ్రామికరణ పరంగా తమ రాష్ట్రంలో అనుకూల పరిస్థితులున్నాయన్నారు. జిఐసిలో తమ రూ.లక్షల కోట్లలో పెట్టుబడులు వచ్చినట్లు వివరించారు.రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్ చాంగ్- న్యూన్ కిమ్ తాము ఏపీకి అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు.

# ఆర్థిక అవకతవకలు

## సిఎం సహా 41 మందికి హైకోర్టు నోటీసులు

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఆర్థిక పరిస్థితుల్లో అవకతవకలు జరిగాయనే అభియోగాలతో నర్సాపురం ఎంపీ కనుమూరి రామకృష్ణం రాజు రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గురువారం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఏపీ హైకోర్టు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో సహా మొత్తం 41 మంది ప్రతివాదులకు నోటీసులు ఇచ్చింది.ఈ కేసు విచారణను డిసెంబరు 14వ తేదికి వాయిదా వేసింది.రాష్ట్రంలో అమలవుతున్న పథకాల మాటున ఆర్థిక అవకతవకలు జరుగుతున్నాయిని రఘురామ తన పిటిషన్‌లో అభియోగించారు.ఈ అంశాలపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరారు.ప్రభుత్వం తరపున ఈ కేసులో ప్రభుత్వం తరపున ఏజీ శ్రీరామ్ వాదనలు వినిపించారు.ప్రజా ప్రయోజన లేకుండా వ్యక్తిగత ఉద్దేశంతో పిటిషన్ వేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్ళారు.పిటిషన్‌కు విచారణ అర్హత లేదని వివరించారు. పిటిషనర్ తరపు న్యాయవాది ఈ కేసులో పిటిషన్ వేయగానే ప్రభుత్వం కొన్ని రికార్డులను ధ్వంసం చేసిందని కోర్టుకు తెలిపారు.అందుకు ఆధారాలున్నాయా? మీ అభియోగాలకు రుజువులున్నాయా! అని న్యాయమూర్తి ఏంపీ రామ కృష్ణం రాజు తరపు న్యాయవాదిని ప్రశ్నించారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం 41మందికి ప్రతివాదులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

# వైఎస్సార్ ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం

పదవులు ఇచ్చి జగన్ తన పక్కన కూర్చోబెట్టుకున్నారని, సామాజిక న్యాయానికి, సాధికారతకి ఇదే నిదర్శనమని అన్నారు. బీసీలకు 17 మంత్రి పదవులను ఇచ్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్, వైఎస్సార్సీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ బొబ్బిలికి రెవిన్యూ డివిజన్ తెచ్చి ఈ ప్రాంత ప్రజల కల సాకారం చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. బొబ్బిలిలో సాధికార యాత్రకు వచ్చిన అశేష జన వాహినిని చూస్తుంటే పట్టలేని ఆనందంగా ఉందన్నారు. దీనిని బట్టి శంబంగి వెంకట చినప్పలనాయుడును మళ్లీ ఎమ్మెల్యే స్థానంలో కూర్చో బెడతారన్న భరోసా వచ్చిందన్నారు. ఈ ప్రాంతంలో చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యపై దృష్టి పెడతామని అన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని దానిని వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోని మంత్రి బొత్స సత్యనారాయణతో పాటు తామంతా కలిసి సరిదిద్దుతామని మజ్జి శ్రీనివాసరావు ఈ సందర్భంగా హామీ తాగునీరు ,సాగునీరు, తదితర ప్రజల అవసరాలను గుర్తించి వాటిని ఎప్పటకప్పుడు పరిష్కరిస్తున్నామని అన్నారు. గత పాలకులు చేయని అభివృద్ధిని బొబ్బిలి ప్రాంతానికి ఎమ్మెల్యే శంబంగి చేసి చూపించారని అన్నారు. సుజయ కృష్ణ రంగారావు మంత్రి పదవి కోసం వైఎస్ఆర్‌సిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి వెళ్లారని, ఎమ్మెల్యేగా, మంత్రిగా ఆయన బొబ్బిలికి చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. పైగా వైఎస్సార్సీపీ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ బొబ్బిలిలో మున్సిపల్ ఛైర్మన్‌గా బీసీ నాయన ఎన్ని సమావేశాలకు హాజరయ్యారో చెప్పగలరా అని ప్రశ్నించారు. అలాంటి వ్యక్తికి అభివృద్ధి అంటే ఎలా తెలుస్తుందని ఆక్షేపించారు. ఇందిరమ్మ కాలనీ, వైఎస్ఆర్ కాలనీలలో, నాయుడు కాలనీలలో పలు అభివృద్ధి పనులు చేసామని అన్నారు. అభివృద్ధికి సహకరిస్తున్న సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి మళ్లీ ముఖ్యమంత్రిని చేయడం మన కర్తవ్యమన్నారు. ఉప ముఖ్య మంత్రి, సాలూరు ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర, ఎమ్మెల్యేలు జోగారావు, బొత్స అప్పల నరసయ్య, పుష్పశ్రీవాణి, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్‌సి పెనుమత్స సూర్య నారాయణరాజు, మున్సిపల్ ఛైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు, కోఆర్డినేటరు శంబంగి వేణుగోపాలనాయుడు, శ్రీకాంత్, ఎంపిపి శంబంగి లక్ష్మి, సంకిలి శాంతకుమారి తదితరులు కూడా ఈ సభలో పాల్గొన్నారు.



సింహాచలం అప్పన్న సన్నిధిలో భారత క్రికెటర్లు

# అప్పన్న సన్నిధిలో భారత్ క్రికెటర్లు

**సింహాచలం నవంబరు 23 ప్రభాతవార్త -** భారత క్రికెట్ జట్టు సభ్యులు వాషింగ్ టన్ సుందర్ ,తిలక్ వర్మ బృందం గురువారం సింహాచలం శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామివారి దర్శించుకున్నారు. ఈఓ. ఎస్. శ్రీనివాసమూర్తి ,ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు పరివారం క్రికెటర్లకు సంప్రదాయంగా స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకున్న క్రికెటర్లు స్వామివారిని ప్రార్థించుకున్నారు. అంతరాలయంలో అర్చకులు వీరి పేరున అర్చన చేశారు. అర్చకులు గోవింద నామస్మరణ చేయగా క్రికెటర్లు శ్రుతికలిపారు. గోదాదేవి సన్నిధిలో హారతులిచ్చారు. క్రికెటర్లను బేడా మండపంలో ఆశీనులనుచేసి నాదస్వర వాయిద్యాలు వేద పండితులు మంత్రోచ్ఛరణల నడుమ అర్చకులు ఆశీర్వాదం చేశారు. స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రాలు, ప్రసాదాలను, క్షేత్ర మహత్యం పుస్తకలను, ఈఓ. క్రికెటర్లకు అందజేశారు. అనంతరం అంతాకలిసి ఆలయ శిఖర దర్శనం చేసుకున్నారు. ధ్వజస్తంభం వద్ద క్రికెటర్లు సాష్టాంగ ప్రణామం చేసుకున్నారు. అధికారులు ,ఉద్యోగులు క్రికెటర్లతో ఫోటోలు దిగారు. క్రికెటర్ల బృందంతో నగరానికి చెందిన మాజీ క్రికెటర్ గౌరీశంకర్ ఉన్నారు.

# విచారణ కమిటీ ఉక్కిరిబిక్కిరి

≫ తున్నట్లు తెలుస్తోంది. దీంతో బుధవారం ఆర్‌జేడీ వెంకట కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు కడప జిల్లా డిప్యూటీ విద్యా శాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆరు మందితో కలిసి విచారణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ మొదటగా మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అవినీతి అక్రమాలపై విచారణ జరిపినట్లు తెలిసింది. ఈ విచారణలో 150 సెట్ల పాఠ్యపుస్తకాలు, జెవిటిఎ కిట్లు పంపిణీ చేసి 202 కిట్లను పాఠశాలకు అందజేసినట్లు అధికారి తప్పుడు రికార్డును రాసుకుంది. విచారణలో ఈ వ్యవహారం బయట పడింది. విచారణలోనే ఉండకూడని ఈ అధికారి ఆమెకు ఇచ్చిన పొరుగు మండలం ఆయన రైల్వేకోడూరు మండలంలోని పాఠశాలల తనిఖీలకు దుమ్మాకొట్టి పైస్థాయి అధికారులు ఇచ్చిన ఉత్తర్వులను బేఖాతరు చేసినట్లు తెలిసింది. విధులకు దుమ్మా కొట్టడమే కాకుండా అనుమతి లేకుండా విచారణ కమిటీలో ప్రవేశించి అక్కడ బయట పడిన అక్రమాల డెలివరీ నోటీసును చూస్తానని తీసుకొని అధికారుల ముందే పారిపోయినట్లు తెలిసింది. దీంతో విచారణ కమిటటీ, పాఠశాల యాజమాన్యం సుమారు గంటన్నర పాటు ఉక్కిరిబిక్కిరి, అయోమయంలో పడ్డట్లు తెలుస్తోంది. ఈ అధికారిపై గత 3, 4 నెలల క్రితమే అన్నమయ్య జిల్లాకు చెందిన విద్యాశాఖాధికారుల కమిటీ విచారణ చేపట్టినట్లు సమాచారం. ఈవిచారణలో ఉపాధ్యాయులు పెట్టిన ఆరోపణలు 26 మేరకు విచారణలో 26 పైగా అవినీతి అక్రమాలు చేసినట్లు నిర్ధారణై ఆ నివేదికలో కూడా ఆర్‌జేడీకి పంపినట్లు తెలిసింది. ఈ మేరకు ఆయన రెండు షోకాజులు కూడా ఆ అధికారికి పంపినట్లు తెలుస్తోంది. ఇంత తతంగం జరిగినా ఆ అధికారిపై చర్యలు తీసుకోవడం తుంగలో తొక్కి తిరిగి పక్క జిల్లా అయిన కడప నుంచి ప్రత్యేక విచారణ కమిటీని నియమించడం పట్ల ఆయన అంతర రహస్యం అంతుబట్టడం లేదు. గత ఆరునెలలుగా ఓబులవారిపల్లి మండలంలో విద్యకు విఘాతం కలిగి ఉపాధ్యాయులు, విద్యాశాఖాధికారుల మధ్య వివాదాలు ముదిరి పాకాన పడుతున్నా వీటిని క్షణంలో పరిష్కరించాల్సిన ఆర్‌జేడీ జాప్యంచేయడం పట్ల అంతు పట్టడం లేదు. వివాదానికి ఈ అధికారి ఆజ్యం పోసి పెంచి పోసిస్తున్నట్లు మండలంలోని ప్రతి ఉపాధ్యాయుడి నోటా వస్తున్న మాటగానే ఉంది. విద్యకు మండలానికే ఆదర్శంగా ఉండాల్సిన ఈ విద్యాశాఖాధికారిణి వ్యవహారశైలి ఒక లేగ దూడతో దొడ్డెడు ఆవులు చచ్చాయన్న చందంగా అనుకోవడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదని తెలుస్తోంది.

# రెస్క్యూ ఆపరేషన్

≫ ప్రజలు వారిని రక్షించాలంటూ దేవతలను ప్రార్థిస్తున్నారు. ఈ రోజు డోలీలో దేవీదేవతలను సొరంగం ఉన్న ప్రాంతానికి తీసుకువచ్చారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ అధికారి లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అటా హస్నైన్ మాట్లాడుతూ 41 మందిని రక్షంచడానికి డ్రిల్లింగ్ పనులు మరో రెండు గంటల్లో పూర్తవుతాయని, కార్మికులు, రెస్క్యూ టీం ఇద్దరూ ప్రమాదంలో ఉన్నారని అన్నారు. కార్మికులను చేరుకోవాలంటే మొత్తం 57 మీటర్లు డ్రిల్లింగ్ చేయాల్సి ఉంటే ప్రస్తుతం 47 మీటర్ల లోతు వరకు పనులు పూర్తయ్యాయి. కార్మికుల చికిత్స కోసం ఇప్పటికే ప్రమాదం జరిగిన స్థలంలో అంబులెన్స్‌లు సిద్ధంగా ఉన్నాయి. వీరికి చికిత్స అందించేందుకు 41 బెడ్లతో ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. నవంబర్ 12న సిల్క్యారా సొరంగం కూలిపోయింది. అందులో పనిచేస్తున్న 41 మంది కార్మికులు చిక్కుకుపోయారు. ఉత్తరకాశీ జిల్లాలో బ్రహ్మఖల్, యమునోత్రి జాతీయ రహదారిపై ఈ సొరంగాన్ని నిర్మిస్తున్నారు.

# భవనాల కేటాయింపు

≫ లభించింది,ఈ క్రమంలో న్యాయసాంకేతిక పరమైన అంశాలను సాంకేతికంగా సరిదిద్దుకుని అనంతరం మూడు రాజధాను బిల్లు తిరిగి ప్రవేశపెడతామని వెల్లడించి సంబంధిత బిల్లును ఉపసంహరించింది.తాజాగా విధానపమైన నిర్ణయాల్లో భాగంగా విశాఖలోను మజిలీ కార్యాలయం ఏర్పాటు చేసుకుని అక్కడ నుంచి పరిపాలనా వ్యవహారాలు సాగించాలని సీఎం జగన్ నిర్ణయించుకున్నారు.ఈ విషయాన్ని ఆయన స్వయంగా వెల్లడించారు.అవసరతను అనుసరించి తాజా నిర్ణయం మేరకు ఆయన విశాఖ,విజయవాడల్లో మకాం చేసిపరిపాలనా వ్యవహారాలు కొనసాగిస్తారు.

# ఎసి పరిశ్రమ

≫ మార్కెట్లకు సేవలు అందించేందుకు వాతావరణ అనుకూల ఎసిలు ఇక్కడ తయారవుతాయని చెప్పారు. ఎయిర్ కండిషనర్ల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం అమలు చేసిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకంలో భాగంగా డైకిన్ సంస్థ భారీ పెట్టుబడితో దీన్ని ఏర్పాటు చేసిందన్నారు.

ఈ సందర్భంగా సంస్థకు చెందిన పలువురు ప్రముఖులతో పాటు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ భారత్ ఆత్మ నిర్భర్ మేకిన్ ఇండియా ఆశయాలకు అనుగుణంగా డైకిన్ సంస్థ సాధించిన విజయాలు, నిబద్ధత అభినందనీయం అని కొనియాడారు.

కేంద్ర టిపిఐఐటి వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరి డి.బాల మురుగన్, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజి ఏజన్సీ గ్రూప్ సిఇఒ కిరణ్ సలికిరెడ్డి, తిరుపతి పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ వి.రామకృష్ణారెడ్డి, తిరుపతి జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్హతతోనే 'కల్యాణమస్తు'

≫ చడం, పిల్లలు చదువులను ప్రోత్సహించడం,పేద కుటుంబాలకు చెందిన చెల్లెమ్మల పెళ్లిళ్లకు అండగా నిలుస్తున్నామన్నారు. ఇదే సందర్భంలో ప్రతి చెల్లెమ్మ, ప్రతి తమ్ముడిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. దూదేకుల, నూర్ భాషాల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని వారికి కుడా వైఎస్సార్ షాదీ తోఫాతో సమానంగా లబ్ది రూ.10,00,000లకు పెంచి అందిస్తున్నట్లు సిఎం జగన్ తెలిపారు. బుధవారం తన వ్యక్తిగత మజిలీ కార్యాలయం నుంచి జూలై-సెప్టెంబరు త్రైమాసికానికి అర్హులైన 10,511 మంది లబ్దిదారులకు రూ.81.54కోట్లు జమచేసారు. మూడు నెలల్లోలో వివాహం చేసుకున్న అర్హులైన 10.511 మంది లబ్దిదారులకు "వైఎస్సార్ కల్యాణ మస్తు", "వైఎస్సార్ షాదీతోఫా" కింద ఈ మొత్తాలను వారి బ్యాంకు ఖాతాలకు కంప్యూటర్ బటన్‌నొక్కి సీఎం జగన్ జమచేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన భారీ మొత్తానికి సంబంధించిన నకలు చెక్కును సిఎం జగన్ ఆవిష్కరించారు. ఇప్పటి వరకు 46,062 మంది వైఎస్సార్ కల్యాణ మస్తు","వైఎస్సార్ షాదీతోఫా" లబ్దిదారులకు రూ.348.84కోట్లు జమ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ జిల్లా కలెక్టరేట్‌లు, కన్వెన్షన్ సెంటర్‌ల్లో ఉన్న మంత్రులు, ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీలు. జిల్లా కలెక్టర్లు, ఆయా శాఖ జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో సిఎం జగన్ తెలిపారు. పేద తల్లిదండ్రులకు తమ పిల్లలను చదివించి, వారి వివాహన్ని గౌరవ ప్రదంగా జరిపించే సామాజిక బాధ్యతను నిర్వహించేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఎస్‌సి, ఎస్‌టీ. బీసీ. మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోనుని ఆడపిల్లలకు "వైఎస్సార్ కల్యాణ మస్తు" కార్యక్రమం ద్వారాను మైనార్టీ యువతులకు "వైఎస్సార్ షాదీతోఫా" ను అందిస్తున్నామన్నారు.వధూవరుల వివాహమైన 30 రోజుల లోపు తమ దగ్గర్లోని గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవా లన్నారు. మధ్య దళారుల ప్రమేయం లేకుండా గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా అర్హులైన వధువు వరులందరికి రూ.1,50,000 వరకు ఆర్థికసాయం అందుతుందన్నారు.వెరిఫికేషన్ పూర్త యిన తరువాత మూడు నెలల పరిధిలో వివా హాలు చేసుకున్న వారికి "వైఎస్సార్ కల్యాణ మస్తు","వైఎస్సార్ షాదీతోఫా" అందిస్తామన్నారు. రాష్ట్రంలోని మహిళలకు సాధికారత కల్పించాలనే లక్ష్యంతో కులాంతర వివాహాలు చేసుకున్న వధువులకు వారి ఖాతాలోనే,అదే కులంలో వివాహాలు చేసుకున్నవధువులకు వారితల్లుల బ్యాంకు ఖాతాల్లో ఆర్థిక సాయాన్ని పలువురి సూచన మేరకు జమచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వ పేద యువతులకు పెళ్లికానుకలను ఇస్తానని చెప్పి మోసగించిందన్నారు.17,709 మంది లబ్దిదారులకు ఇస్తామన్న మొత్తాలు రూ.68.66 కోట్లు ఇవ్వకుండా ఎగొట్టిందన్నారు.తమ ప్రభుత్వం గత ప్రభుత్వం ఇస్తామన్న రెట్టింపు మొత్తాన్ని పేద వధూవరుల పెళ్లికి ఇస్తామని,కార్యచరణను చేపట్టిందన్నారు. ఎస్సీ వర్గాలకు చెందిన వధువుకు పెళ్లికి రూ.లక్ష, ఎస్సీ వర్గానికి చెందిన వధువు కులాంతర వివాహం చేసుకుంటే రూ.1.20లక్షలు,ఎస్‌టీ వధువు పెళ్ళికి రూ.లక్ష,కులాంతర వివాహం చేసుకునే ఎస్టీ వధువుకు 1.20లక్షలు,బిసి వర్గాలకు చెందిన వధువుకు రూ.50వేలు,బీసీ వర్గానికి చెందిన యువతి కులాంతర వివాహం చేసుకుంటే రూ.75వేలు,మైనార్టీ వర్గాలకు చెందిన యువతి వివాహం చేసుకుంటే రూ.లక్ష,విభిన్న ప్రతివంతుల వర్గాల పరిధిలోని వధువుకు రూ.1.50లక్షలు, భవన నిర్మాణ కార్మిక వర్గాలకు చెందిన యువతి వివాహానికి రూ.20వేలు "వైఎస్సార్ కల్యాణ మస్తు","వైఎస్సార్ షాదీతోఫా" కింద అందిస్తామని తెలిపారు.రాష్ట్రంలో విద్యావంతులైన కుటుంబాలు పూర్తిస్థాయిలో వృద్ధి చెందాలన్నలక్ష్యంతో "వైఎస్సార్ కల్యాణమస్తు","వైఎస్సార్ షాదీతోఫా"లు అందించడానికి 10వ తరగతి విద్యార్హతను తప్పనిసరి చేసామన్నారు.ఇక విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయాలనే తీసుకుంటుందన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 24-11-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
ద్వాదశి రా.7.06, రేవతి సా.4.00,
వర్జ్యం లేదు, దు.ఉ.8.31-9.16,
2) మ.12.16-1.06
శుభసమయం లేదు, అనురాధ కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలం గుర్తుండిపోయే పనులు చేయడానికి అనుకూలం. సాంప్రదాయాలపైన మక్కువచూపుతారు.

**వృషభం:** లౌక్యం లోపించడం వలన కొన్ని సమస్యలు ఏర్పడినా దైవానుగ్రహం వలన ఇబ్బందులేర్పడవు.

**మిథునం :** వైజ్ఞానిక విషయాలు ఆకర్షిస్తాయి. రచనా,వ్యాసంగాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు.

**కర్కాటకం :** శుభకార్యాలకు సంబంధించిన విషయంలో మధ్యవర్తులను ఆశ్రయిస్తారు.

**సింహం :** ఆరంభశూరత్వంతో కొత్త పనులను ప్రారంభించే అవకాశాలున్నాయి. ధనలాభం.

**కన్య :** కార్యాలయంలో సమర్థవంతంగా విధులను నిర్వహించగలుగుతారు.

**తుల :** పొదుపు పథకాలకు శ్రీకారం చుడతారు. ఋణం ఇవ్వడం తీసుకోవడం రెండూ తగదు.

**వృశ్చికం :** కాలానుగుణంగా మార్పులు అవసరమని భావిస్తారు. మనోబలం అధికంగా కలిగి ఉంటారు.

**ధనుస్సు :** మిత్రబృందాలతో జరిపే చర్చలు ఆహ్లాదకరంగా సాగుతాయి. పనిభారం అధికంగా ఉంటుంది.

**మకరం :** తగిన చర్యలను చేపడతారు. ఇతరుల మితిమీరిన సలహాలు విసుగుపుట్టిస్తాయి.

**కుంభం :** నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఒక సందర్భంలో మానసికోద్రేకాన్ని కలిగి ఉంటారు.

**మీనం :** ఆహార, ఆరోగ్య నియమాల పట్ల ప్రత్యే శ్రద్ధను కనబరుస్తారు. ధనలాభ సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొం, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:23/11/23

DAY - SINGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 847221
2nd Prize Rs.7000/- 57325
3rd Prize Rs.3500/-
23500 24286 43469 53261 56281
57860 62787 65043 94525 97577
4th Prize Rs.200/-
0597 1967 2191 2588 5419 5849 6569
7511 8617 9044
5th Prize Rs.100/-
0003 0814 2223 2551 3939 4070 6775
8863 9266 9467
6th Prize Rs.50/-
0113 2069 3859 5518 7202 8049 9293
0149 2276 3910 5688 7265 8249 9345
0331 2360 3923 5929 7281 8272 9400
0404 2417 4048 6047 7399 8285 9422
0596 2504 4105 6092 7555 8386 9514
0708 2516 4188 6230 7567 8480 9727
1105 2820 4193 6497 7639 8553 9764
1363 2840 4395 6522 7786 8570 9904
1448 2970 4554 6564 7880 8695 9933
1466 3013 4563 6711 7907 8783 9947
1596 3376 4632 6739 7955 8935
1607 3462 4679 6860 7957 8963
1839 3474 5051 7010 7999 9057
1845 3719 5132 7046 8018 9123
2029 3738 5287 7132 8027 9234

DAY - KUIL SERIES Dr No:214
1st Prize Rs.100000/- 198318
2nd Prize Rs.7000/- 20327
3rd Prize Rs.3500/-
06763 12250 17131 23930 32379
35102 42218 52778 60969 75407
4th Prize Rs.200/-
0363 0738 2202 2601 6484 6746 8051
8442 8551 9404
5th Prize Rs.100/-
0105 1811 3282 4445 5191 5416 5554
6829 7603 8197
6th Prize Rs.50/-
0116 1711 3462 4778 6088 7061 8325
0136 1775 3538 4822 6105 7117 8345
0151 1893 3615 4847 6220 7137 8545
0163 2090 3836 4904 6307 7153 8951
0211 2143 3935 4959 6423 7289 8961
0277 2192 4153 5082 6427 7336 9550
0358 2350 4214 5083 6664 7543 9741
0399 2370 4231 5113 6692 7547 9756
0492 2431 4237 5218 6741 7665 9785
0815 2575 4282 5356 6883 7779 9894
1167 2629 4285 5434 6975 7792
1313 2867 4292 5482 7036 7901
1458 3083 4443 5559 7044 8011
1564 3149 4562 5644 7046 8218
1599 3166 4722 5833 7053 8322

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:23/11/23

DAY - ROSA SERIES Dr No:214
1st Prize Rs.100000/- 739775
2nd Prize Rs.7000/- 63588
3rd Prize Rs.3500/-
05857 20569 40174 57829 65051
69842 69996 70368 84236 95407
4th Prize Rs.200/-
0355 3708 3742 3862 3935 4950 5314
5430 6806 7401
5th Prize Rs.100/-
0189 1726 3741 4528 4997 5496 6928
7603 7681 8327
6th Prize Rs.50/-
0391 2081 3212 4270 5500 7663 8870
0787 2106 3324 4317 5576 7697 9184
0873 2192 3349 4335 5800 7703 9221
0962 2193 3479 4463 5875 7708 9257
1032 2213 3565 4552 5969 7772 9269
1040 2355 3587 4633 6251 7961 9495
1091 2418 3707 4755 6304 7976 9553
1118 2485 3812 4926 6354 7986 9708
1370 2608 3836 4963 6391 8077 9772
1402 2624 3842 5191 6531 8115 9941
1691 2681 3848 5361 6893 8455
1728 2931 3993 5401 6975 8457
1966 3055 4130 5411 7100 8597
2013 3064 4176 5434 7405 8714
2037 3168 4259 5471 7411 8854

DAY - DEAR SERIES Dr No:214
1st Prize Rs.100000/- 669350
2nd Prize Rs.7000/- 34000
3rd Prize Rs.3500/-
19054 30660 38154 38821 49446
63219 65396 68915 84269 92139
4th Prize Rs.200/-
0267 0468 0603 2786 2860 3735 4898
5754 8597 8868
5th Prize Rs.100/-
0066 0205 0463 1492 1690 5066 5231
7019 8170 9075
6th Prize Rs.50/-
0005 1563 2805 4315 5780 6557 8831
0234 1597 2819 4319 5791 6758 8954
0237 1716 3286 4365 5801 6962 9220
0248 1740 3341 4645 5887 7217 9358
0415 1877 3393 4743 5941 7348 9394
0460 1956 3600 4861 5946 7358 9519
0510 1957 3644 5081 5976 7371 9710
0527 2031 3745 5083 6014 7540 9789
0765 2184 3797 5235 6046 7550 9812
0925 2266 3930 5308 6381 7827 9843
1036 2372 4022 5407 6427 8241
1258 2395 4115 5529 6449 8255
1360 2516 4117 5547 6490 8405
1389 2726 4204 5559 6536 8557
1469 2758 4242 5732 6556 8728

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:23/11/23

DAY - THANGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 223349
2nd Prize Rs.7000/- 18496
3rd Prize Rs.3500/-
20289 34797 39715 43759 44895
48828 72526 90354 92959 95559
4th Prize Rs.200/-
1288 2342 2413 2908 2996 3739 5117
5972 6192 7072
5th Prize Rs.100/-
0958 1101 1661 2223 2565 3238 3440
6356 7166 8849
6th Prize Rs.50/-
0043 1452 2956 4247 6324 8241 9496
0248 1611 2981 4511 6372 8474 9508
0250 1723 2998 4558 6546 8479 9518
0270 1725 3185 4659 6678 8580 9521
0279 1885 3231 4740 6725 8638 9558
0301 2180 3283 4819 6886 8737 9572
0539 2260 3484 4856 6955 8777 9708
0716 2302 3494 5228 7439 8865 9742
0769 2386 3526 5252 7571 8906 9901
0881 2517 3544 5438 7650 9012 9988
1070 2599 3600 5737 7902 9148
1139 2621 3613 5740 7981 9173
1156 2625 3628 5863 8118 9291
1289 2695 3955 5927 8130 9334
1401 2869 4019 5971 8189 9484

DAY - VAIRAM SERIES Dr No:73
1st Prize Rs.50000/- 469909
2nd Prize Rs.7000/- 56752
3rd Prize Rs.3500/-
01425 06313 51269 53748 54579
60546 78711 88764 90869 95966
4th Prize Rs.200/-
0484 0714 0987 1264 1943 2190 2662
5885 6075 9407
5th Prize Rs.100/-
0308 2901 5018 5155 6110 6502 7259
8687 9801 9956
6th Prize Rs.50/-
0027 1745 3313 4632 6178 8037 9183
0086 1837 3506 4738 6232 8198 9219
0191 1892 3610 4773 6306 8343 9220
0192 1900 3623 4862 6480 8593 9288
0297 1968 3688 4918 6542 8718 9352
0311 2084 3953 5246 6817 8760 9380
0509 2107 3955 5294 6887 8892 9464
0531 2138 4044 5364 6927 8904 9629
0610 2174 4080 5491 7065 8910 9890
0664 2344 4165 5552 7072 9000 9944
0801 2413 4180 5583 7168 9040
1031 2914 4228 5615 7431 9062
1227 3034 4325 5862 7517 9077
1262 3070 4468 5871 7847 9085
1631 3213 4524 6096 8015 9173

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:23/11/23

DAY - NALLANERAM SERIES Dr No:214
1st Prize Rs.50000/- 619270
2nd Prize Rs.7000/- 68917
3rd Prize Rs.3500/-
10951 39250 42350 45582 47657
61227 67140 68480 79706 87599
4th Prize Rs.200/-
0377 0943 1401 3360 4350 4878 5390
7942 9136 9480
5th Prize Rs.100/-
0108 0865 1155 3179 7738 8088 9021
9079 9868 9873
6th Prize Rs.50/-
0018 0616 2652 3674 5467 7634 9190
0082 0656 2655 3680 5544 7644 9244
0143 0826 2661 3716 5674 7660 9280
0144 0997 2684 3943 5801 7745 9448
0158 1045 2714 4064 6216 7815 9494
0178 1087 2939 4132 6238 8129 9509
0186 1207 3050 4175 6587 8136 9556
0209 1438 3055 4341 6787 8168 9652
0278 1527 3072 4398 6983 8290 9940
0284 1857 3192 4503 7073 8308 9989
0374 2182 3316 4711 7192 8727
0404 2213 3355 5071 7318 8889
0468 2312 3518 5122 7356 8922
0536 2318 3641 5195 7484 8984
0592 2479 3662 5455 7499 9000

DAY - MANI SERIES Dr No:73
1st Prize Rs.50000/- 169514
2nd Prize Rs.7000/- 71993
3rd Prize Rs.3500/-
07056 14455 24270 25595 26257
28506 36614 42048 73370 90953
4th Prize Rs.200/-
0390 0832 3644 4326 6100 7478 9127
9341 9666 9990
5th Prize Rs.100/-
0834 1908 4067 4907 5367 6307 6944
7664 8121 8143
6th Prize Rs.50/-
0088 1380 2939 4134 5816 7473 9068
0222 1410 3041 4411 5836 7725 9091
0260 1478 3099 4494 6132 7751 9563
0271 1662 3235 4769 6272 7945 9625
0290 1863 3255 4817 6288 7952 9709
0394 1892 3344 4844 6329 8180 9770
0425 1961 3362 4896 6427 8355 9804
0487 2334 3444 4919 6534 8417 9814
0593 2457 3636 4928 6613 8435 9900
0679 2463 3716 4981 6736 8465 9937
0961 2512 3745 5362 7031 8514
1140 2673 3821 5614 7156 8657
1178 2747 3915 5741 7277 8669
1211 2755 3944 5790 7282 8674
1362 2790 4048 5814 7301 8706

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:23/11/23

DAY - KUMARAN SERIES Dr No:214
1st Prize Rs.50000/- 157750
2nd Prize Rs.7000/- 59732
3rd Prize Rs.3500/-
10071 13726 18034 25223 25939
45983 70105 92526 97240 99009
4th Prize Rs.200/-
0173 2251 2274 2829 3488 3975 4820
6784 7465 8678
5th Prize Rs.100/-
1293 2451 2953 3280 4659 5835 6015
7267 8802 9258
6th Prize Rs.50/-
0015 1761 2580 4214 5550 6706 8654
0174 1838 2586 4240 5722 6828 8658
0387 1858 2683 4500 5766 7030 8677
0553 1866 2751 4551 5876 7039 8820
0555 1948 2801 4767 6007 7305 8916
0731 1956 2974 4879 6082 7352 9280
0838 1988 3034 4929 6328 7417 9322
0963 2009 3176 4961 6391 7626 9829
0970 2171 3413 5039 6447 7705 9949
1082 2201 3633 5097 6458 7841 9984
1099 2424 3636 5162 6460 7851
1113 2428 3720 5316 6496 7868
1227 2447 3889 5390 6517 8262
1315 2455 4020 5469 6523 8427
1671 2552 4046 5481 6559 8618

DAY - VISHNU SERIES Dr No:214
1st Prize Rs.50000/- 454153
2nd Prize Rs.7000/- 68250
3rd Prize Rs.3500/-
09830 38366 45549 46065 54152
71614 79972 80025 83522 96752
4th Prize Rs.200/-
0977 1341 1444 2370 2531 2680 5673
7624 7653 8267
5th Prize Rs.100/-
0782 2735 4267 4373 4687 5352 5720
6224 7996 9329
6th Prize Rs.50/-
0003 1781 3290 4966 6393 7770 9134
0304 1811 3433 4972 6588 7854 9208
0320 1890 3476 5106 6717 7877 9343
0413 1920 3499 5242 6757 7934 9382
0439 2175 3527 5434 6795 7968 9442
0732 2460 3578 5465 6825 7988 9640
0734 2470 3599 5683 6887 8216 9778
0761 2486 3683 5812 6988 8450 9795
0770 2597 3735 5864 7006 8475 9870
0964 2630 4320 5931 7041 8477 9996
1105 2768 4363 6002 7100 8547
1135 2864 4630 6009 7111 8658
1360 2896 4700 6117 7156 8671
1503 2918 4730 6132 7160 8929
1665 2932 4944 6332 7227 9102

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:23/11/23

SWARNALAXMI SERIES Dr No:214
1st Prize Rs.50000/- 859758
2nd Prize Rs.7000/- 72290
3rd Prize Rs.3500/-
15938 26182 26700 37625 48285
48884 59560 61341 61720 83331
4th Prize Rs.200/-
0673 1009 1876 4093 5420 5730 6630
6691 8342 8509
5th Prize Rs.100/-
0132 0832 1667 2117 4789 5490 6095
6689 7977 8639
6th Prize Rs.50/-
0033 1695 2877 4613 6139 7949 9082
0081 1699 2879 4759 6382 8103 9092
0148 1743 2884 4847 6412 8148 9157
0191 1795 3231 4946 6497 8324 9334
0314 1912 3427 5066 6615 8334 9537
0424 1933 3514 5158 6739 8412 9576
0464 1959 3585 5213 6873 8561 9611
0485 2018 3625 5282 7188 8641 9696
0516 2091 3648 5429 7229 8695 9740
0524 2103 3761 5496 7247 8727 9957
0552 2107 4159 5709 7301 8758
0608 2108 4289 5718 7392 8817
0765 2154 4392 5850 7501 9033
1153 2794 4418 5856 7511 9061
1253 2810 4592 5880 7660 9071

DAY - LION SERIES Dr No:73
1st Prize Rs.50000/- 647350
2nd Prize Rs.7000/- 47403
3rd Prize Rs.3500/-
14729 25301 36565 47886 58355
58868 69779 82448 82896 93311
4th Prize Rs.200/-
4711 4762 4803 7100 7343 7379 7504
8030 8306 9770
5th Prize Rs.100/-
0164 0460 2871 3628 4193 4485 4668
4967 5707 9127
6th Prize Rs.50/-
0045 1573 3429 4496 6149 7750 9279
0056 1790 3459 4851 6257 7832 9417
0093 1847 3488 4863 6319 7888 9455
0253 1856 3507 4919 6511 8088 9488
0818 2349 3571 4920 6564 8107 9544
0827 2493 3648 5002 6625 8120 9683
1056 2525 3700 5022 6677 8222 9692
1128 2536 3734 5064 6690 8227 9725
1147 2576 3756 5310 6876 8558 9771
1156 2884 3822 5312 7064 8784 9917
1187 2923 4022 5603 7322 8873
1274 2963 4077 5700 7338 9034
1380 3156 4276 5721 7449 9151
1490 3256 4446 5824 7642 9161
1563 3276 4490 6106 7673 9253



## ప్రజలకు జరిగిన మేలు వివరించేందుకే సామాజిక సాధికార బస్సుయాత్ర

### ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, నవంబర్ 23, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఈనెల 24వ తేదీన నిర్వహించనున్న సామాజిక సాధికార యాత్ర, భారీ బహిరంగ సభ నిర్వహణకు సన్నాహాలు పూర్తయ్యాని, ప్రజలకు జరిగిన మేలు వివరించేందుకే సామాజిక సాధికార బస్సు యాత్ర జరుగుతుందని ప్రభుత్వవిప్, టిటిడి బోర్డు డైరెక్టర్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను తెలిపారు. మధ్యాహ్నం గం.3లకు ఎస్‌జిఎస్ కళాశాల నుండి బస్సు యాత్ర ప్రారంభం అవుతుందని, గం.3.30ల కల్లా బలుసుపాడు రోడ్ కూడలిలోని సభా వేదికవద్దకు యాత్ర బస్సు చేరుకుంటుం దన్నారు. మంత్రులు ధర్మాన ప్రసాదరావు, విడుదల రజని, మేరుగ నాగార్జున, ఎంపి నందిగాం సురేష్, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, శాసన సభ్యులు కొలుసు పార్థసారధి, వెల్లంపల్లి శ్రీని వాసరావు, వసంత కృష్ణప్రసాదు, మల్లాది విష్ణు, మొండితోక జగన్మోహనరావు, కొక్కిలిగడ్డ రక్షణనిధి, శాసన మండలి సభ్యులు తలశిల రఘురామ్, మర్రి రాజశేఖర్, మొండితోక అరుణ్ కుమార్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్‌బాషా పాల్గొంటారని వివరించారు. భారీ ఎత్తున జరుగనున్న ఈకార్యక్రమానికి నియోజవర్గంలోని అన్ని గ్రామాల నుండి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, అభిమానులు, శ్రేయోభి కోరారు.

## దక్షిణామూర్తికి విశేష అభిషేకాలు-అలంకరణ

**శ్రీకాళహస్తి,నవంబర్ 23 ప్రభాతవార్త** దివ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో వెలసిన దేవుళ్ళుకు భక్తులు మొక్కులు తీర్చుకుంటూ భక్తి పారవశ్యంతో పులకిస్తున్నారు. ఈ నేపధ్యంలో గురుదక్షిణామూర్తికి షోడషాభిషేకాలు, పట్టణంలోని రెండు చోట్ల వెలసిన షిరిడి సాయి బాబా ఆలయాల్లో బాబాకు విశేష పూజలు, పారాయణం చేస్తూ భక్తి తో మొక్కుకున్నారు. ఈ నేపధ్యంలో కర్నాలవీధిలోనూ, మద్రాసు రోడ్డులో వెలసిన షిరిడి బాబా ఆలయాల్లో భక్తులు కిక్కిరిసిపోయారు. ఇక్కడ అనాధలకు వితరణలు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు. కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**గురుదక్షిణామూర్తికి విశేష పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్య క్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య



ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

**ఇక్కడి క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురు దక్షిణా మూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తియే అంటారు. ఈ నేపధ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్బంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్మాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.

**చదువుల రేడుకు విశేషాభిషేకాలు:** ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురు సంక్రమణ సందర్బంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగ స్వామ్యంతో బంగారు తాపటం జరిపించారు. అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వ హించారు. ఉదయం నుంచి గురు దక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణా మూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయ మానంగా అలం కరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతు లిచ్చారు. పూజలు, అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

## శివయ్య సన్నిధిలో కార్మికశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి



**శ్రీకాళహస్తి, నవంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి గురువారం ఏపి రాష్ట్ర కార్మికశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జవహర్‌నాయక్ విచ్చేశారు. ఆయనకు ఆలయంలోని దక్షిణగోపురం వద్ద ఎఈఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుబ్రమణ్యంలు స్వాగతం పలికారు. ఆలయంలో వెలసిన స్వామిఅమ్మవార్లను ప్రత్యేకదర్శనంతో పాటు పూజలు నిర్వహించుకున్నారు. కార్తీక మాసంలో స్వామిఅమ్మవార్లను దర్శించు కునేందుకు ప్రభుత్వ అధికారులతో పాటు, తమిళనాడు, కర్నాటక, కేరళ, మహారాష్ట్రలతో పాటు వివిధ ప్రాంతాల విఐపిలు, భక్తులు పూజలు నిర్వహించు కునేందుకు వస్తున్నారు. ఈనేపధ్యంలో గురువారం రాష్ట్రప్రభుత్వ కార్మికశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జవహర్‌నాయక్ విచ్చేశారు. దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందించారు.



## మత్స్యకారుల ధర్నాకు ఎమ్మెల్యే గొల్లపల్లి మద్దతు

### - పోలీస్ శాఖపై తీవ్ర ఆగ్రహం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, యానం, నవంబర్ 23, ప్రభాతవార్త :** యానం నియోజక వర్గం యానం మత్స్యకారుల ధర్నాకు స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మద్దతు ప్రకటించి పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సావిత్రి నగర్ గ్రామానికి చెందిన కామాడి బైరవ స్వామికి చెందిన బోటుని దగ్ధం చేసిన ఘటనలో పోలీసులు దోషుల్ని పట్టుకోకపోవడంతో గురువారం మత్స్యకారులు పరిపాలనాధికారి కార్యాలయం ఎదురుగా వందలాది మందితో ధర్నా నిర్వ హించారు. ఈ ధర్నాకు స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ మద్దతు ప్రకటించి పోలీసుల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యకారులకు అండగా ఉంటానని ప్రజలందరూ కలిసికట్టుగా ఉండి పోరాడితే ఇటువంటి సమస్యలను పరిష్కరించుకోవచ్చునన్నారు. యానంలో ఒకే సామాజిక వర్గానికి చెందిన కొంతమంది అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఘటనపై అధికారులు సమాధానం చెప్పి తీరాలని దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం ఎటువంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మత్స్యకార గ్రామాల పెద్దలు, నాయకులు పండు సిద్ధార్థ కుమార్, నక్కల సుబ్బన్న, యానం బిజెపి ప్రెసిడెంట్ కనకాల రాజు, సబ్బతి శ్రీనివాస్, సబ్బతి లోకేష్, లంకె లోవరాజు, మహిళలు నాయకులు పాల్గొన్నారు.

## కీచకుడిగా మారిన ఉపాధ్యాయుడు బాలికను నమ్మించి అత్యాచారం

**ప్రభాతవార్త - ఏలూరు, పశ్చిమ** గురువువే తల్లీ దైవం అంటారు కానీ కొంతమంది ఆ ముసుగులో రకరకాల వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. దీంతో గురువుల విలువులకు మరక ఎర్పడుతుంది. అభంశుభం తెలియని పిల్లలకు మాయమాటలు చెప్పి లొంగదీసుకుంటున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై అత్యాచారం జరిపిన కేసు బుధవారం నమోదయ్యింది. పాఠాలు చెప్పాల్సిన గురువు ప్రేమా పెళ్ళి అంటూ మసిపూసి తాళి కూడా కట్టి బాలికపై అత్యాచారం చేసాడు. భీమవరం రూరల్ మండలం తాడేరు శివారు యమునాపల్లి గ్రామానికి చెందిన పుర్రెళ్ళ సోమరాజు వివాహితుడు ఇద్దరు ఆడ పిల్లలు కూడా వున్నారు. ఇద్దరు కూతుళ్ళు ఉండి కూడా అతనికి ఎలాంటి కనికరం లేకుండా మరో ఆడ కూతురుని దారుణంగా అత్యాచారం చేసాడు. 15 సంవత్సరాలు బాలికను తన మోటారు సైకిల్‌పై తాడేరు తీసుకుని వెళ్ళాడు. అక్కడ బాలిక మెడలో తాళికట్టి తన కామాన్ని తీర్చుకున్నాడు. విషయాన్ని బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో బాలికను తీసుకుని వెళ్ళి ఉండి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సోమరాజుపై పోలీసులు అత్యాచారం, పోక్సో, బాల్యవివాహ నిరోధక చట్టాల ప్రకారం ఆకివీడు సి.ఐ. కె.సత్య నారాయణ కేసు నమోదు చేశారు. సమగ్ర దర్యాప్తుకు టీచర్‌పై కఠిన చర్యలు తీసుకునేందుకు దిశ డి.ఎస్.పి. ఎన్. మురళి కృష్ణకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఎస్.పి.యు. రవిప్రకాష్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి సోమరాజుపై జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. వెంకటరమణ ప్రాథమిక దర్యాప్తు జరిపి సస్పెండ్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.



## సామాజిక న్యాయ సారధి సిఎం జగన్

### - రవాణాశాఖ మంత్రి విశ్వరూప్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, శంఖవరం, నవంబర్ 23, ప్రభాతవార్త :** అన్ని సామాజిక వర్గాల్లో వివక్షతకు గురైన వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలోనే న్యాయం జరిగిందని రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. ప్రత్తిపాడు నియోజక వర్గంలో ప్రత్తిపాడు అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద గురువారం సాయంత్రం స్థానిక శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్రప్రసాద్ ఆధ్వ ర్యంలో సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వ హించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీసీలకు అన్ని రాజకీయ పదవుల్లో పెద్దపీట వేసి అంబేద్కర్ , పూలే, బాబు జగజ్జీవన్‌రామ్ వంటి మహనీయులు కోరుకున్న సామాజిక న్యాయం అనే పదానికి అసలైన నిర్వచనం చెప్పిన ప్రజా నాయకుడు సీఎం జగన్ అని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తీవ్ర నిర్లక్ష్యం చూపారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ఇచ్చిన ఓటును ప్రజలు వైఎస్ జగన్‌కి ఇస్తే ఆయన తన నాలుగున్నర వేల పాలనలో సామాజికంగా, ఆర్థికంగా విద్యా పరంగా నివాస్వరంగా ఆత్మాభిమానం చాటుకునేలా అన్ని వర్గాలకు స్థానం కల్పించారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ 14 ఏళ్ళు చంద్రబాబు పేద వర్గాలను మోసం చేస్తే నాలుగున్నర ఏళ్ళలో ఆయా వర్గాలకు అన్ని విధాలా న్యాయం చేసిన నాయకుడు జగన్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూసి అందరివాడు అయ్యాడన్నారు. ప్రత్తిపాడు విచ్చేసిన నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ బస్సు యాత్రలో సాంఘిక సంక్షేమ మంత్రి నాగార్జున, ఎంపీ వంగా గీత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, పార్థసారథి, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కళ్యాణి దవులూరు దొరబాబు, బాపట్ల ఎంపి సురేష్, కుమార్ రాజా, శంఖవరం ఎంపిపి పర్వత రాజబాబు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ తిరుమల పర్యటనకు అప్రమత్తంగా ఉండాలి

### - తిరుపతి జిల్లాకలెక్టర్ ,జిల్లా ఎస్పి

**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** భారతప్రధాని నరేంద్రీమోదీ రెండురోజుల తిరుమల పర్యటన నిమిత్తం ఈనెల 26వతేదీ ఆదివారం రాత్రికి తిరుమలకు విచ్చేస్తున్నారు. 27వతేదీ ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకుని తిరుగుప్రయాణమవుతారు. ప్రధాని మోదీ రెండురోజుల తిరుమల పర్యటనతో తిరుపతి జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించేందుకు నిమగ్నమైంది. ప్రధాని పర్యటనను విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన వ్యూహంపై గురువారం తిరుపతి జిల్లాకలెక్టరేట్‌లో సమీక్షించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలకసంస్థ కమిషనర్ హరిత, రెవెన్యూ అధికారి పెంచలకిషోర్, జిల్లా అధికారులు సమన్వయంగా వ్యవహరించాలని నిర్ధేశించారు. ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ పనుల కోసం రూ.215 కోట్లు మంజూరు

**రాజంపేట, నవంబరు 23, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లాలోని రైల్వేకోడూరు నియోజక వర్గానికి మహర్ధశ వచ్చింది. నియోజకవర్గంలోని పెనగలూరు, చిట్వేలి మండలాలలోని చెరువులు నీటితో నిండి నిగ నిగలాడుతున్నాయి. వీటికోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.215 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ విషయమై అన్నమయ్య జిల్లా నీటిపారుదల శాఖ ఈఈ వెంకటరామయ్య గురువారం 'ప్రభాతవార్త'కు తెలిపారు. ప్రభుత్వం సాగునీటి కోసం మంజూరు చేసిన రూ.215 కోట్ల నిధులతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపట్టి సోమశిల వెనక జలాలను తీసుకొని చెరువులు నింపడం జరుగుతుందన్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సోమశిల బ్యాక్ వాటర్ నుంచి 0.65 టీఎంసీల నీటిని రెండు మండలాలలోని 18 చెరువులకు నీటిని నింపడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా పెనగలూరు మండలంలో దాదాపు అన్ని చెరువులకు, చిట్వేలి మండలంలోని సుమారు 50% చెరువులకు నీటిని నింపడం సాధ్యమవుతుందన్నారు. ఈ రెండు మండలాలలోని 18 చెరువులకు నీటిని నింపితే దాదాపు 10వేల హెక్టార్ల ఆయకట్టుకు సాగునీటిని అందించవచ్చు న్నారు. దీంతో రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పెనగలూరు, చిట్వేలి మండలాలలో ఎప్పటికీ సాగునీటి కొరత ఉండే అవకాశం దాపురించదన్నారు. ఈ రెండు మండలాలలోని ఆయకట్టు భూములు పచ్చని పైర్లతో సస్యశ్యామలంగా ఉంటాయన్నారు. వీటితో పాటు గతంలో కురిసిన వర్షాలకు తెగిని పెనగలూరు పెద్ద చెరువు మరమ్మతు పనులు కూడా రూ.6కోట్లతో చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పనులకు వారం రోజుల్లో టెండర్లు పిలవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## టిటిడి పురాతన సంపదను కాపాడాలని ప్రధాని మోడీకి లేఖ



**తిరుపతి,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** పురాతన మండపాలు, కట్టడాలను కూల్చి, మరమ్మతులు చేయడం, పునర్నించడంపై టిటిడి అధికారులు చూపుతున్న శ్రద్ధ ,ఈ పనులు చేపట్టేందుకు పీఠాధిపతులు, మఠాధిపతులు సలహాలు ఎందుకు తీసుకోవడం లేదని రాలయసీమ పోరాటసమితి కన్వీనర్, శ్రీవారి భక్తుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. పురాతన మండపాల పునర్నిర్మాణం చేయడంపై వారి పర్యవేక్షణలోనే వారి సూచనలు మేరకు పనులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని నరేంద్రమోదీ 26వతేదీ తిరుమల పర్యటన సందర్భంగా గురువారం ఆయనకు లేఖరాసినట్లు నవీన్ తెలిపారు. తిరుమలలో పునర్నిర్మాణం చేసిన పార్వేటమండపాన్ని నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించి గతంలో ఉన్న పురాతన మండపానికి, మండపానికి గత వ్యత్యాసంపై కోట్లాదిమంది శ్రీవారి భక్తుల్లో ఉన్న అపోహలను తొలగించేలా బహిరంగ ప్రకటన చేయాలన్నారు. తిరుమలలోని పార్వేటమండపం, అలిపిరిలో విశ్రాంతి మండపాల వద్ద పురాతన సంపదను జీర్ణోద్దారణ, మరమ్మతుల పేరుతో ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా సూచనలు, సలహాలను పరిగణనలోనికి తీసుకోకుండా టిటిడి ఉన్నతా ధికారులు పనులు పూర్తిచేస్తున్నారని శ్రీవారి భక్తునిగా దేశ ప్రధాని కార్యాలయానికి మెయిల్స్, లేఖల ద్వారా పంపించడం, వారి కార్యాలయానికి చేరినట్లు సమాచారం రావడం శుభపరిణామ మన్నారు. తిరుమలలోని పురాతన మండపాలను తొలగించే సమయంలో ఏ ఒక్క మఠాధిపతులను, పీఠాధిపతులను ఆహ్వానించని టిటిడి ఉన్నతాధి కారులు మరమ్మతుల పేరుతో పునర్నిర్మాణం చేసిన తరువాత తిరుమలకు ప్రతిరోజూ ఒక మఠాధిపతిని ఆహ్వానించడం, పార్వేటిమండపాన్ని సందర్శింపజేయడం, టిటిడి అధికారులను అభినందిస్తూ లేఖ విడుదల చేయడాన్ని దేవదేవుడు వేంకటేశ్వరస్వామితో సహా శ్రీవారి భక్తులందరూ గమనిస్తున్నారని నవీన్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

# తిరుమల సమాచారం

## సాలగ్రామపూజతో సర్వజనరక్షణ



**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** సాలగ్రామాలు సాక్షాత్తు శ్రీమహావిష్ణువు అవతారమని, సాలగ్రామపూజ వల్ల సర్వజనరక్షణ, సమస్త బాధల నుండి ఉపశమనం కలుగుతాయని పురాణపండితుడు రామకృష్ణశేషసాయి తెలిపారు. సాలగ్రామాలకు చేసిన అభిషేకతీర్థాన్ని సేవిస్తే సమస్త పాపాలు తొలగి ,సర్వవ్యాధులు నివారించబడు తాయన్నారు. పవిత్రమైన కార్తీకమాసం పురస్కరించుకుని గురువారం ఉదయం నుండి తిరుమల వసంతమండపంలో నిర్వహించనున్న పూజల్లో తొలుత విష్ణుసాలగ్రామపూజ జరిపించారు. మధ్యాహ్నం 3గంటల నుండి 4గంటల వరకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి ఉత్సవమూర్తులను వేంచేపుచేసి ఆగమోక్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ముందుగా ప్రార్ధనా సూక్తం, అష్టదిక్పాలక ప్రార్ధన, నవగ్రహప్రార్ధనతో విష్ణుసాలగ్రామ పూజ ప్రారంబించారు.

అనంతరం సుగంధద్రవ్యాలతో సాలగ్రామాలను విశేషంగా అభిషేకం చేశారు. ఉత్సవమూర్తులకు, సాలగ్రామాలకు హారతులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ధర్మగిరి వేదపాఠశాల వేదపండితులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆశీస్సులందుకున్నాం -ఇండియన్ హాకీ ప్లేయర్ రజిని



**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** నూతన వధూవరులుగా ఇండియన్ హాకీప్లేయర్ రజిని దంపతులు గురువారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. స్వామివారి మొక్కులు చెల్లించుకుని ఆశీస్సులందుకున్నట్లు తెలిపారు. ఉదయం స్వామివారిసేవలో పాల్గొన్నారు. టిటిడి అధికారులు వీరికి దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు

### నేడు ఆన్‌లైన్‌లో విడుదల - 27న శ్రీవారిసేవ కోటా

**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడా వేంకటరమణా ఆపదమొక్కులవాడా అనాధరక్షకా "గోవిందా గోవింద అంటూ దేశవిదేశాల నుండి తిరుమలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లను ముందుగానే టిటిడి విడుదల చేస్తోంది. రానున్న 2024 ఫిబ్రవరి నెలకు సంబంధించి ఈ ప్రత్యేక ప్రవేశ దర్శనాల కోటాను నేడు (శుక్రవారం)ఉదయం 10గంటలకు టిటిడి ఐటి విభాగం విడుదల చేస్తోంది. ప్రతిరోజూ 25వేలవరకు ఎస్ఇడి దర్శన టిక్కెట్లుతో భక్తులు ప్రశాంతంగా, సంతృప్తికరంగా తిరుమలకు వచ్చి కేటాయించిన సమయంలో స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఈ కోటా ఫిబ్రవరినెలకు నేడు విడుదల చేస్తున్నారు. అలాగే వసతిగదులకు సంబంధించి ఆన్‌లైన్‌లో మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తున్నారు. భక్తులు ముందుగానే "టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్"వెబ్‌సైట్‌లో దర్శన టిక్కెట్లు, గదులు బుక్‌చేసుకోవాలని టిటిడి కోరింది. అలాగే 2024 ఫిబ్రవరి 16వతేదీ రథసప్తమి పర్వదినం సందర్భంగా శ్రీవారిసేవకుల



స్లాట్లను ఈనెల 27వతేదీ ఉదయం 10గంటలకు టిటిడి విడుదల చేస్తోంది. 18నుండి 50ఏళ్ళ వయోపరమితి భక్తులు మాత్రమే స్లాట్లను బుక్‌చేసుకునేందుకు అర్హులు. శ్రీవారిసేవకులు తమ సేవను "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల.ఓఆర్‌జి"లో బుక్‌చేసుకోవాలి. **-27న బ్రేక్‌దర్శనాలు రద్దు:** తిరుమల ఆలయంలో ఈనెల 27వతేదీ కార్తీకపౌర్ణమిసందర్భంగా కార్తీకదీపోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంగా పరిపాలన కారణాల వల్ల బ్రేక్ దర్శనాలను టిటిడి రద్దుచేసింది. 26వతేదీ ఆదివారం సిఫార్సు లేఖలు స్వీకరించరు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.



## శోభాయమానంగా శ్రీనివాస దివ్యానుగ్రహహోమం

**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సనాతన హిందూ ధర్మప్రచారాన్ని మరింత విస్తృతంగా వ్యాప్తిచేయడంలో భాగంగా భక్తుల చెంతకు భగవంతుడ్ని తీసుకువచ్చే సంకల్పం చేపట్టినట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ఏడుకొండలవేంకటేశ్వరస్వామి పాదాలచెంత అలిపిరిలోని సప్తగోప్రదక్షిణశాలలో శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం నిర్విఘ్నంగా ఆరంభమైందన్నారు. గురువారం ఉదయం 9గంటలకు ఎస్వీవేదవిశ్వవిద్యాలయం వేదపండితులు శాస్త్రోక్తంగా శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం మొదలుపెట్టారు. ప్రతిరోజూ ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు ఈహోమం నిర్వహించనున్నామని, వందమంది భక్తులు కూర్చునేలా ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. గురువారం ఉదయం తొలిరోజు శ్రీనివాసదివ్యానుగ్రహ హోమం ప్రారంభోత్సవం జరిగింది. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ,కుటుంబసభ్యులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి , జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం దంపతులు, రాష్ట్రమంత్రి ఆర్‌కెరోజా, తిరుపతి నగరపాలకమేయర్ డాక్టర్ ఆర్.శిరీష, బోర్డు సభ్యులు తిప్పేస్వామి, సుబ్బరాజు ,దేశ్‌పాండే, యానాదయ్య, సతీష్‌కుమార్, శేఖర్‌రెడ్డి, తిరుపతి నగరపాలకకమిషనర్ హరిత, తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ ,ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి ,టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు సాంప్రదాయదుస్తులు ధరించి భక్తితో పాల్గొన్నారు.

## భార్య, భర్తల మధ్య గొడవలు ఒకే కుటుంబంలో ముగ్గురు హత్య

**పిడుగురాళ్ల (పల్నాడుజిల్లా), నవంబర్ 23, ప్రభాతవార్త:** ఒకే కుటుంబంలోని ముగ్గురు హత్యకు గురవటంతో ఆ గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ దుర్ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. పల్నాడుజిల్లా పిడుగురాళ్ల మండలం కోనంకి గ్రామానికి చెందిన అనంత నరేష్‌కు ముప్పాళ్ల మండలం దమ్మాలపాడు గ్రామానికి చెందిన మాధురితో 8 ఏళ్లక్రితం వివాహం జరిగింది. నరేష్ వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు.. నరేష్‌కు గతంలోనే వివాహం అయ్యింది. విబేధాలు రావటంతో మొదటి భార్యకు విడాకులు తీసుకున్న అనంతరం మాధురిని రెండో పెళ్లి చేసుకున్నాడు.. వీరికి నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు.. వివాహం అనంతరం తరచూ వీరిద్దరి మధ్య మనస్పర్ధలు రావటంతో గొడవలు జరుగుతుండేవి. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం నుంచి నరేష్‌కు భార్య మాధురికి గొడవ జరిగిందన్నారు.

వార్త


ఎవరినీ నొప్పించకుండా మంచిని సాధించగలిగిందే ఉత్తమ విధానం.

-వుల్లర్

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం?

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి ఒంటబట్టడం లేదు. మరొకటి వదిలి పెట్టడం లేదు అన్నట్లుగా ఉన్నది రాజకీయ నాయకుల పరిస్థితి. ఎన్నికల్లో నిబంధనలు పరిమితికి మించి ఖర్చుపెట్టరాదని, ప్రధానంగా డబ్బు, మద్యంతో ఓటర్లను ప్రలోభపెట్టరాదని స్పష్టంగా తెలుసు. కానీ అవి లేకుండా ఎన్నికల్లో విజయం సాధించలేమనే వాస్తవం కూడా వారికి తెలుసు.అందుకే ఎన్ని అక్రమాలకు పాల్పడి అయినా, మరెన్ని అడ్డదారులు తొక్కి అయినా విజయాన్ని సాధించాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నారు.ఇందులో ఈపార్టీ,ఆపార్టీ అని లేదు. ఎవరి శక్తిమేరకు ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ నిబంధనలను తుంగలో తొక్కి డబ్బును మంచినీరులా ఖర్చుపెడుతున్నారు. మద్యాన్ని ఏరులా పారిస్తున్నారు.ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులు పెడుతున్న ఖర్చు, చేస్తున్న విన్యాసాలు, వాగ్దానాలు చూస్తుంటే ఇది ప్రజాస్వామ్యమేనాననిపిస్తున్నది. తెలంగాణలో మరోవారం రోజుల్లో పోలింగ్ జరుగుతుండడంతో ప్రచార హోరు తారాస్థాయికి చేరుకుంది. ప్రధానమంత్రి మోడీతోసహా బిజెపి పెద్దలు, అటు కాంగ్రెస్ అధిష్టానం, స్థానికంగా ఉండే బిఆర్ఎస్ నేతలు సుడిగాలిపర్యటనే చేస్తున్నారు. ఈసారి ప్రత్యేకంగా రోడ్డు మార్గంలోనేకాక ముఖ్యనేతలు కొందరు గాలిమార్గంలో హెలికాప్టర్లలో నిర్విరామంగా పర్యటనలు చేస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు.ప్రచార సెగలు నగరాలతోపాటు గ్రామాలను చుట్టుముట్టాయి. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు అన్ని మార్గాలను అవలంబిస్తున్నారు. ఆపదమొక్కులు మొక్కుతున్నారు. రాష్ట్రంలో పంపిణీ చేస్తున్న డబ్బు, మద్యం ముఖ్యంగా కొందరు అభ్యర్థులు పెడుతున్న వ్యయం ప్రజాస్వామ్యవాదులకే విస్మయం కలిగిస్తున్నది. దాదాపు ప్రతి నియోజకవర్గంలోనూ కనిష్టంగా పదికోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో వందకోట్లకు చేరుకోవచ్చని కూడా చెబుతున్నారు. ఇక రోడ్‌షోలకు, బహిరంగ సభలకు పెడుతున్న వ్యయం అంచనాలకే అందడం లేదు. ఆరంభంలో రోజూ ఒక వ్యక్తికి భోజనంతోపాటు రూ.500 ఇచ్చినా ప్రస్తుతం వెయ్యి రూపాయలకుపైగా పెరిగిపోయింది. గ్రామాల్లో అధికశాతం కూలీలు తమ పనులకు స్వస్తిచెప్పి ప్రచారంలో పాల్గొంటున్నారు. జరుగుతున్న తంతు చూస్తే అసలు ఇది ప్రజాస్వామ్యమా? పైసల స్వామ్యమా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకపక్క కోట్లాది రూపాయలు పట్టుబడుతున్నది. పంపిణీ చేస్తున్న దాంట్లో పట్టుబడుతున్నది అత్యంత స్వల్పం అనేది అందరికి తెలిసిందే. ఇంకొకపక్క జంకు, బొంకు లేకుండా నిరాటంకంగా పంపిణీ కార్యక్రమాలు జరిగిపోతున్నాయి. ఉపసంహరణల నాడు కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు ప్రచారం ఉంది. బుజ్జగింపుల్లోనూ పది, పదిహేను కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన అభ్యర్థులు ఉన్నారని వార్తలు వెలువడుతున్నాయి. ఎన్నికల సంఘం ఎన్నిహెచ్చరికలు చేసినా, మరెన్ని ఆకస్మిక దాడులు నిర్వహించి పెద్దఎత్తున డబ్బు, మద్యం స్వాధీనం చేసుకొని కేసులు పెట్టి వాహనాలతోసహా వ్యక్తులను అరెస్టు చేస్తున్నా ఇవేమీ ఆగడం లేదు. ఇందుకు ఎన్నో కారణాలున్నా అందుకు చట్టాల్లోని లొసుగులు కొందరి అవినీతి అధికారుల చేతివాటం కూడా కారణంగా చెప్పొచ్చు. ఇప్పుడే కాదు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కోట్లాది రూపాయల నగదు పట్టుబడుతూనే ఉన్నది. కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి.కానీ ఆ కేసులను పకడ్బందీగా తిరుగులేని సాక్ష్యాలతో, రుజువులతో న్యాయస్థానాల ముందు పెట్టి శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తెలంగాణలో మొత్తం 1649 కేసులు నమోదు కాగా అందులో శిక్షపడినవి ఐదు వందలలోపే. వీటిలో కూడా కొన్ని హైకోర్టులకు, ఆపై కోర్టులకు అప్పీలు చేయడంతో పెండింగ్‌లో పడిపోతున్నది. 2019లో నమోదైన కేసుల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఆశ్చర్యకరంగా ఇంకా కొన్ని దర్యాప్తు, విచారణ దశలోనే ఉన్నాయి. ఓటర్లను ప్రలోభపెట్టడానికి డబ్బు ఇవ్వడం, ఆశ చూపడం, భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి)సెక్షన్171/బి, 171/ఇ ప్రకారం ఒక సంవత్సరం జైలుశిక్ష వేయాలి.వివిధ మతాలు, ప్రాంతాలు కులాలు, జాతుల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేలా ప్రచారం చేసినా కరపత్రాలు పంపిణీ చేసినా,ఐపిసి సెక్షన్ 505 ప్రకారం ఐదేళ్ల జైలుశిక్ష. ఇక ఎన్నికల్లో ఓటర్లను తరలించేందుకు ఉచిత వాహనాలు సమకూరిస్తే సెక్షన్ 127 ప్రకారం ఆరునెలల జైలుశిక్ష ఇలా చట్టంలో ఎన్నో నిబంధనలున్నాయి.అయినా వాటిని ఏమాత్రం పాటిస్తున్నారో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఎవరికైనాఅర్థమవుతుంది. సభలు, సమావేశాలు పెట్టాలంటే కోట్లల్లో ఖర్చుపెట్టాల్సిందే. రోజువారీ కూలీ చెల్లించి బీరు, బిర్యాని ఇస్తే తప్ప కదలిరావడం లేదు. అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. ఇలా నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారిపై ఏమేరకు చర్యలు తీసుకున్నారో ఎందరికి చట్ట ప్రకారం శిక్షలు వేయిస్తున్నారో పరిశీలిస్తే అధికారుల సామర్థ్యం చెప్పకనే చెబుతుంది. అందుకే మద్యం, డబ్బు పంపిణీ యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. ఒక్క తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా ఎన్నికల్లో ఇదే పరిస్థితి. ఫలితంగా ఎన్నికల ప్రక్రియే ఒక మిథ్యగా మారిపోతున్నదని ప్రజాస్వామ్యవాదుల ఆందోళన. రానురాను ఖరీదైన వ్యాపారంగా రూపాంతరం చెందింది. అడ్డదారులే రాజమార్గాలయ్యాయి. ఈ ఆరాటంలో చేయకూడని, చేయరాని పనులకు తెగబడుతున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యానికే ప్రమాదం వాటిల్లుతుంది.

అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతిశాస్త్రం.




ఐజక్ గోల్డ్‌బర్గ్

రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడనని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.



డబ్ల్యు.ఆర్.ఆల్జర్

## ప్రజావాక్కు



### పెరుగుతున్న మోసగాళ్లు

ప్రపంచంలోఎక్కడి నుండైనా బిలియన్లకొద్దీ ప్రజలను చేరుకోవడానికి సోషల్ మీడియా తక్కువ ఖర్చుతో కూడిన మార్గం. నకిలీ వ్యక్తిత్వాన్ని తయారుచేయడం సులభం లేదా, స్నేహితులనుపొందడానికి స్కామర్‌లు ఇప్పటికే ఉన్న ప్రొఫైల్‌ను హ్యాక్ చేయవచ్చు. సోషల్ మీడియాలో వ్యక్తులు పంచుకునే వ్యక్తిగత వివరాలను అధ్యయనం చేయడం ద్వారా వారి విధానాన్ని చక్కగా తీర్చిదిద్దే సామర్థ్యంఉంది.వాస్తవానికి స్కామర్‌లు వారి వయస్సు,ఆసక్తులు లేదా గత కొనుగోళ్లు వంటి వ్యక్తిగత వివరాల ఆధారంగా బూటకపు ప్రకటనలతో వ్యక్తులను క్రమపద్ధతిలో లక్ష్యంగా చేసుకోవడానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ప్రకటనకర్తలకు అందుబాటులో ఉన్న సాధనాలను సులభంగా ఉపయోగించవచ్చు.ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌లలో స్కామర్‌లకు, ప్రత్యేకించి బోగస్ క్రిప్టోకరెన్సీ పెట్టుబడులతో కూడిన స్కామర్‌లకు సోషల్ మీడియా ఒక సాధనం అని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌లవల్ల నష్టాలను నివేదించిన వారిలో సగం మందికిపైగా స్కామ్ సోషల్ మీడియాలో ప్రారంభమైందని చెప్పారు. ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌ల వల్ల నష్టాలను నివేదించిన వారిలో సగం మందికిపైగా స్కామ్ సోషల్‌మీడియాలో ప్రారంభమైందని చెప్పారు.

-సువర్ణం మహేష్, సదుం

### శబ్దకాలుష్యం

**తెలంగాణ** రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వాహనాల మైకులు, డిజే శబ్దాలు ఉదయం నుండి సాయంత్రం వరకు పల్లెనుండి పట్నంవరకు ప్రచారహోరులో భాగంగా అధిక శబ్దాలతో చెవిలోని కర్ణభేరి కూడా ఈ శబ్దాలను వినలేకపోతున్నాయి. నాయకులపర్యటనలతో అభిమానం చాటుకోవడానికి టపాకాయలు కూడా అధిక శబ్దం చేయడం వలన పసిపిల్లల నుండి పండు ముదుసలి వరకు శబ్ద కాలుష్యం వినలేకపోతున్నారు.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### జాగ్రత్తలు తీసుకోవాలి

**బ్లూమ్‌బర్గ్** సంస్థ ప్రతి నాలుగు వయోజనుల్లో ఒకరు అధిక బరువు లేదా స్థూలకాయంతో బాధపడుతున్నారని వెల్లడించడం చాలా ఆందోళన కలిగించే విషయం. ఇకనైనా అందరూ భుజించడంమాని, పీచు, మాంసకృతులతో సవమైన ఆహారం తీసుకుంటూ,శారీరక శ్రమకి ప్రాధాన్యం ఇస్తూ, మధుమేహం, గుండె, రక్తనాళ వ్యాధులతోపాటు పలు రుగ్మతలకు దారితీసే స్థూలకాయం నుంచి బయటపడేందుకుజాగ్రత్తలు తీసుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### బందోబస్తు ఏర్పాటు చేయాలి

**ఈనెల** 30వ తారీఖున తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించాలి. ఈ సమస్యాత్మాక గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలి. ప్రతిఒక్కరు స్వేచ్ఛాయుత వతావరణంలో ఓటుహక్కును వినియోగించుకోవడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలి. ఏ ఒక్క ఓటర్ కూడా ఎలాంటి భయభ్రంతులకు గురికాకుండా చూడవలసిన అవసరం ప్రభుత్వ యంత్రాంగంపై ఉంది. ఈ గ్రామాలను గుర్తించి, అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుత వాతావరణంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి.

-అరుణసాగర్, జోగులాంబ గద్వాల్

### సిబ్బందికి అవగాహన కల్పించాలి

**ఇటీవల** కాలంలో రెవెన్యూశాఖలో ఉన్న వీఆర్‌ఓలను, గ్రామ సహాయకులను ఇతర శాఖలలో వారి విద్యార్హతలను బట్టి విలీనం చేశారు. ఇతర శాఖలలో వారిని సర్దుబాటు చేసినప్పటికీ, విలీనమైనటువంటి శాఖకు సంబంధించిన విషయాలపై వారికి అవగాహన పూర్తిస్థాయిలో రావడం లేదు. కాబట్టి ఇలాసర్దుబాటు అయినటువంటి వారిని, ఆ శాఖ విషయాలు అర్థం కావడానికి శిక్షణ ఇప్పించాలి. ప్రతిఒక్కరికి అంటే విలీనమైన వారందరికి కొన్ని రోజులు శిక్షణ ఇప్పిస్తే వారికి శాఖ కార్యకలాపాలు, ఇతర రికార్డుల నిర్వహణ, సర్వీస్‌కు సంబంధించిన విషయాలు అర్థం చేసుకొని తడబడకుండా తమ ఉద్యోగ నిర్వహణ చేసుకోగలుగుతారు.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### వారి పేర్లు పెట్టడమేంటి?

**రిటైర్డ్** అయిన క్రీడాకారులెందరో ఉన్నా వారికి ఏ పదవులు ఇవ్వరు. వారివసలు పట్టించుకోరు. రాజకీయ నాయకులకి కేంద్ర మంత్రుల కొడుకులకి క్రీడలకు సంబంధించిన పదవులు ఇస్తారు. క్రీడల్లో వారు చెప్పినట్లు అందరు నడుచుకోవాలి. వారు సిఫార్సు చేసినవారికి అవకాశాలు, అలానే దివంగతులైన క్రీడాకారుల పేరు మీద క్రీడా మైదానాలు ఉండవు. రాజీవ్ గాంధీ నరేంద్రమోడీ, అరుణ్‌జైట్లీ, వాజ్‌పేయి వంటి రాజకీయ నాయకుల పేర్ల మీద క్రీడామైదానాలున్నాయి. గతంలో కన్నా ఇప్పుడు క్రీడల్లో రాజకీయ నాయకుల జోక్యం ఎక్కువగా ఉంటోంది. క్రీడల్లో రాజకీయ జోక్యం లేకుండా చూడాలి. క్రీడాకారులకు అందాల్సిన పదవులను వారికే కట్టబెట్టాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

# ప్రపంచ ఆహార సూచిలో మనమెక్కడ?

**భారతదేశం నిజమైన స్థితిని ప్రతిబింబించదని మహిళాశిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇండెక్స్‌ను లెక్కించే నాలుగు సూచికలలో మూడు పిల్లల ఆరోగ్యానికి సంబంధించినవి కాబట్టి, ఇది మొత్తం జనాభాకు ప్రతి నిధిగా ఉండదని కేంద్ర మంత్రిత్వశాఖ తెలిపింది. ఏదిఏమైనా సూచిలో వెనుకబడ్డామా? ముందుకు పోయామా? అనేది ముఖ్యం కాదు. పెద్దలలో పిల్లల్లో పోషకాహార స్థాయిని పెంచడానికి, చైల్డ్ స్టంటింగ్, చైల్డ్ వేస్టింగ్ స్థాయిలు మెరుగుపరచడానికి, శిశు మరణాలు తగ్గేవిధంగా తగిన ప్రణాళికలు రూపొందించుకొని వీటికి సంబంధించిన పథకాలన్నీ వేర్వేరుగా కాకుండా ఒకే గొడుకుకిందకు తెచ్చిదేశాన్ని మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి ప్రభుత్వాలు కృషిచేయాలి. ప్రజలు కూడా ఈ కార్యక్రమాల్లో సామాజిక బాధ్యతతో ప్రభుత్వానికి సహకరించాలి.**

డి.జె. మోహన్‌రావు

ఆకలి అనేది సాధారణ, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి రోజువారీ కేలరీలు తగినంతగా తీసుకోకపోవడం వల్ల కలిగే ఓ అవాంఛనీయ అనుభూతి. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ - జి.హెచ్.ఐ (ప్రపంచ ఆకలి సూచీ) 2023 నివేదిక ఈ మధ్యనే విడుదలయింది. ఇది కన్సర్న్ వరల్డ్‌వైడ్, వెల్తుంగర్ హిల్ఫ్ అనే ప్రభుత్వేతర సంస్థల ద్వారా అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ ఆకలిని సమగ్రంగా కొలిచి, ట్రాక్ చేసే లక్ష్యంతో వార్షిక ప్రాతిపదికన ప్రచురించబడే ఒక నివేదిక. ఈ నివేదికలో వివిధ దేశాల ప్రజల ఆకలి స్థాయిని స్కోర్ రూపంలో తెలియచేస్తారు. ఈ స్కోర్ నాలుగు సూచికలపై ఆధారపడి లెక్కిస్తారు. అవి ఒకటి పోషకాహారలోపం, రెండు చైల్డ్ స్టంటింగ్ (ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల్లో వయస్సుకు తగ్గఎత్తు లేకపోవడం) పిల్లల వృధా (వేస్టింగ్ -ఐదుసంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నపిల్లలలో ఎత్తుకు తగ్గబరువు లేకపోవడం), పిల్లల మరణాలు (ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల మరణం). ఈ స్కోర్ 100 పాయింట్ల స్కేలుని కలిగి ఉంటుంది. ఈ స్కోర్ 9.9 కంటే తక్కువ ఉంటే తక్కువస్థాయి అని, 10 నుండి 19.9 మధ్యన ఉంటే మధ్యస్థం అని, 20 నుండి 34.9 మధ్యన ఉంటే తీవ్రమైన స్థితి అని, 35నుండి 49.9 మధ్యన ఉంటే ఆందోళనకరమైన స్థితి అని, 50 కంటే ఎక్కువ ఉంటే అక్కడ ప్రజలు భయంకరమైన స్థితిలో ఆకలి స్థాయిలను కలిగి ఉన్నారని అర్థం. సహారా దక్షిణాసియా, ఆఫ్రికా దక్షిణ ప్రాంతాలు 27.0 జి.హెచ్.ఐ స్కోర్‌తో అత్యధిక ఆకలి స్థాయిలను కలిగి ఉన్న ప్రపంచ ప్రాంతాలుగా, పశ్చిమాసియా, ఉత్తర ఆఫ్రికా జి.హెచ్.ఐ 11.9 స్కోర్‌తో సాధారణమైన ఆకలిస్థాయిని సూచిస్తూ మూడవ అత్యధిక ఆకలిస్థాయిని కలిగి ఉన్న ప్రాంతంగా నిలిచాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ స్కోర్ 2015 సంవత్సరంలో 19.1 ఉండగా 2023 సంవత్సరంలో ఒక పాయింట్ తగ్గి 18.3గా ఉంది. 2000 సంవత్సరంలో ఏడు దేశాలు భయంకరమైన ఆకలి స్థాయిలో ఉండేవి. ఇదే సంవత్సరంలోనే 31 దేశాలు ఆందోళనకరమైన, 29 దేశాలు తీవ్రమైన, 36 దేశాలు మధ్యస్థ, 19 దేశాలు తక్కువ ఆకలి స్థితిలో ఉండగా 2023 సంవత్సరం వచ్చేసరికి ఈ ఆకలిస్థాయిలు వరుసగా 9దేశాలు, 34 శాతం,37 దేశాలు, 50 దేశాలుగా ఉన్నాయి. పోషకాహార లోపం ప్రాబల్యం 2017 నుండి 57.2 కోట్ల నుండి సుమారు 73.5 కోట్లకు పెరిగింది. మనదేశంలో గ్లోబల్ హంగర్ ఇండెక్స్ స్కోర్ 2000లో 38.4 నుండి 2008లో 35.5, 2015లో 29.2కి మెరుగుపడింది. గత ఎనిమిదేళ్లలో, దేశంలో కేవలం జిహెచ్ఐ 0.5 పాయింట్లు మాత్రమే పెరిగింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2023లో మొత్తం 125 దేశాలలో భారతదేశం 111వ స్థానంలో ఉంది. తైమూర్ -లెస్ట్, మొజాంబిక్, అఫ్ఘానిస్థాన్, హైతీ, గినియా-బిస్సావు, లైబీరియా, సియోర్రా లియోన్,చాడ్, నైజర్, లెసోతో డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, యెమెన్, మడగాస్కర్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, దక్షిణ సూడాన్, బురుండి, సోమాలియా దేశాలు మనకంటే అధ్వాన్నంగా ఉన్నాయి.కాగా పొరుగు దేశాలైన పాకిస్థాన్ (102), బంగ్లాదేశ్ (81), నేపాల్ (69),శ్రీలంక (60) తర్వాత మనదేశం ఉండటం గమనార్హం. 2022లో మనదేశం 107వ స్థానంలో ఉండేది. 2023 సంవత్సరంలో మనదేశం ప్రపంచంలోనే అత్యధికంగా 18.7 శాతం పిల్లల వృధా రేటు కలిగిఉంది. పోషకాహార లోపం రేటు 16.6 శాతం, ఐదేళ్లలోపు పిల్లల మరణాల రేటు 3.1 శాతం, స్టంటింగ్‌రేటు 35.5 శాతం, 15,24 సంవత్సరాల మధ్య వయస్సుగల స్త్రీలలో రక్తహీనత ప్రాబల్యం 58.1 శాతాలుగా ఉన్నది. కుంగిపోవడం, పోషకాహార లోపం,రక్తహీనత తగ్గించడం లక్ష్యంతో మహిళా,శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ 2018లో పోషన్ అభియాన్ ప్రారంభించింది. మహిళా, శిశుఅభివృద్ధి మంత్రిత్వశాఖ ద్వారా అమలు చేయబడిన కేంద్ర ప్రాయోజిత పథకం, ప్రసూతి ప్రయోజన కార్యక్రమైన ప్రధాన మంత్రి మాతృవందన యోజన పతకం, కీలకమైన విటమిన్లు, ఐరన్, అయోడిన్, జింక్ వంటి ఖనిజాలు, ఎ, డి విటమిన్లతో మెరుగుపరిచిన ఫుడ్ పోర్టిఫికేషన్ లేదా ఫుడ్ ఎన్‌రిచ్‌మెంట్ పథకం, 75 శాతం గ్రామీణ జనాభాకు 50శాతం పట్టణ జనాభాకు టార్గెటెడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ కింద సబ్సిడీ ఆహార ధాన్యాలను పొందేందుకు చట్టబద్ధంగా జాతీయ ఆహార భద్రతా చట్టం 2013, 12వ్యాధులు నివారించే టీకా మిషన్ ఇంద్రధనుష్ పథకాలను మన దేశం అమలుపరుస్తోంది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్2023లో 18.7శాతంతో పోలిస్తే, పోషన్ ట్రాకర్ ద్వారా నిర్ణయించబడిన పిల్లల వృధా నిష్పత్తి స్థిరంగా నెలవారీగా 7.2 శాతంకంటే తక్కువగా ఉందని ప్రభుత్వం తెలిపింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ ఆకలి,లోపభూయిష్ట కొలతగా కొనసాగుతోంది. ఇది భారతదేశం నిజమైన స్థితిని ప్రతిబింబించదని మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇండెక్స్‌ను లెక్కించే నాలుగు సూచికలలో మూడు పిల్లల ఆరోగ్యానికి సంబంధించినవి కాబట్టి, ఇది మొత్తం జనాభాకు ప్రతి నిధిగా ఉండదని కేంద్ర మంత్రిత్వశాఖ తెలిపింది. ఏదిఏమైనా సూచిలో వెనుకబడ్డామా? ముందుకు పోయామా? అనేది ముఖ్యం కాదు. పెద్దలలో పిల్లల్లో పోషకాహార స్థాయిని పెంచడానికి, చైల్డ్ స్టంటింగ్, చైల్డ్ వేస్టింగ్ స్థాయిలు మెరుగుపరచడానికి, శిశు మరణాలు తగ్గే విధంగా తగిన ప్రణాళికలు రూపొందించుకొని వీటికి సంబంధించిన పథకాలన్నీ వేర్వేరుగా కాకుండా ఒకే గొడుకుకిందకు తెచ్చి దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి. ప్రజలు కూడా ఈ కార్యక్రమాల్లో సామాజిక బాధ్యతతో ప్రభుత్వానికి సహకరించాలి. ●



# ఎన్నికల నిర్వహణలో మార్పురావాలి!

పులిరాజు

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగంలో ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు నిర్వహించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని రాశారు. ఎన్నికల నిర్వహణ ఖర్చు ఆ ప్రాంతం మీద ఆ నాయకులకు పట్టు దొరకడం కోసం కావచ్చు. ఐదుసంవత్సరాలు ప్రభుత్వం ఉండాలని రాజ్యాంగంలో పేర్కొన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులను చూస్తే అంబేద్కర్ గారు రాజ్యాంగం రాస్తే మూడు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు ఉండాలని రాసేవారేమో! భారతదేశ రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం.భారతదేశంలో ఎన్నికల నిర్వహణ అత్యంత ఖర్చుతో కూడుకొన్నది. అదేవిధంగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం కాకుండా ఒక శాసనసభ అభ్యర్థికి సుమారు వందల కోట్లలో ఖర్చు అవుతుంది. గతంలో ఎన్నికల ఖర్చు వేలలో, లక్షలలో ఉండేది. ఇప్పుడు కోట్ల రూపాయల్లో ఖర్చవుతున్నాయి. కోట్ల రూపాయల ఖర్చు అనేది ప్రజాస్వామ్యానికి ఒక గొడ్డలిపెట్టు. నిజానికి స్వాతంత్ర్యం వచ్చిన కొన్ని సంవత్సరాల వరకు ప్రజాసేవ కోసం ఎన్నికల్లో నిలబడి గెలిచేవారు. కానీ ఇప్పుడు ప్రజాసేవ పేరుతో వాళ్ల ఆస్తులను పెంచుకోవడానికి, పంచుకోవడానికి, కాపాడుకోవడానికి రాజకీయాల్లోకి వస్తున్నారు. ఎన్నికల బరిలో నిలుచున్న అభ్యర్థుల ఆస్తుల వివరాలు కోట్ల రూపాయలలో ఉన్నాయి. ఓటర్ల దగ్గరికి ఓట్ల కోసం వచ్చే నాయకులు తమ బతుకులు బాగు చేస్తారని ప్రజలు నమ్మడం మానేసి చాలాకాలం అయింది. అందుకే ఎన్నికలు వచ్చిన ప్రతిసారి దూమ్‌దామ్ చేసే ఒక జాతరల, బీరు, బిర్యాని,నోట్లను పంచే ఒకపండుగలాగా మారిపోయాయి. కొన్ని రాజకీయ పార్టీలు ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరచాలనే ఉద్దేశంతో ప్రభుత్వంలోనికి రావాలని కోరుకోవడం లేదు. కేవలం అధికారంలోకి వచ్చి ఆస్తులను కాపాడుకొని కొన్ని ఆస్తులను సంపాదించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఏర్పాటుకు కోరుకుంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల తీరు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కూడా ఈ విధంగానే ఉంటుంది. ప్రస్తుతం ఆయా రాజకీయ పార్టీలు తెలంగాణలో అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో వారివారి మేనిఫెస్టోల్లో ప్రజలకు కొత్తకొత్త హామీలను ఇచ్చి ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకుంటూ గత రెండు నెలలుగా ఆయా గ్రామాలలో తిరుగుతున్నారు.



ఎన్నికలలో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ప్రజలకు కొంత మేరకు ప్రయోజనం చేకూరే హామీలను ఈ విధంగానైనా ఇస్తున్నారు. అన్ని ప్రధాన పార్టీలు గతంలో ఉన్న పథకాలను కొనసాగిస్తూ కొత్తగా గ్యాస్ సిలిండర్ 500/400, వరికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్, స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం రైతుబంధు ఎకరాకు 15/16 వేల రూపాయలు, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేలు, మహిళలకు నెలకి 2500పెన్షన్, నెలకు 200 యూనిట్ల వరకు కరెంటు ఫ్రీ, విద్యార్థులకు ఐదు లక్షల రూపాయలు, వృద్ధులకు నెలకు 4000/5000 రూపాయలు పెన్షన్ రైతులకు, రైతు కూలీలకు ఉచిత బీమాసౌకర్యం, తెలంగాణ అమరవీరులకు నెలకు 25వేల రూపాయల గౌరవ వేతనంతోపాటు 250గజాల ప్లాటు ప్రభుత్వ ఉద్యోగం, రెండు లక్షల రూపాయల పంట రుణాల మాఫీ, ఇంటింటికి సన్నబియ్యం, 15లక్షల వరకు ఆరోగ్యబీమా, పెట్రోల్ డీజిల్‌పైన ధర తగ్గింపు, ఉద్యోగస్తులకు పెన్షనర్లకు ఒకటో తారీఖున జీతాలు లాంటి పథకాలను అమలు చేస్తామని హామీలు ఇచ్చిన వివిధ పార్టీలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఉద్దేశ్యంతోనే కానీ ప్రజల స్థితిగతులు మెరుగుపడాలనే ఉద్దేశంతో మాత్రం కాదు. ప్రతి మూడుసంవత్సరాలకు ఒకసారి సాధారణ ఎన్నికలు వస్తే ప్రజలకు ఉపయోగపడే హామీలు ఇస్తూ వాటిని అమలుచేస్తూ రాజకీయ నాయకులు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉంటారు. ఎన్నికలు సమీపించే ఆరు నెలల ముందు నుండే ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులు వారివారి నియోజకవర్గాల్లో ప్రజలు చీదరించుకున్న,మాట్లాడకున్న వారితో నవ్వుతూ మాట్లాడుతూ ప్రజలు చెప్పిన ప్రతి మాటను కోపానికి రాకుండా సావధానంగా వినడంచూస్తున్నాం. ఆయా రాజకీయ పార్టీలు అభ్యర్థులను ప్రకటించిన తర్వాత అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి బట్టలు ఇస్త్రిరి చేయడం,చాయ్ పోయడం, పంటపొలాలకు పోవడం,కడుపులో తలపెట్టడం,అందరితో కలిసి భోజనం చేయడం ఇలా వివిధ రకాలుగా ప్రయత్నాలు చేస్తూ ఓటర్లను ఓట్లు వేయమని అడుక్కుంటారు. గెలిచిన తర్వాత వారి వారి నియోజకవర్గాల్లో ఐదు సంవత్సరాలలో ఒక్కసారి కూడా ఆ గ్రామాలకు వెళ్లని ఎమ్మెల్యేలే ఎక్కువ.కొంత మంది ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో చిన్నచిన్నగ్రామాలను కూడా మరిచిపోయిన వారుకూడా ఉన్నారంటే అతిశయోక్తికాదు. ప్రతి నాయకుడు ఈ నెలరోజులు ప్రజలతో ఉన్న సంబంధాలను ఐదుసంవత్సరాలలో కనీసం పదిశాతంమేరకు ఉంటే కూడా ప్రజలు తప్పకుండా వారిని ఎప్పుడైనా పార్టీలకతీతంగా గెలిపించుకుంటారు.అందుకే మూడుసంవత్సరాలకు ఒక్కసారి ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.ఎన్నికలువస్తే ప్రజలకుఎన్నో రకాల సంక్షేమపథకాలు ఇచ్చి అమలు చేస్తారు. ఓడిపోతామేమో అనే భయంతో నాయకులుప్రజలకు అందుబాటులో ఉంటారు.●

# పనిగంటలు తగ్గితేనే జీవన ప్రమాణాలు మెరుగు!

బి. లలితానంద ప్రసాద్

ఇటీవల ఇన్ఫోసిస్ నారాయణమూర్తి గారు వారానికి 70 గంటల పని ప్రస్తావన పెద్ద దుమారమే లేపింది. వారికి అనుకూలంగా ప్రతికూలంగా కూడా. వారి గురించి ప్రారంభం, ఎదుగుదల, ప్రస్తుతస్థాయితెలిసిన వారు ఎవరూ వారి నిజాయితీని శంకింపలేరు. ఇప్పటికీ వారి నిరంతర కృషితో జిజ్ఞాసతో సంపాదించిన అపార జ్ఞానాన్ని తన అతిథి ప్రసంగాల ద్వారా వివిధ దేశాల్లో వ్యాప్తిచేస్తూనే ఉంటారు. వారికిసానుకూలంగా స్పందించిన వారిలో అనేకులు కార్పొరేట్ రంగానికి చెందినవారు ఉండటం విశేషం. అది అత్యంత సహజమే. పెట్టుబడి, లాభం, అవిభాజ్యం, పరస్పరం పర్యాయపదాలు అయినందున ప్రతికూల స్పందనలో కొన్ని వాస్తవాలు ఉన్నప్పటికీ విస్మరించిన, లేకుంటే అంధుల దృష్టిలో ఏనుగు' సామెత అవుతుంది. వీటిలో దేశానికి, అంతర్జాతీయానికి సంబంధించినవి అనేకం ఉన్నాయి. దేశీయంగా ఇప్పటికే విస్తారంగా ప్రస్తావించిన అధిక జనాభా, నిరుద్యోగం లాంటివితో పాటు ఇంకా అనేకం ఉన్నాయి. ఇలాంటి సందర్భాల్లోనే భావోద్వేగాల కన్నా వివేకం, విజ్ఞత, విచక్షణలకు ప్రాధాన్యత ఇవ్వగల పరిణితి ఎక్కువగా అవసరం. ఉత్పాదన గరిష్టస్థాయిలో పొందుటకు కేవలం శ్రమశక్తి ఒకటే ఏ విధంగానూ సరిపోదు. ఆఖరికి 24 గంటలు చేసినా సరే.ఈ ప్రక్రియలో మిగతా భాగాలైన భూ వనరుల తోపాటు పెట్టుబడి, నిర్వహణ తగు రీతిలో తగినంతగా అవసరం. ఏది లోపించినా శ్రమశక్తి శ్రమంతా బూడిదలో పోసినపన్నీరు కాగలదు. శ్రమశక్తి ఎంతగా కష్టించినా నిర్వహణ సామర్థ్యం వైఫల్యంలో వేలాది సంస్థలు నిరంతరం మూతపడుతూనే ఉన్నాయి. లక్షలాది కోట్ల బ్యాంకుల రుణాల రూపంలో ప్రజల సొమ్ముని నిర్వాహకుల పేరుతో కైంకర్యం చేస్తూనే ఉన్నారు.మనదేశంలో మూడింట రెండు వంతుల శ్రమశక్తి వ్యవసాయంపై ఆధారపడి ఉంది.వారికి అందుబాటులో ఉంది అత్యంత చిన్నచిన్న కమతాలు. వారికి అందే సమయానుకూల పెట్టుబడి అంతంత మాత్రం. వారి బతుకంతా ప్రకృతితో జూదమె. గిట్టుబాటు ధరల గోడు అరణ్య రోదనమే. వారి కడగండ్ల పునాదలపైనే అందరి సౌధాలు. వారి శ్రమకు పగలు, రాత్రి, ఎండ, వాన ఉండవు. ఇంత చేసి ఆ శ్రమ శక్తి అంతా ఏమి బాపుకుంటుంది? వీరిలో ఎవరైనా, ఏనాడైనా వాటిని చూశారా? వారి అగచాట్లు అంతానికి ఎన్నడైనా అంగిట్లో నుంచి అక్షరాలు వచ్చాయా? అసలు గ్రామీణ భారతం ఎంతగా కునారిల్లుతుందో కనీసం ఏనాడైనా ఊహించగలిగారా! మరి వారి జీవితమంతా చాకిరీకి అంకితమైనా వారి బతుకులలో వెతలు తప్ప ఏమి మిగులుతున్నాయి? మనదేశంలో పెట్టుబడులన్నీ అతి తక్కువ శ్రామికులు అవసరం ఉన్న చోటే కేంద్రీకృతం అవుతుంటాయి. అందులో అత్యంత నైపుణ్యాల విస్తరణతో, మన శ్రామిక శక్తిలో కార్పొరేట్ ఇండియాలో 7/8 శాతం మాత్రమే ఉంది. మిగతా అంతా అత్యంత దయనీయ పెట్టుబడితోనే సర్దుకుపోవాల్సి వస్తుంది. అత్యధిక పెట్టుబడి అత్యంత తక్కువ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఉంటే ఇది ఎవరికి కళ్లకే కనిపంచదు. ఎవరూ ఏమాత్రం పట్టించుకోరు.ఆర్థిక సంస్కరణలు మొదలై మూడు దశాబ్దాలు అయినా తలసరి సగటు ఉత్పాదక శక్తిలో మన దేశం దిగువస్థాయిలో ఉంది. దీనికి కారణాల్లో కార్పొరేట్ రంగం



తమ పెట్టుబడిని అధిక ఉపాధి కల్పించే రంగాలకు తరలించడమే. నేటి భారతంలో ఇప్పుడు ఉన్నంత నిరుద్యోగం గతంలో ఎన్నడూ లేదని గణాంక వివరాలు తెలుపుతున్నాయి.ప్రస్తుత ప్రభుత్వ ఆర్థిక విధానాల పుణ్యమా అని గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో దాదాపు 14 కోట్ల మంది ఉపాధి అవకాశాలు కోల్పోయినట్లు వివిధ సర్వేలో వెల్లడయింది. దీని ఫలితాలు 2023లో ప్రపంచ ఆకలి సూచికలో మనదేశం స్థానం దిగజారడంద్వారా బహిర్గతం అయ్యాయి. ప్రపంచంలో ఆయా దేశాలు పనిగంటలను పరిశీలిస్తే అధిక ఉత్పాదనకు అధిక పని గంటలకు సంబంధం లేదని రుజువు అవుతుంది. ప్రపంచవ్యాప్తంగా పనిగంటలు వారానికి 40 నుంచి 48 గంటల మధ్య మాత్రమే ఉన్నాయి.అభివృద్ధి చెందిన దేశాలలో ఐదు రోజులలో వారం, నాలుగు రోజుల వారం పద్ధతి అమలు చేస్తున్నారు. ఫ్రాన్స్ 35 గంటల పనివారం అమలు చేస్తున్నది. అమెరికాలో గతంలో 60 గంటల పని వారం ఉంటే దాన్ని ఇప్పుడు 33 గంటలకు తగ్గించారు. నెదర్లాండ్‌లో 27 గంటల పనివారం అమల్లో ఉంది. జర్మనీ 25.6 గంటల సగటు పని వారం అమలు చేస్తున్నది. ఇటలీలో సంవత్సరం మొత్తం 1692 గంటల పనిరోజులు అమలవుతున్నాయి. అలాగే జపాన్‌లో 1607 గంటలు,రష్యాలో 1874 గంటలు, ఇంగ్లాండ్ 1531 పనిరోజులు అమలు చేస్తున్నాయి. మనదేశంలో రోజుకి ఎనిమిది గంటలు వారానికి 48 గంటల పనిరోజులు అమల్లో ఉన్నాయి. ఐరోపాలో వివిధ ప్రాంతాల భౌగోళిక శీతోష్ణ పరిస్థితులను బట్టి పని గంటలు ఉన్నాయి. పనిగంటలు తగ్గితేనే జీవన ప్రమాణాలు పెరుగుతాయి. ఆరోగ్య, రక్షణ, పనిసామర్థ్యంపెంపు, ఉత్పాదకత అవసరం. నిరుద్యోగం, శ్రామికశక్తి లభ్యం వంటిఅంశాలు పనిగంటలను ప్రభావితంచేస్తాయి. ఈ దష్ట్యానే ప్రపంచ ఆరోగ్యసంస్థ, ప్రపంచ కార్మిక సంస్థ ఎక్కువ పనిగంటలు నిర్ణయిస్తే వ్యాధుల బారినపడతారని, సుదీర్ఘ పనిగంటలు వద్దని చెప్పాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో గత 150 సంవత్సరాల నుండి పనిగంటలు తగ్గడం గమనార్హం. జర్మనీలో ఇవి 59శాతం, 1870లో వారానికి 68 గంటల నుండి 2017లో 28 గంటలలోపునకు వచ్చాయి. జపాన్‌లో 1961లో 44 గంటలు.ఇది 1950తర్వాత అత్యంత ఎక్కువ. అది క్రమంగా 2017లో 35 గంటలకు తగ్గింది. అక్కడ ఆదాయం పెరిగే కొలదీ పనిగంటలు తగ్గడంతోపాటు విశ్రాంతి పెరిగింది. నిజానికి అధిక ఉత్పాదక స్తోమత ఆర్థిక వ్యవస్థలలో కార్మికుల తక్కువగా శ్రమిస్తారు. అందుకు భిన్నంగా ఉత్పాదకశక్తి తక్కువగల వారు అత్యధికంగా శ్రమిస్తారు. వీటన్నింటిని పరిగణించే ప్రపంచకార్మిక సంస్థ పనికాలాన్ని, శ్రమ జీవితాల్ని సమతుల్యానికి తగిన ప్రమాణాలు ఏర్పరిచింది. పరిమితులు విధించింది. అవి శ్రామికులపై చూపే శారీరక, మానసిక ప్రభావం అపరిమితం. వీరి ప్రకారం పనికాలం వారానికి 70 గంటలు అయితే వారి జీవితాల్లో వెలుగు రేఖలు ఏమైనా మిగిలిఉంటే అవన్నీ అర్థాంతరంగా హరించుకుపో తాయి. ఆ ప్రమాదం ముంచుకు రాకుండా చూడాలి.ఇప్పటికే ఐటి ఉద్యోగులపై ప్రపంచవ్యాప్తంగా పలు విధాల అపసవ్య వ్యాఖ్యలు ప్రచారంలో ఉన్నాయి. వాటిలో వాస్తవాలు ఆ రంగంలో వారికి బాగా తెలిసిఉండాలి. తీవ్ర ఒత్తిడితో ఎవరైనా ఎంతకాలం సమర్థవంతంగా పనిచేయగలరు? ఇంత చెప్పే వీరంతా(ప్రభుత్వంతో కలిపి) పరిశోధనలపై పెట్టిన పెట్టుబడి 2021 నీతి ఆయోగ్, ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్ ప్రకారం2018లో ఇండియా స్థూల వ్యయం పరిశోధన అభివృద్ధిపై ప్రపంచం మొత్తంలో అట్టడుగున జిడిపిలో 0.65శాతంగా ఉంది. మనం ప్రపంచ మార్కెట్లో ఎందుకు పోటీపడలేకపోతున్నాం అనేది మూర్తిగారు,వారి మద్దతుదారులు వీటిపై దృష్టిపెడితే, వీటి పెంపునకు అన్నివిధాల దోహదపడగలిగితే దేశానికి అందునా ప్రజలకు శ్రేయస్కరం కాగలదు. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జగన్ పాలనలో కార్పోరేట్ బ్యాంక్‌లకు దీటుగా సహకార బ్యాంక్‌లు : మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి

అమరావతి, నవంబర్ 23 (ప్రభాతవార్త) : సహకార బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేసి కార్పోరేట్ బ్యాంకులకు దీటుగా తయారు చేసి ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిదేనని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖామంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అన్నారు. అమరావతిలో జీడీసీసీ బ్యాంక్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే నంబూరు శంకరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో సహకార బ్యాంక్‌లు రైతులకు నామమాత్రంగా ఉపయోగపడేవన్నారు. కానీ జగనన్న



పాలనలో రైతు బిడ్డల విదేశీ విద్యకు సైతం సహకారం అందిస్తుందన్నారు. షెడ్యూల్ బ్యాంక్ హోదాలో ఉన్న సహకార బ్యాంక్ కార్పోరేట్ బ్యాంక్‌లకు ధీటుగా సేవలందిస్తోందన్నారు. నూతన బ్రాంచ్ ఏర్పాటు చేసిన సందర్భంగా ఇంటింటికీ సహకారం అన్న కొత్త కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికీ సహకార బ్యాంక్ అందిస్తున్న సేవలను వివరిస్తామన్నారు. సిఎం జగన్ తీసుకున్న అసాధారణ నిర్ణయాల వల్ల పొలిటికల్ రీహాబిలిటేషన్ సెంటర్ లా మారిన సహకార వ్యవస్థకు ప్రొఫెషనలిజం జోడించి నిపుణుల సహకారంతో నాణ్యమైన సేవలు అందించే స్థాయికి ఎదిగాయన్నారు. గుంటూరు జిల్లా సహకార బ్యాంక్‌లో రూ.2540 కోట్లు లావాదేవీలు జరిపితే ఇప్పుడు రూ.6.077 కోట్ల లావాదేవీలు జరిపే స్థాయికి ఎదిగిందన్నారు. అమరావతి బ్రాంచ్ రూ.72 కోట్లు లావాదేవీలు జరిపే స్థాయి నుంచి రూ.253 కోట్లు లావాదేవీలు జరిపే స్థాయికి ఎదిగిందన్నారు. చంద్రబాబు పాలనలో సహకార వ్యవస్థ పూర్తిగా పతనమైందన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు, జీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్, పాలకమండలి నిబద్ధతతో ఈ స్థాయి ఎదుగుదల సాధ్యమైందన్నారు. ఇక్కడ అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ఇతర సహకార వ్యవస్థల్లో అమలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ రాతంశెట్టి రామాంజనేయులు, రాష్ట్ర సహకారశాఖ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర వైకాపా నాయకులు నిమ్మ విజయసాగర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# 'రేషన్ అందలేదని ఫిర్యాదులు వస్తే సహించేది లేదు'

కొల్లిపర,నవంబరు 23 ప్రభాతవార్త: రేషన్ సరుకులు పంపిణీలో అక్రమాలకు పాల్పడినా..రేషన్ సరుకులు అందలేదని ఫిర్యాదులు వచ్చినా కఠిన చర్యలు ఉంటాయని తహశీల్దార్ నాంచారయ్య హెచ్చరించారు.గురువారం మండల కేంద్రం కొల్లిపర తహశీల్దార్ కార్యాలయంలో ఎండీయూ,రేషన్‌డీలర్లతో సమీక్షా సమావేశం నిర్వహించి సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా నాంచారయ్య మాట్లాడుతూ మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ల ద్వారా ఇంటింటికీ సరఫరా ఖచ్చితంగా జరగాలన్నారు.సమావేశంలో సివిల్ సప్లయర్స్ డిప్యూటీ తహశీల్దార్ జేవీఎస్ఎస్ మూర్తి,ఎస్ఈ మనోహర్‌రెడ్డి,ఆర్ఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్లుకు మోక్షం ఎప్పుడు సిఎం సారూ

తెనాలి, నవంబర్ 23, ప్రభాత వార్త : రాష్ట్రంలో రోడ్ల రవాణా వ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే చెల్లుతుందని గుంతల రోడ్లకు మోక్షం ఎప్పుడూ ముఖ్యమంత్రి సారు అంటూ బిజెపి నాయకులు రహదారుల దుస్థితిని నిరసిస్తూ ఆందోళన చేశారు. స్థానిక వివిఎస్ఆర్ అండ్ ఎన్‌వివిఆర్ కళాశాల సమీపంలో తెనాలి విజయవాడ రహదారిపై బిజెపి నాయకులు బైఠాయించి రోడ్ల పరిస్థితిని, రోడ్ల దుస్థితిని రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అసమర్థ విధానాలను ఎండగడుతూ నినాదాలు చేశారు. జగన్‌రెడ్డి పలన



గుంతల రోడ్ల పాలన అంటూ నినాదాలు చేశారు. ఈ రాస్తారోకోలో కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ బిజెపి కన్వీనర్ బీమినేని చంద్రశేఖర్ మాట్లాడుతూ రహదారుల దుస్థితి దయనీయంగా ఉందని, ప్రయాణికుల జబ్బులు వర్ణనాతీతం అన్నారు. బస్సు టికెట్‌తో పాటుగా, హాస్పిటల్‌లో బెడ్ కూడా రిజర్వు చేసుకునే పరిస్థితికి దారి తీసే విధంగా రహదారులు ఉన్నాయని ఎద్దేవ చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాలపైన పగతీర్చుకునే కక్ష తీర్చుకునే ధోరణి అవలంభించటం మినహా రాష్ట్ర ప్రజలకు ఒరుగుతున్నది ఏమీ లేదన్నారు.ఈ ఆందోళన కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి మందూరు ఉమామహేశ్వరరావు, తెనాలి అసెంబ్లీ కన్వీనర్ కొరిపి వాసుదేవనాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు మంచాల రత్నరాజు, మండల పార్టీ అధ్యక్షులు యోగానందకిషోర్, జిల్లా పార్టీ నాయకులు అన్నవరపు వేణు, సీనియర్ బిజెపి నాయకులు టి.అనంతాచార్యులు, బిట్రా కనకదుర్గ, దూళ్ల వీరాంజనేయులు, వినయ్, చంద్ర, లీల, ఫణికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 26న వేదిక్ బ్రాహ్మణ సేవా సమాఖ్య వనసమారాధన

తెనాలి, నవంబర్ 23, ప్రభాత వార్త : స్థానిక నూకల రామకోటేశ్వరరావు కళ్యాణ మండపం వేదికగా వేదిక్ బ్రాహ్మణ సేవా సమాఖ్య కార్తీక వనసమారాధన కార్యక్రమాన్ని ఈనెల 26వ తేదిన నిర్వహించనున్నట్లు సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు అమ్మన్న సుబ్రహ్మణ్యం, తాడేపల్లి సూర్యనారాయణమూర్తులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ===ఫోటో రైటప్ : 3 టిఎన్ఎల్

# రూ.10.19కోట్ల మేర సంక్షేమం అమలు

తెనాలి, నవంబర్ 23, ప్రభాత వార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఓ నిర్దిష్టమైన కార్యచరణతో నేరుగా లబ్ధిదారుల కాతాలో సంక్షేమం జమ అయ్యేలాగా బటన్ నొక్కి సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో సరికొత్త అధ్యయానికి తెరతీశారని ఆ నేపథ్యంలో పట్టణంలోని 23వ సచివాలయ పరిధిలో రూ.10.19కోట్ల మేరా లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలను చేరువ చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గురువారం 19వ వార్డులోని పెరుగు




మార్కెట్ ఆవరణలో గల 23వ సచివాలయం వద్ద, సచివాలయ పరిధిలో పంపిణీ అయిన సంక్షేమ ఫలాల పట్టిక ప్రదర్శన కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధికా రమేష్, కమీషనర్ ఎం.జస్వంతరావు, వైసిపి టౌన్ ప్రెసిడెంట్ మద్దాలి శేషాచలం, చుండూరు సాయి, వార్డులోని వైసిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూసంక్షేమ ఫలాల నిర్వహణలో నిబద్ధతతో వ్యవహరించడం ద్వారా అనేక మందికి సంక్షేమ ఫలాలను ఆశించిన మేరా చేరువ చేయగలిగామని అన్నారు. ఛైర్‌పర్సన్ రాధికా రమేష్ మాట్లాడుతూ ఏ కారణం వల్ల అయినా సంక్షేమ ఫలాలు పొందలేక అర్హత ఉన్న వారు మరలా దరఖాస్తు చేసుకునే విధంగా అవకాశం కల్పించినట్లు తెలిపారు. సంబంధిత సచివాయలంలో దరఖాస్తు చేసుకునేందుకు సంప్రదించవచ్చున్నారు.

# వైకుంఠపురం హుండీ ఆదాయం రూ.61,35,598

తెనాలి, నవంబర్ 23, ప్రభాత వార్త : శ్రీలక్ష్మీ పద్మావతి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం వైకుంఠపురంలో గురువారం హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.తిమ్మానాయుడు, పొన్నూరు భావన్నారాయణస్వామి దేవస్థానం సహాయ కమీషనర్ రమణమ్మ ఆధ్వర్యంలో ఆలయంలోని హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. హుండీల ద్వారా 90గ్రాముల 900మిల్లీలు బంగారం, 1.50కిలోల వెండి, రూ.61,35,598లు నగదు కానుకల రూపంలో స్వామివారికి భక్తులు సమర్పించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.తిమ్మానాయుడు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ కుంభం సాయిబాబు, ధర్మకర్తల మండలి సభ్యులు కనికచర్ల రత్నసందీప్, వంగల జగదీశ్వరి, కురగంటి సునీత, బొద్దులూరి సరస్వతి, మావులూరి శ్రీనివాస్, ముంతా దుర్గాప్రసాద్, బట్టు దుర్గారావు, దేవరకొండ వెంకట రమణ, ఎక్స్ అఫియో మెంబర్ అళహరి రవికుమార్, తెనాలి యూనియన్ బ్యాంక్ సిబ్బంది, బారత్‌స్కౌట్స్ గైడ్స్ దేవాలయ సిబ్బంది లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఒరిజినల్ దస్తావేజులు పోయినవి**

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం, వెల్లలూరు గ్రామ కాపురస్తురాలు (లేటు) ఐక్కుర్తి శ్రీనివాసరావు గారి భార్య సుజాత, మా కుటుంబ ఆస్తి అనగా వెల్లలూరు గ్రామ సర్వే నెం.157/4లో 1600 చ.లింకులలో శ్రీనివాసరావు గారి భాగము 1/3వ వంతు పోను మా అత్త ఐక్కుర్తి సాంబ్రాజ్యం, నా తోడికోడలు ఐక్కుర్తి శ్రీదేవి గార్లకు చెందిన 2వ వంతు 1106.6 చ.లింకులు సరియగు 53.5 చ.గజాల రిజిష్టర్ కాబడిన దస్తావేజు నెం.1605/2013 కు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు జిరాక్సు తీసుకుని వెల్లలూరు నుండి పొన్నూరు వెళుతుండగా మార్గమధ్యమున పోయినవి. దొరికిన వారు ఈ క్రింది నెం.సంప్ర॥ 9063935968.

గుంటూరు వార్త



# చిరుజల్లులతో రైతులు ఉరుకులు..పరుగులు

కొల్లిపర,నవంబరు 23 ప్రభాతవార్త: బంగాళాఖాతంలో ఏర్పడ్డ ఉపరితల ద్రోణి ప్రభావంతో కొల్లిపర మండలంతో కొద్ది పాటి జల్లులు పడ్డాయి.పంట చేతికొచ్చిన వరి పంట కొంతమేర నేలకొరిగింది.మిషన్‌తో నూర్చి కళ్ళాల్లో ఉన్న ధాన్యాన్ని రక్షించుకోవటానికి కొందరు రైతులు ఉరుకులు..పరుగులు పెట్టారు.ఆరుగాలం కష్టపడి పంచించిన పంట చేతికందుతుందో..లేదోనని





కొందరు రైతుల్లో కలవరం మొదలైంది.వర్షాలు మరింత పడితే నేలవాలిన పంట..కంకులు వర్షం నీటిలో నానితో మొలకెత్తే అవకాశం ఉందని రైతులు భయపడుతున్నారు..అందులో ఈఏడాది వరి పంట బాగా పండి మంచి దిగుబడులు రావటంతో రైతులు ఆనందంగా ఉన్న సమయంలో ఈ ఉపరితల ద్రోణి ప్రభావంతో వర్షాలతో పంట చిక్కుకుపోవటం రైతులు నిరుత్సాహంతో నీరుకారి పోతున్నారు.గురువారం కూడా ధాన్యం వ్యాపారులు మిషన్‌తో నూర్చిన ధానాన్ని రూ.బస్తా(75 కిలోలు) రూ.1690 నుంచి రూ.1700 వరకు కొనుగోలు చేసారు.ఈ ద్రోణి రావటం..చిరు జల్లులు పడటంతో రైతులు ఆశలు అడియాశలుగా మిగిలేలా ఉన్నాయి..ఇదిలా ఉంటే నూర్పిల్లు పూర్తయిన పొలాల్లో మొక్కజొన్న విత్తనాలు నాటారు.అధిక వర్షాలు పడితే విత్తనాలు మురిగిపోయే ప్రమాదముందని రైతులు చెబుతున్నారు..ఏది ఏమైనప్పటికీ ఈ ద్రోణి తప్పి పోయి వర్షాలు మరో 20 రోజులు పడకుండా అగితే రైతాంగం మంచి ధాన్యం దిగుబడులతో ఆనందంగా ఉంటారు..ధాన్యాన్ని ఇంటికి చేర్చుకుని ఆనందమైన సంక్రాంతి పండుగను జరుకుంటారు..అంతా మంచే జరగాలని కోరుకుందాం...

# ఘనంగా జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

గుంటూరు విద్య,నవంబర్ 23,ప్రభాతవార్త : స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లో 62వ జాతీయ ఫార్మసీ వారోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు.ఈ సందర్భంగా ఫార్మాస్యూటికల్ అఫైర్స్ విభాగాధిపతి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం ప్రారంభించి కళాశాల్లో వివిధ విభాగాల్లో తలపెట్టిన కార్యక్రమాలను వివరించారు.ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ ప్రతిపాదించిన థీమ్ జాయిన్ ఫార్మాసిట్స్ టు ఇన్సుర్ పెటేంట్ సేఫ్టీ అనే అంశంపై పవర్ పాయింట్ ద్వారా ప్రసంగించారు.లియో గ్లోబల్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ వారి సహకారంతో విదేశీ విద్యపై అవగాహన కార్యక్రమంలో యుఎస్,కెనడా,యూకే దేశాల్లో ఉన్నత విద్యాను అభ్యసించడానికి అవసరమైన అర్హతలను గురించి తెలిపారు.కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్,ఫార్మాడి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య,వివిధ డిపార్ట్‌మెంట్ల విభాగాధిపతులు డాక్టర్ ఏ.సీతాదేవి,డాక్టర్ పి.నాగరాజు లైబ్రేరీయన్లు గుండా సుబ్బారావు,తదితర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# లెక్చరర్స్‌కు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలి.

తాడేపల్లి,నవంబర్ 23,ప్రభాతవార్త : స్థానిక వైసిపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఏపి ఏయిడెడ్ కాలేజెస్ లో పనిచేసే పార్ట్‌టైమ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యను కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కాలేజెస్‌లో పనిచేసే లెక్చరర్స్‌కు మినిమం టైమ్ స్కేల్ అమలుచేస్తానని ఇచ్చిన హామీని త్వరగా జీవో ద్వారా ఇచ్చి మా అందరికి న్యాయం చేయాలని కోరారు.అదేవిధంగా కృష్ణ గుంటూరు టీచర్స్ ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి ని కూడా కలసి సిఎం ఇచ్చిన హామీని అమలు పరిచే విధంగా కృషిచేయాలని కోరారు.దానికి సానుకూలంగా స్పందించి త్వరలో ఎయిడెడ్ కళాశాలల్లో పనిచేసే పార్ట్‌టైమ్ లెక్చరర్స్ అందరికి కూడా మినిమం టైమ్ స్కేల్ వచ్చే విధంగా ప్రయత న్నం చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ కాలేజెస్ పార్ట్‌టైమ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అరిగ జోషి,రాష్ట్ర కార్యదర్శి పి.సంజీవరావు,రాష్ట్ర అడిషనల్ సెక్రటరీ డి.అంబ్కేర్,రాష్ట్ర కోశాధికారి టి.ప్రేమ్‌కుమార్ ఇతర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# యార్డుకు 19వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు,నవంబర్ 23, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 19,110 బస్తాల మిర్చి గురువారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 19,085 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 10,725 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.9,000నుంచి 24,000వరకు,341 నంబర్ రకం రూ.12,500 నుంచి 22,500 వరకు, తేజ రకం రూ.8,000నుంచి రూ.23000వరకు, బాడిగి రూ.8,000 నుంచి 24,000వరకు,తాలురకం రూ.6,500 నుంచి రూ.11,000 వరకు ధరపలికింది.

# మహిళా హక్కుల సాధనలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కృషి ఎనలేనిది

గుంటూరు విద్య,నవంబర్ 23,ప్రభాతవార్త : మహిళా హక్కుల సాధనలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కృషి ఎనలేనిదని ఎమ్మెల్సీ మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు.గురువారం అంబేద్కర్ భవన్‌లో ఐడియా ఇద్వా సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 26 రాజ్యాంగ ఆమోద దినోత్సవ పురస్కరించుకొని బహుజన ప్రయోజన కార్య కులగణాలపైన రాజ్యాంగ అమలుపైన అవగాహన




నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ పాల్గొని ప్రసంగిస్తూ మహిళ హక్కుల సాధనకోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కృషిచేశారని ముఖ్యంగా హిందూ కోడ్ బిల్లును వ్యతిరేకిస్తూ తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారన్నారు.కుల మత ప్రాంతాలకు అతీతంగా అందరికి సమానంగా ఓటుహక్కు కలి ్పంచి రాజ్యాధికారాన్ని దగ్గర చేశారని ఓటు అనేది చాలా విలువైందని దాన్ని ప్రతి ఒక్కరూ సరిగా దుర్వినియోగం చేసుకోవాలని సూచించారు.సభ అధ్యక్షులు డాక్టర్ గోళ్ళమూడి రాజ సుందరబాబు మాట్లాడుతూ కులగణన అనేది చాలా చారిత్రాత్మకమైన కార్యక్రమం అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏసి లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అమృతవర్షిణి,ఆలిండియా ఎస్సీ,ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు తిప్పాబత్తుని గోవింద్,ఆలిండియా ఎస్సీ,ఎస్టీ,ఉదో ్యగుల ఎస్టీ ఉద్యోగుల జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ నాయక్,ఐడియా రాష్ట్ర అధ్యక్షులు ఐడిబిఐ నాయక్,క్రైస్తవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మద్దు ప్రేమజ్యోతిబాబు,పెద్దగొట్టిపాడు,పెద్దమక్కిన,వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర ్భంగా ప్రపంచ ఐక్య రాజ్యసమితి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ని ప్రపంచ విమోచకుడిగా ప్రకటించి జైభీమ్ అనే నినాదం ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ ఐడియా,ఈద్వా తోటి సంఘాల సహకారంతో బాణాసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తంచేశారు.

# క్యాన్సర్ పేషెంట్‌కు ఆర్థిక సహాయం

గుంటూరు విద్య,నవంబర్ 23,ప్రభాతవార్త : జిడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ నెలకుదుటి వీరవెంకట శేఖర వరప్రసాద్ (పెదకూరపాడు బుజ్జి) ఆధ్వర్యంలో క్యాన్సర్ వా ్యధి బారిన పడిన పెదకూరపాడు కు చెందిన గోగులపాటి కన్నయ్య అనే వ్యక్తికి రూ.60వేల చెక్కును పంపిణి చేశారు.గుంటూరు నవభారత్ నగర్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు,ప్రముఖ గుండె వైద్య నిపుణులు పద్మశ్రీ గోపాలకృష్ణ గోఖలే,గుంటూరు మార్కెట్‌యార్డు మాజీచైర్మన్,టిడిపి నేత వెన్న సాంబశివారెడ్డి చేతుల మీదుగా చెక్కును క్యాన్సర్ పేషెంట్ అయినా గోగులపాటి కన్నయ్యకు అందజేశారు.అనంతరం నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ పెదకూరపాడు బుజ్జి మిత్రమండలి ఆధ్వర్యంలో క్యాన్సర్ పేషంట్‌కు ఆర్థిక సాయం అందించడం అభినందనీయమన్నారు.ప్రముఖ గుండె వైద్య నిపుణులు పద్మశ్రీ డాక్టర్ గోపాలకృష్ణ గోఖలే మాట్లాడుతూ ఈ రో జుల్లో ఇలాంటి దాతలు చాలా అవసరమని..ప్రతి ఒక్కరూ సహృదయంతో ముందుకు వచ్చి ఇలాంటి క్యాన్సర్ పేషంటులను ఆదుకోవాలని అన్నారు.

# భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన ఉత్సవాలు

పొన్నూరు, నవంబరు 23,ప్రభాతవార్త: స్వర్ణపురి పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారికి వార్షిక బ్రహోత్సవాలు భక్తిశ్రద్ధలతో గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామివారికి ఉదయం ప్రభాతసేవ, గులాబీపూలమతో సహస్రనామార్చన, ఆలయ ప్రదక్షిణములతో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణోత్సవంలో ముందుకు పేర్లు నమోదు చేసుకొన్న ఉభయదాతలు కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామివారికి తలంబ్రాలు అందజేశారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. అర్చకస్వామి నారాయణం భరద్వాజ ఆధ్వర్యంలో యాజ్ఞీకస్వామి వేదాంతం వెంకట నాగమారుతి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిటి అధ్యక్ష, కార్యదర్శులు కోట రవి శంకర్, కొల్లిపర రమేష్‌బాబుల పర్యవేక్షణలో సభ్యులు ఆలపాటి నాగరాజు, భాస్కరుని ధనుంజయరావు,కెబిఎన్ సుబ్రహ్మణ్యం, చీదెళ్ళ మణిప్రసాద్, శ్రీనివాసమూర్తి, సిహెచ్ఎల్ఎన్ ప్రభాకర్, రాధాకృష్ణమూర్తి, శ్రీనివాసరావు, అన్నవరపు నాగ వెంకట కృష్ణారావు, కె.శివకుమార్, యామా రాము, కోట సురేష్, వెంకటేశ్వర్లు ఏర్పాట్లు చేశారు.



# విజ్ఞాన్స్ అధ్యాపకుడికి పీహెచ్‌డీ

పొన్నూరు, నవంబరు 23,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన కర్రి మరియదాసు అనే అధ్యాపకుడికి విశాఖపట్టణంలోని ఆంధ్రా యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందజేసిందని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పల్నాడు జిల్లాలోని భూగర్భ జలాల అంచనా ప్రభావాలు, తాగునీరు, నీటిపారుదల నాణ్యత అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఆయనకు ఆంధ్రా యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ టి.శివరావు గైడ్‌గా వ్యవహరించారని వెల్లడించారు. పీహెచ్‌డీ పట్టా పొందిన కర్రి మరియదాసును విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.



# కరువు మండలాలను ప్రకటించాలి

పొన్నూరు, నవంబరు 23,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కరువు మండలాలను ప్రకటించి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జక్కా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణ కార్యక్రమంపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ప్రజల్లో మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం రావాలనే భావన రెట్టింపయ్యేలా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ రానున్న ఆరు నెలలు కష్టపడాలని సూచించారు. రాష్ట్ర ప్రజలకు న్యాయం జరగాలంటే తప్పని సరిగా కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ద్వారా రాష్ట్రాబివృద్ధికి అవసరమైన ప్రత్యేకహోదా వస్తుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రత్యేకహోదా ఇస్తామని, తెస్తామని చెప్పిన వైకాపా ప్రభుత్వం రెండూ ఇచ్చిన మాటలను విస్మరించాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇటీవల జరిగిన సభల్లో కూడా ఏపికి ప్రత్యేక హోదా ఇస్తామని ప్రకటించాయన్నారు పట్టణ,మండల,పెదకాకాని, చేబ్రోలు పార్టీ అధ్యక్షులు తాడిశెట్టి సాంబయ్య, చలికొండ రవిబాబు, కంతేటి ఎల్లమంద, మండలనేని కోటయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దారా రమాదేవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట నాగరాజు, కూరపాటి సతీష్, నియోజకవర్గ ఎస్సీసెల్ కన్వీనర్ వేజండ్ల వరప్రసాద్, ఎస్టీ సెల్ కన్వీనర్ కాశి, పట్టణ మైనార్టీసెల్ కన్వీనర్ మొహమ్మద్ గౌస్, యువజన కాంగ్రెస్ నాయకులు ఫణి, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఉరుసు ఉత్సవాలకు భక్తులు తరలి రావాలి

పొన్నూరు, నవంబరు 23,ప్రభాతవార్త: విశ్వవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన కడప అమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవాలకు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పిలవునిచ్చారు. అందుకు సంబంధించిన గోడపత్రికలను గురువారం ఆవిష్కరించారు. ఈ నెల 13వ తేదీ నుంచి ఉత్సవాలు ప్రారంభమయ్యాయని, డిసెంబర్ ఒకటో తేదీతో ముగుస్తాయన్నారు.25వ తేదీ శనివారం దర్గా షరీఫ్‌కు బస చేసే వసతులు ఉన్నాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రలు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునీర్ తదితరులు పాల్గొన్నారు.



# వైకాపా ప్రభుత్వం వచ్చాకే ముస్లీంలపై దాడులు

పొన్నూరు, నవంబరు 23,ప్రభాతవార్త: రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లీంలపై దాడులు అధికమయ్యాయని నియోజకవర్గ మైనార్టీసెల్ అధ్యక్షుడు పఠాన్ ఫిరోజ్‌ఖాన్ అన్నారు. స్థానికంగా జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక సాధికార బస్సు యాత్ర పేరుతో ముస్లీం సమాజాన్ని నయవంచనకు గురి చేస్తున్నారన్నారు.అనంతపురం జిల్లా కేంద్రంలో ఓ ముస్లీం బాలికపై అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చేసిన దాడిని ఫిరోజ్‌ఖాన్ ఖండించారు. బాలికను ఎపిపిలు రమేష్, వసంతలక్ష్మిబాయిలు ఇంట్లో పనికి పెట్టుకోవడం చట్టరీత్యా నేరమన్నారు. అలాంటిది అమ్మాయిపై విచక్షణా రహితంగా దాడి చేసి హింసించడం దారుణమన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి చేతులు దులుపుకోవడం సమంజసమేనా అని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ అహ్మద్‌ఖాన్ ఉన్నారు.



# సాయిబాబాకు ప్రత్యేక పూజలు

పొన్నూరు, నవంబరు 23,ప్రభాతవార్త: కార్తీకమాసం, గురువారం కావడంతో తెలగపాలెంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయానికి భక్తులు పోటెత్తారు. కార్తీకమాసంలో స్వామివారిని దర్శించుకొంటే సర్వసుఖాలు, సుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. దీంతో భక్తులు పెద్ద ఎత్తున మందిరానికి వచ్చి కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. మందిర ఛైర్మన్ తోట ఆదినారాయణ నేతృత్వంలో సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.




# మూడు చోట్ల ఆలపాటి పెళ్ళి కానుక అందజేత

తెనాలి, నవంబర్ 23, ప్రభాత వార్త : పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా సామాన్య మధ్య తరగతి కుటుంబాల్లో నిర్వహించే వివాహ వేడుకలకు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఎంతో ఔదార్యంతో చేపట్టిన ఆలపాటి పెళ్ళి కానుక కార్యక్రమాన్ని గడిచిన జూన్ మాసం నుండి కొనసాగుతుంది.ఈ పథకం అమలుకు ఏర్పాటు చేసిన కమిటీలో నిర్ధేశించిన నిర్ణయ సూత్రాల మేరకు పేర్లు నమోదు చేసుకున్న వారికి పెళ్ళి సమయంలో ఆలపాటి పెళ్ళి కానుకను ఆయా కుటుంబాల సంప్రదాయం ప్రకారం పెళ్ళి కుమార్తెకు మంగళసూత్రం లేదా బంగారు ఉంగరం పెళ్ళి కానుకగా ఇవ్వడం జరుగుతంది. ఈ క్రమంలో గురువారం కొల్లిపర మండలం చక్రాయపాలెం గ్రామంలో చందు వీరాంజనేయులు, అనిత దంపతుల కుమార్తె స్వప్న వివాహ సందర్భంగా ఆలపాటి పెళ్ళి కానుకను పార్టీ నాయకులు చీరాసారెతో మంగళసూత్రాన్ని మంగళసూత్రాన్ని పెళ్ళి కుమార్తెకు అందజేశారు. అదే విధంగా తెనాలి మండలం పెదరావూరు గ్రామంలో రమావత్తు అశోక్ అనసూయ దంపతుల కుమార్తె స్వప్న వివాహానికి, 23వ వార్డులోని కానూరి శ్రీనివాసరావు, మాధవి దంపతుల కుమార్తె తేజశ్రీ వివాహానికి ఆలపాటి పెళ్ళి కానుక పార్టీ నాయకులు వివాహ సమయానికి వెళ్ళి పెళ్ళి కుమార్తెలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చందు సాయి, కమ్మెల రజనీ, జొన్నాదుల మహేష్, సాల్మన్, తదితరులు పాల్గొన్నారు.

# 29వ వార్డులో 'భవిష్యత్‌కు గ్యారెంటీ' బాండ్లు పంపిణీ

తెనాలి, నవంబర్ 23, ప్రభాత వార్త : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహానాడులో విడుదల చేసిన మ్యానిఫెస్టో అంశాలతో పాటుగా ఉమ్మడి అజెండాను ప్రజల్లోకి తీసుకువెళ్ళే కార్యచరణలో భాగంగా గురువారం 29వ వార్డులో పార్టీ నాయకులు సూపర్ 6 పథకాల ప్రయోజనాన్ని



ప్రజలకు వివరిస్తూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంట్లీ బాండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో 29వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు, పట్టణ పార్టీ నాయకులు పరుచూరి రమ్య, వసంతం అశోక్, మహేష్‌బాబు, ఏలీషా, తదితరులు పాల్గొన్నారు.

## దొంగే .దొంగ దొంగ .అన్నట్టుగా 'సజ్జల' వ్యవహారం : పత్తిపాటి

చిలకలూరిపేట,నవంబర్23,ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రజల వ్యక్తిగత సమాచారం చౌర్యంలో అడ్డంగా దొరికిన వైసిపి దొంగలే ఇప్పుడు దొంగ దొంగ అని అరుస్తున్నారనంటూ జగన్ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ



ఉల్టాచోర్ కొత్వాల్ కో డాంటే అన్నమాట సజ్జల, వైసిపి తీరుకు అతికినట్లు సరిపోతుందని ప్రత్తిపాటి మండిపడ్డారు. వాలంటీర్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని ఐప్యాక్ ద్వారా జగన్ ప్రభుత్వం ఏం చేస్తుందో అందరికి తెలిసిన బహిరంగ రహస్యం అని వ్యాఖ్యానించారు. ఇవాళ రాష్ట్రంలో ప్రజల పుట్టుమచ్చలు తప్ప అన్ని వివరాలు వైసిపి వాలంటీర్ల ద్వారా సేకరిస్తోందని ప్రతి త్తిపాటి ఆరోపించారు. వాటి ఆధారంగా ప్రతి నియోజకవర్గంలో భారీగా ఓట్లు తొలగించారని, ఎంతోమందికి సంక్షేమ పథకాలు నిలిపివేశారని ఆయన మండిపడ్డారు. డేటా చౌర్యం, బాబు ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారెంటీ పై ప్రచారం, హామీలపై సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రత్తిపాటి తీవ్రంగా ఖండించారు. విపక్షాలు, మద్దతుదారులు, సానుభూతిపరుల ఓట్లు వేలకొలది తొలగిస్తున్నారని, భారీ సంఖ్యలో దొంగ ఓట్లు చేర్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో వైసిపి చెప్పినట్లల్లా ఆడినందుకు ఆధికారులు సస్పెండ్ అయ్యారని ప్రత్తిపాటి గుర్తుచేశారు. కోర్టులో కేసులు నడుస్తున్నాయి, ఎన్నికల సంఘం వద్ద గుట్టలు గుట్టలుగా పిర్యాదులు ఉన్నాయన్నారు. మరోవైపు ప్రజల వ్యక్తిగత సమాచారంతోపాటు వారి బ్యాంకు ఖాతాల వివరాలు అన్ని కూడా జగన్ ఐప్యాక్ గుప్పెట్లో పెట్టారని ప్రత్తిపాటి దుయ్యబట్టారు. ఇలాంటి చరిత్ర పెట్టుకుని అసలు సజ్జల ఇప్పుడు ఏం మొహం పెట్టుకుని మాట్లాడుతున్నారని, నిజాలు ఎవరికి తెలియవు అని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. టిడిపిపై బురద చల్లాలని తాడేపల్లి ప్యాలెస్‌లో కొత్త కుట్రలు పన్నుతున్నారన్నారు. అందుకు అనుగుణంగా సకల శాఖల మంత్రి సజ్జల చిలకపలుకులు వల్లేవేస్తున్నారని ప్రత్తిపాటి ఆగ్రహ వ్యక్తం చేశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీతో వైసిపికి ఓటమి భయం పట్టుకుందన్నారు. ఇకనైనా వైసిపి తీరు మార్చుకోకపోతే వారు రాష్ట్ర రాజకీయాలనుండి పూర్తిగా కనుమరుగుకావడం తథ్యమని ప్రత్తిపాటి తెలిపారు.

## 'జగన్ ఆర్థిక అక్రమాల పుట్ట త్వరలోనే పగలబోతుంది'

చిలకలూరిపేట,నవంబర్23,ప్రభాతవార్త: జగన్ ఆర్థిక అక్రమాల పుట్ట త్వరలోనే పగలబోతుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో యడ్లపాడు మండలానికి చెందిన 10 కుటుంబాల వారు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వీరందరికి ప్రత్తిపాటి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానంచారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఒకవైపు రూ10లక్షలకోట్లు అప్పులు, మరోవైపు కాంట్రాక్టర్లకు రూ2లక్షల కోట్ల



బిల్లులే జగన్ ఆర్థిక నిర్వహణ ఎంత అస్తవ్యస్తంగా మారిందో కళ్లకు కట్టినట్లు చూపెడుతున్నాయని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. రాష్ట్ర ఆర్థిక అవకతవకలపై హైకోర్టు కూడా నోటీసులు జారీచేసే పరిస్థితి తీసుకొని వచ్చారన్నారు. రాష్ట్రంలో ఎటుచూసినా గుంతలు తేలిన రోడ్లతో జనం పడరాని పాట్లు పడుతున్నారన్నారు. సాగునీటి ప్రాజెక్టులు గాలికి వదిలేయడంతో రాష్ట్రంలో కరవు తీవ్రస్థాయిలో పంజా విసురుతుందన్నారు. జీతాలు, పింఛన్ల కోసం ఉద్యోగులు, విశ్రాంత జీవులు ఏ నెలకానెల కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్రానికి వస్తున్న ఆదాయం ఎటు పోతుందని ప్రత్తిపాటి ప్రశ్నించారు. స్థానిక మంత్రి రజిని అంతా మోసపూరిత వైఖరని, ఆమె ఎలాంటి అభివృద్ధి చేయనందుకే వైసిపిని వీడి టిడిపిలోకి భారీగా వలసలు పెరుగుతున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. మంత్రి రజిని కుటుంబంలో తప్ప ఎక్కడా అభివృద్ధి కనిపించడంలేదన్నారు. టిడిపి,జనసేన కూటమి ప్రకటన తర్వాత ప్రజల్లో కూటమికి మరింత సానుకూల స్పందన వస్తొందని, రోజురోజుకి పెరుగుతున్న చేరికలే అందుకు నిదర్శనమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వైసిపినుండి టిడిపిలోకి చేరిన వారిలో పల్లపు బాబు,పల్లపు సుబ్బారావు, పల్లపు తిరుపతమ్మ, పల్లపు మోహన్, కర్ర గీత, కర్ర ప్రకాశం, పల్లపు కేశవ్, పల్లపు కళ్యాణ్, పల్లపు చైతన్య, రాముడు ప్రత్తిపాటి సమక్షంలో టిడిపి కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, యడ్లపాడు మండల అధ్యక్షుడు కామినేని సాయిబాబు, పెద్ద అంకమ్మ, మార్టూరి కిరణ్, తుర్లపాడు శ్రీను పలువురు యడ్లపాడు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి నేత 'గొట్టిపాటి'కి పరామర్శ



చిలకలూరిపేట, నవంబర్23, ప్రభాతవార్త: మండలంలోని పసుమర్రు గ్రామానికి చెందిన గొట్టిపాటి రమేష్ ప్రమాదవశాత్తు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం పసుమర్రు గ్రామంలోని రమేష్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, చిలకలూరిపేట రూరల్ మండలాల అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్ తదితర గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 'పేదలకు వరం ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నాక్యాంటీన్'



చిలకలూరిపేట, నవంబర్23, ప్రభాతవార్త: పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నక్యాంటిన్ ఎంతోమంది పేదలకు వరంగా మారింది. పేదవాడికి పట్టెడన్నం పెట్టేందుకు మాజీమంత్రి,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నక్యాంటిన్ సేవలను కొనసాగిస్తున్నారు. గురువారం గడియార స్థంభం వద్ద అన్నక్యాంటిన్ వద్ద 642 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరుమలశెట్టి శ్రీనివాసరావు,జవ్వాజి బుచ్చిబాబు, ఉదయ్‌శంకర్‌సింగ్ తదితరులు పాల్గొని తమ సేవలను అందించారు.

## సామ్రాజ్యం భౌతికకాయానికి నివాళులు

నాదెండ్ల, నవంబర్23,ప్రభాతవార్త: మండలంలోని గొరిజవోలు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు కుంట సదా తల్లి సామ్రాజ్యం మరణించారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి



ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం గొరిజవోలు గ్రామంలోని సదా నివాసానికి వెళ్లి సామ్రాజ్యం భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పలువురు టిడిపి నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాన్‌సైదాకు అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ సత్కారం



చిలకలూరిపేట, నవంబర్23, ప్రభాతవార్త: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంనందు గల దత్తాత్రేయ స్వామి ఆలయంలో నిర్వహించిన మండలి మహోత్సవానికి దేవాలయ కమిటి సభ్యుల ఆహ్వానం మేరకు గురువారం జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా ఆలయ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. జాన్‌సైదాను కమిటి సభ్యులు, ఆలయ అర్చకస్వాములు సాదరంగా ఆహ్వానించి దుశ్వాలువాతో సత్కరించి స్వామి వారి ఆశీస్సులు అందచేశారు. దేవస్థాన కమిటి చైర్మన్ వెల్లంపల్లి రవిశంకర్, సంయుక్త కార్యదర్శి పసుమర్తి రామ్మూర్తి, కోశాధికారి పెన్నా సాంబశివరావు, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, బుజ్జి, జిలాని, తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## వైఎస్సార్ కళ్యాణమస్తు షాదీ తోఫాతో ఆ కుటుంబాలకు అండగా వైకాపా



నరసరావుపేట, నవంబర్ 23 ప్రభాతవార్త : రాష్ట్రంలో పేద వర్గాలకు అండగా నిలుస్తూ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గురువారం వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీతోఫా నిధులను విడుదల చేశారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గతంలో మొక్కుబడిగా కేవలం ఓటు బ్యాంక్‌ను దృష్టిలో ఉంచుకొని తెలుగుదేశం పార్టీ ఆ పథకాలను అమలు చేసిందన్నారు. మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను ఆదుకోవాలనే సంకల్పం, చిత్తశుద్ధితో నేడు సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో అర్హులైన 10,511 జంటలకు వైఎస్సార్ కళ్యాణమస్తు పథకాన్ని అమలు చేశారని తెలిపారు. అదే విధంగా వైఎస్సార్ షాదీతోఫా కింద రూ.81.64 కోట్ల ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి నేరుగా వధువుల తల్లుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. పేదల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి మరోసారి రుజువైందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి వారి వివాహాన్ని గౌరవప్రదంగా నిర్వహించేందుకు ఆ ఇంటి కుటుంబసభ్యుడిగా సిఎం జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అండగా నిలుస్తున్నారన్నారు. ఇప్పటివరకు వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీతోఫా పథకంలో భాగంగా 46,062 మంది లబ్ధిదారులకు రూ.348.84 కోట్లను అందించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం కేవలం 17 మంది లబ్ధిదారులకు మాత్రమే ఈ కానుకలు ఇస్తానని చెప్పి వారిలో కూడా 68.68 కోట్లు ఎగొట్టడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## ఫోన్ పే ద్వారా డబ్బులు దొంగిలించే శరత్‌బాబు అరెస్ట్

నరసరావుపేట, నవంబర్ 23 ప్రభాతవార్త : ఫోన్ పే ద్వారా డబ్బులు దొంగతనం చేస్తున్న నిందితుడు వేపూరి శరత్‌బాబును పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలను జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి గురువారం డిఎస్పీ కె.వి.మహేష్‌లతో పాటు విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. అంచులవారిపాలెం గ్రామానికి చెందిన శరత్‌బాబు ఇంటర్ చదువుతూ మధ్యలో చదువు మానివేశాడు. చిరు తిరుగుడులు



తిరుగుతూ క్రికెట్ బెట్టింగ్, పేకాట వంటి వాటికి బానిసగా మారాడు. ఆన్‌లైన్ గేమ్‌కు సంబంధించిన వారితో శరత్‌బాబు ముందుగానే మాట్లాడుకొని తన ప్లాన్‌ను అమలు చేస్తాడు. రద్దీగా ఉన్న షాపులకు వెళ్ళి వస్తువులు కొనుగోలు చేసి తన ఫోన్ పే పని చేయడం లేదని చెప్పి ఆ షాపు ఓనర్ సెల్ నుండి ఒక్క రూపాయిని ఆన్‌లైన్ గేమ్ సభ్యులకు ఫోన్ పే చేయిస్తాడు. ఫోన్ పే చేసే సందర్భంలో పాస్‌వర్డ్‌ను గమనించి ఆన్‌లైన్ ద్వారా డబ్బులను తన ఖాతాకు లేదా తన కుటుంబసభ్యుల ఖాతాకు బాధితుల ఫోన్ పే నుండి తీసేసుకుంటాడు. ఏటిఎంకు వెళ్ళి డబ్బులు తెస్తానని అక్కడి నుండి మెళ్ళగా జారుకుంటాడు. ఇతను మొత్తం 11 లక్షల 19 వేలను ఫోన్ పే ద్వారా మోసం చేయడం జరిగింది. వినుకొండ సి.ఐ. ఎస్.సాంబశివరావు వారి సిబ్బంది నిందితుడు శరత్‌బాబును అరెస్ట్ చేశారు. ఇతను వద్ద నుండి రూ.8.66 లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇతనిపై నందిగామ, గిద్దలూరు, కంచికచర్ల, కంభం తదితర పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయని తెలిపారు. కాగా మోసపోయిన ప్రజలు వెంటనే సైబర్ క్రైం నెంబర్ 1930కి కాల్ చేసి తగిన సహాయం పొందాలని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు.

## ముస్లిం బాలికపై అమానుష ఘటనకు నిరసన

నరసరావుపేట, నవంబర్ 23 ప్రభాతవార్త : ఉమ్మడి అనంతపురం, గోరంట్లలో అనాథ ముస్లిం బాలికపై జరిగిన అమానుష ఘటనకు నిరసనగా ఎంఐఎం ఆధ్వర్యంలో గురువారం నిరసన



కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మస్తాన్‌వలి మాట్లాడుతూ 11 సంవత్సరాల ముస్లిం బాలికపై సభ్యసమాజం తలదించుకునే విధంగా ఒక న్యాయవాది మానవత్వానికి మచ్చతెచ్చే విధంగా చిత్రహింసలు చేశారన్నారు. మహిళా కమీషన్ తక్షణమే ఈ సంఘటనపై స్పందించాలన్నారు. నిందితుడైన న్యాయవాది డిగ్రీని రద్దు చేయాలన్నారు. బాధిత బాలికకు సంరక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అదే విధంగా ఎక్స్‌గ్రేషియా బాలికకు ప్రకటించాలని ఈ సందర్భంగా మస్తాన్‌వలి కోరారు. ఈకార్యక్రమంలో దరియావలి, మౌలాలి, కరిముల్లా, కరీమ్, సుభాని, ఖాశిం తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 27,28 తేదీలలో ఐక్య రైతు కార్మిక సంఘాల మహాధర్నా

నరసరావుపేట, నవంబర్ 23 ప్రభాతవార్త : నవంబర్ 27,28 తేదీలలో ఐక్య రైతు కార్మిక సంఘాల మహాధర్నాను విజయవంతం చేయాలని నాయకులు ఎ.మారుతీవరప్రసాద్, కాసా రాంబాబు, రాము, ఉప్పలపాటి రంగయ్య, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు తదితరులు గురువారం కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ సిపిఐ, ఏఐటియుసి, ఏపి రైతు సంఘం, పల్నాడు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో దేశవ్యాప్త పిలుపులో భాగంగా విజయవాడలో మహాధర్నా జరుగుతుందన్నారు. ప్రాథమిక హక్కులు, పత్రికా స్వతంత్ర, సమానత్వం తదితర డిమాండ్ల సాధనకు ధర్నా జరుగుతుందన్నారు. లౌకిక వ్యవస్థను కాపాడుకోవాలన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించిన హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మతోన్మాధులకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటానికి కలిసి రావాలన్నారు. బ్యాంక్‌లను, ఎల్ఐసి, రైల్వేలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

## రూరల్ ఎస్.ఐ.గా రోశయ్య



నరసరావుపేట, నవంబర్ 23 ప్రభాతవార్త : నరసరావుపేట రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ.గా కె.రోశయ్య ఉద్యోగ బాధ్యతలను గురువారం స్వీకరించారు. ఆయన నల్లపాడు ఎస్.ఐ.గా పని చేస్తూ బదిలీపై నరసరావుపేట గ్రామీణ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. ఆయన నరసరావుపేట రూరల్ పోలీస్‌స్టేషన్‌లో గతంలో ఎస్.ఐ.గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఇక్కడ ఎస్.ఐ.గా పని చేస్తున్న బాలనాగిరెడ్డి బదిలీపై నరసరావుపేట డిఎస్‌డికి బదిలీ అయ్యారు. ఎస్.ఐ. గా బాధ్యతలు చేపట్టిన కె.రోశయ్య మాట్లాడుతూ రూరల్ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షనకు కృషి చేస్తానని తెలిపారు. ఆయనకు ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

## బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ



సత్తెనపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త : ముప్పాళ్ళ మండలంలోని ముప్పాళ్ల గ్రామంలో టిడిపి ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు గురువారం బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి మేనిఫెస్టోను పంపిణీ చేశారు. నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే రాష్ట్రానికి జరిగే అభివృద్ధిని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్.మహబూబ్ సుభాని, పఠాన్ మహ్మద్ రఫీ, షేక్.మౌలాలి, పఠాన్ మీరావలి, షేక్.అల్తాఫ్ పాల్గొన్నారు

## 27 నుంచి కులగణనః కమిషనర్ రమణబాబు

మాచర్ల, నవంబర్ 23 ప్రభాతవార్తః మాచర్ల పట్టణంలో ఈనెల 27వ తేదీ నుంచి కులగణన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమణబాబు తెలిపారు. పట్టణంలోని పురపాలక



సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కులగణన నిమిత్తం మీ వద్దకు వచ్చే వలంటీర్లు, సచివాలయ సిబ్బందికి పుర ప్రజలు సహకరించాలన్నారు. ప్రజల వ్యక్తిగత సమాచారంపై మొబైల్ యాప్‌లో పూర్తి భద్రత ఉంటుందన్నారు. కుటుంబసభ్యులు తెలిపిన సమాచారం స్క్రీన్ షాట్ తీయడం, డేటా కాపీ చేయడం వీలు పడదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## స్పటిక లింగం ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్ల, నవంబర్ 23 ప్రభాతవార్తః రెంటచింతల మండలం సత్రశాలలోని ప్రముఖ శైవక్షేత్రం మల్లేశ్వరస్వామి ఆలయంలో గురువారం స్పటిక లింగం ప్రతిష్టను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్పటిక లింగ దర్శనం ఎంతో పుణ్యప్రదమన్నారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతన విలసిల్లినప్పుడే ప్రశాంత జీవనం సాగించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## తాళ్లపల్లిలో 'రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలంటే' కార్యక్రమం

మాచర్ల, నవంబర్ 23 ప్రభాతవార్తః మండలంలోని తాళ్లపల్లిలో గురువారం వైసీపీ నేతలు రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. వైసీపీ నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో



సంక్షేమ పథకాలు విస్తృతంగా అమలు జరగాలంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. మనమంతా జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండి రానున్న ఎన్నికల్లో మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో బూడిద శ్రీనివాసరావు, జడ్పీటీసీ మల్లుస్వామి, సర్పంచ్ యంద్రగాలయ్య, పందరబోయిన చిన మల్లయ్య, ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకందారుల యూనియన్ చైర్మన్ బూడిద సైదులు, యల్లాల బ్రహ్మయ్య, ఆరికట్ల చంద్రశేఖరరెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, వీరారెడ్డి, బ్రహ్మంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మారెడ్డి గృహం ప్రారంభోత్సవం

మాచర్ల, నవంబర్ 23 ప్రభాతవార్తః మండల కేంద్రమైన వెల్దుర్తిలో గురువారం టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి గృహ ప్రారంభోత్సవం జరిగింది. మాజీ మంత్రి కన్నా



లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర, జీవీ ఆంజనేయులు, కుర్రిపున్నారెడ్డి తదితరులు హాజరయ్యారు. వేకువ జామున కుటుంబసభ్యులతో కలిసి బ్రహ్మారెడ్డి నూతన గృహంలోకి చేరుకున్నారు. వేలాది మంది పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు. వీరందరికి భోజనం ఏర్పాట్లు చేశారు.

## లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఏకాదశి పూజలు

గురజాల, నవంబర్ 23 ప్రభాతవార్తః గురజాల నగర పంచాయతీ జంగమహేశ్వరపురంలో వేంచేసియున్న శ్రీయాదాద్రి లక్ష్మీ నరసింహస్వామికి గురువారం ఏకాదశిని పురస్కరించుకొని ప్రత్యేక



పూజలు చేశారు. మాడుగులకు చెందిన శేషయ్య, సైదమ్మ కుటుంబసభ్యులు స్వామి వారికి రూ. 4 లక్షల విలువైన శంకు చక్రాలు, తిరునామము, లక్ష్మీకాసుల హారమును ఆలయ ధర్మకర్త యెనుముల మురళీధరరెడ్డి చేతుల మీదుగా స్వామి వారికి సమర్పించారు. అనంతరం కల్యాణోత్సవం, అన్న సంతర్పణ కార్యక్రమాలు జరిపారు.

### మహాపడిపూజ

గ్రామంలో బుధవారం రాత్రి టీటీడీ కల్యాణ మండపంలో పోలా సతీష్ ఆధ్వర్యాన మహా పడిపూజ నిర్వహించారు. అయ్యప్పస్వామికి 18 రకాల అభిషేకాలతోపాటు కేరళ తాంత్రిక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధరరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలు పవన్మయి వీరారెడ్డి, నాసర్‌సైదా తదితరులు పాల్గొన్నారు.

## జీబీఆర్ నూతన క్లినిక్ ప్రారంభం

గురజాల, నవంబర్ 23 ప్రభాతవార్తః గురజాల పట్టణంలోని కారంపూడి రోడ్డులో శుక్రవారం జీబీఆర్ ఫిజియోథెరఫి క్లినిక్ ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ వైద్యుడు చల్లగుండ్ల శ్రీనివాసరావు చేతుల మీదుగా జరిపారు.

## వృద్ధులైన పెన్షనర్లకు న్యాయం చేయాలి



సత్తెనపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త : రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు తక్షణమే వృద్ధులైన పెన్షనర్లకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పెన్షనర్ల భవన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెన్షనర్లు భవనం మేడ పైకి ఎక్కలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. న్యాయపరమైన సాకులు చూపి సమస్యను పరిష్కరించకపోవడం శోచనీయమన్నారు. మంత్రిగా ఆయన మేలు చేస్తారని ఆశించినా ఫలితం లేకుండా పోతుందన్నారు. పెన్షనర్ల అసోసియేషన్ భవనాన్ని కూడా ఆక్రమణ చేయాలని చూస్తున్నారని జనసేన పార్టీ నాయకులు ఆరోపించారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలు

సత్తెనపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త : అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం గురించి విద్యార్థినీ విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని గురుకుల బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శైలజా



అన్నారు. దళిత బహుజన రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం తమకు నచ్చిన మతాన్ని స్వీకరించి ప్రచారం చేసుకోవచ్చన్నారు. 60 దేశాల రాజ్యాంగాలను పరిశీలించి సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమానత్వం, స్వేచ్ఛ ఉండాలని 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించారని వక్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభారాణి, నాగమణి, పద్మ, జూనియర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 'వినియోగదారుల చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలి'

నాదెండ్ల,నవంబర్23,ప్రభాతవార్త: వినియోగదారుల చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలి అని వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరం ఆఫ్ ఇండియా జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మురికిపూడి ప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని గణపవరం గ్రామలో ఉన్న కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వినియోగదారుల హక్కుల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ



సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ వినియోగదారుల చట్టం గురించి తెలియచేసేందుకు ఆహార పౌరసరఫరాలశాఖ నవంబర్ 22నుంచి డిసెంబర్ 8వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు అని జిల్లా పరిషత్ హైస్కూల్స్‌లో వినియోగదారుల క్లబ్ మరియు స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా అవగాహన కార్యక్రమాలు జరుపుతున్నారని అన్నారు. వినియోగదారులు కొనుగోలు చేసిన ప్రతి ఒక్క వస్తువుకి తప్పనిసరిగా బిల్లు దుకాణాదారుని అడిగి తీసుకోవాలన్నారు. వస్తువు నాణ్యతా, ప్రమాణాలలో లోపం ఉంటే నష్టపరిహారం రాబట్టుకోవచ్చునని తెలిపారు. హైస్కూల్‌లో ఉన్న వినియోగదారుల క్లబ్‌కు ఫోరం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, వక్తృత్వపు, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు క్లబ్ ద్వారా నిర్వహిస్తామని ప్రసాద్ తెలిపారు. వినియోగదారుల క్లబ్ ఇన్‌చార్జి బాజీబాబు మాట్లాడుతూ ప్రతి ఆహార వస్తువుపై ప్యాకింగ్ పై ఫుడ్ స్టాండర్డ్ ఆథారిటీ ఆఫ్ ఇండియా సర్టిఫై చేసి ఉంటుందని అటువంటివి మాత్రమే తీసుకొని వినియోగించుకోవాలని అన్నారు.

# పల్లెకు పోదాం ...వై ఏపీ నీడ్స్ జగన్.. కార్యక్రమం

పెదకూరపాడు, నవంబర్ 23 ప్రభాతవార్త : అమరావతి గ్రామ పంచాయితీ కార్యాలయంలో అమరావతి సచివాలయం-2 పల్లెకు పోదాం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం



నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి మేకల హనుమంతరావు ముఖ్యఅతిథిగా పాల్గొని నవరత్నాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పల్లెలో వై ఏపీ నీడ్స్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు భవిరిశెట్టి హనుమంతరావు, గ్రామ సర్పంచ్ పాలపర్తి రాజేశ్వరి, జెసిఎస్ కన్వీనర్ నాయుడు రాంబాబు, ఈవోపిఆర్డి కె.గంగాధర్, పంచాయితీ కార్యదర్శి నాగరాజు, గ్రామ పెద్దలు నల్లిబోయిన బసవయ్య, పెద్దిబోయిన శ్రీనివాస్, తోట ఆనంద్, మేకల శివశంకర్, పలువురు గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 'పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రభుత్వం'

బాపట్ల,నవంబర్23,ప్రభాతవార్త : పేదల జీవితాల్లో రాష్ట్ర ప్రభుత్వం వెలుగులు నింపుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. వైఎస్ఆర్ కళ్యాణమస్తు,వైఎస్ఆర్ షాధీతోఫా పథకం లబ్ధిదారులకు నగదు పంపిణి కార్యక్రమాన్ని గురువారం స్థానిక కలెక్టర్‌కార్యాలయంలలోని స్పందన సమావేశంలో



నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదల తలరాతలు మారితే తరాలు మార్పు చెందుతాయనే లక్ష్యంతో రా ష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పదకాలను సమర్ధవంతంగా అమలు చేస్తుందన్నారు. అడ పిల్లల్లో అక్షరాస్యతను మరింత పెంచడానికి కళ్యాణమస్తు పదకాన్ని ప్రభుత్వం స్వల్ప మార్పులు చేసిందన్నారు. బాల ్య వివాహాలు అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో గడిచిన త్రైమాసంలో వివాహాలు చేసుకున్న నవ దంపతులకు ప్రభుత్వం నగదు పంపిణి చేసిందన్నారు. 219 ఎస్సీ,17ఎస్టీ,41 బిసిఎ,50 బిసిబి,29 బిసిడి,25బిసిఈ,8 ఒసి జంటలు,ఇద్దరు దివ్యాంగుల జంటలకు మొత్తం 392 జంటలకు రూ.3,38 కోట్లు నిధులు లబ్ధిదారుల తల్లుల ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని నవ దంపతులు కుటుంబ భవిష్యత్‌ను చక్కగా తీర్చిదిద్దుకోవాలన్నారు. వదువు వయస్సు 18,వరుడు వయస్సు 21 సంవత్సరాలు నిండితే అర్హులన్నారు. అందువలన ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో డిఆర్‌డిఏ పిడి అర్జునరావు,ఎస్సీ సంక్షేమ సాధికారిక అధికారి రాజా దిబోరా,కలెక్టర్ కార్యాలయ ఏఓ గోపికృష్ణ,అర్హులైన నవ దంపతులు,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

బాపట్ల,నవంబర్23,ప్రభాతవార్త : బాపట్ల జిల్లాలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల అన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ నవంబర్ 23వ తేది నుంచి ప్రారంబం కానుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు.



ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ జిల్లాలో అక్రిడేషన్ కల్గిన అర్హులైన జర్నలిస్టులకు హౌసింగ్ స్కీమ్‌కింద ఇంటి స్థలాలను అందించెందుకు ప్రభుత్వం జివో నెంబర్ 535 ద్వారా వీలు కల్పించిందన్నారు. అర్హులైన జర్నలిస్టులు ఇళ్ళ స్థలాల లమంజూరు కోసం తమ వివరాలను అన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. నవంబర్ 23వ తేది నుంచి జనవరి 6వ తేది వరకు అన్‌లైన్ అందుబాటులో ఉంటుందన్నారు.జర్నలిస్టులు సంబంధిత వివరాలతో అన్‌లైన్‌లో తమ దరఖాస్తులను సమర్పించాలన్నారు. అక్రిడేషన్ జర్నలిస్టులకు కేటాయిస్తున్న విలువలో 60శాతం ప్రభుత్వం 40 శాతం జర్నలిస్టులు చెల్లించాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత జర్నలిస్టు వివరాలను వారి వృత్తి అనుభవాన్ని ప్రాధమికంగా పరిశీలించి అర్హులైన జర్నలిస్టుల జాబితాను రాష్ట్ర సమాచార పౌరసంభందాల శాక కమీషనర్ కార్యాలయం పరిశీలిస్తుందన్నారు. అ వివరాలను తమ ద్వారా జిల్లా కమిటీలు, నిభందలన మేరకు జర్నలిస్టుల అర్హతలను పరిశీలించి ఇళ్ళ స్థలాలను కేటయించడానికి సరైన స్థలాలలను జిల్లా పరిదిలోనే గుర్తిస్థామన్నారు. నిర్ణిత సమయంలో అక్రిడేషన్ జర్నలిస్టులు అన్‌లైన్‌లో తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాలన్నారు.

# డిసెంబర్ 17,18 తేదీల్లో గ్రాండ్‌క్రిస్మస్ వేడుకలు

బాపట్ల,నవంబర్23,ప్రభాతవార్త : కోనా చారిటబుల్‌ట్రస్ట్ అధ్వర్యంలో డిసెంబర్ 17,18 తేదిల్లో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలను రంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు శాసన సభ్యులు కోనా రఘుపతి



తెలిపారు.స్థానిక కోనా చాంబర్‌లో గురువారం గ్రాండ్‌క్రిస్మస్ వేడుకల కరపత్రాలను అవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాండ్‌క్రిస్మస్ వేడుకల్లో అంతర్జాతీయ సువార్తికులు బ్రదర్ పాల్ దినకరన్ కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరవుతున్నారన్నారు.కోనా చారిటబుల్‌ట్రస్ట్ పండుగల నిర్వహణద్వారా పరమత సహనాన్ని,పరస్పర గౌరవాన్ని నేర్పుతూ స్ఫూర్తిని నింపుతూ తరాలకు మద్య వారదిగా తన వంతు బాధ్యతను నేరవేరుస్తున్నామన్నారు. అనందోత్సహాల మద్య ప్రభువైన ఏసుక్రీస్తు జన్మధినాన్ని అందరూ కలిసి ఘనంగా జరుపుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుధీర్‌బాబు,పెరికల జోసఫ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో బాలింతలకు పండ్లు, రొట్టెలు పంపిణీ

తెనాలి, నవంబర్ 23, ప్రభాత వార్త : సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణే లక్ష్యంగా లభించిన అవకాశాలను వినియోగించుకుంటూ మరింత మెరుగైన సేవలను కొనసాగించే దిశగా చేపడుతున్న కార్యచరణకు అనుగుణంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అధ్యక్షులు పావులూరి రాంబాబు అన్నారు. స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాల్లో క్లబ్ ఆధ్వర్యంలో బాలింతలకు



పండ్లు, రొట్టెలు పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. రోటరీ సభ్యులు ఆళ్ళ తిరుపతయ్య కుమార్తె కీర్తి అంజనా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్యశాల్లో బాలింతలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళీకృష్ణ మాట్లాడుతూ విదేశాల్లో ఉంటున్న మాతృదేశం పట్ల మమకారంతో సేవా కార్యక్రమాలకు ప్రోత్సాహాన్ని అందించడం ముదావహమన్నారు. ఈ కార్యక్రమంలో జి.వి.నారాయణ, శంకరయ్య, ఈదర వెంకట పూర్ణచంద్, శ్రీనివాస్, నల్లూరి వెంకటేశ్వరరావు, జి.వెంకటరత్నం, జాన్‌కిట్స్, ఆలపాటి కిరణ్, చేతన్‌రాజ్ కొఠారి, బాలాజీ తదితరులున్నారు.

# పమిడిపాడులో మిరప పంటలు పరిశీలన

నూజెండ్ల,నవంబర్23,ప్రభాతవార్త: మండలంలోని పమిడిపాడు గ్రామంలోని మిరప పంట పొలాలను వినుకొండ ఉద్యాన అధికారి షేక్. నబి రసూల్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నల్ల తామర పురుగు నివారణకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఎకరాకు 200 కేజీల వేప పిండి భూమిలో వేయాలని తెలిపారు. దీని వల్ల తామర పురుగు కోశస్థ దశలను



నివారించవచ్చు అన్నారు. ఎరువుల వాడకంలో రైతులు సమతుల్యత పాటించాలని చెప్పారు. పసుపు, నీలి రంగు జిగురు అట్టలను ఎకరాకు 50 నుంచి 60 చొప్పున పొలంలో అక్కడక్కడ ఏరా ్పటు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు హిమబిందు, రైతులు పాల్గొన్నారు.

# 'సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి అందించాలి'

నూజెండ్ల,నవంబర్23,ప్రభాతవార్త: మండలకేంద్రమైన నూజెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి మేడ ం జయరామిరెడ్డి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలన్నారు.



అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 'బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ' కార్యక్రమం

వినుకొండ,నవంబర్23,ప్రభాతవార్త: మండలంలోని నీలగంగవరం పంచాయితీ, రామలింగాపురం గ్రామంలో తెదేపా ఆధ్వర్యంలో బాబు షూరిటి-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం మండల మాజీ డిసి



ముత్తినేని ఏడుకొండలు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మండల అధ్యక్షులు మాదినేని ఆంజనేయులు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు ముత్తినేని యశోదరావు, రావిళ్ళ శ్రీను(ఆర్‌ఎస్‌ఆర్) తదితరులు గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి చంద్రబాబు అమలు చేయబోయే సంక్షేమ పథకాలు వివరించారు. వైకాపా అరాచక పాలన అంతానికి ప్రతి ఒక్కరు చేయి చేయి కలిసి చంద్రబాబుకు మద్దతు తెలిపాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని వివరించారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో మహాధర్నాను జయప్రదం చేయాలి'

వినుకొండ,నవంబర్23,ప్రభాతవార్త: ఈ నెల 27, 28 తేదిల్లో విజయవాడలో జరిగే కార్మిక, రైతు సంఘాల రాష్ట్ర స్థాయి మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ, ఏఐటియుసి, ఏపీ రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని శివయ్య భవన్లో కార్మిక, రైతు సంఘాల సమావేశంలో




గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు మాట్లాడారు. నరేంద్రమోడీ అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాల వల్ల దేశానికి ముప్పు ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలుపై ప్రతి ఒక్కరు చైతన్యులై పోరాడాలని ధర్నా కార్యక్రమం విజయవతం చేయాలని కోరారు.

# 'డొక్కు వీరయ్య మృతి పార్టీకి తీరనిలోటు'

రేపల్లె, నవంబర్ 23, ప్రభాతవార్త : మాజీ కౌన్సిలర్, మున్సిపల్ కోఆప్షన్‌మెంబర్ డొక్కు వీరయ్య మృతి వైయస్ఆర్‌సిపి పార్టీకి తీరని లోటని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావుగారి సోదరుడు మోపిదేవి హరినాద్‌బాబు అన్నారు. గురువారం స్థానిక 1వ వార్డు కోఆప్షన్‌మెంబర్ డొకు ్క



వీరయ్య అకాల మరణం వైయస్ఆర్‌సిపి నాయకులకు, 1వ వార్డు పేద ప్రజలకు తీరని ఆవేదన మిగిల్చిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వీరయ ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుబూతిని తెలియచేశారు. సంతాపం తెలిపినవారిలో మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగా, వైస్‌చైర్మన్ టికెవి గుప్తా, జి.ప్రశాంత్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ పార్ధసారధి, కౌన్సిలర్లు చదలవాడ శ్రీనివాసరావు, కొమ్ము లక్ష్మణ్‌రావు, బేతపూడి కోటేశ్వరరావు, రెడ్డిశంకర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు ఫోన్‌ద్వారా కుటుంబ సభ్యులకు సానుబూతిని తెలియచేశారు.

# చేనేత కార్మికులకు మజూరీ పెంచాలి

రేపల్లె, నవంబర్ 23, ప్రభాతవార్త : చేనేత వృత్తినే జీవనాధారం చేసుకొని బ్రతుకు సాగిస్తున్న కార్మికులకు మజూరీలను పెంచాలని చేనేత కార్మిక సంఘాల ఐక్యకార్యచరణ నాయకులు గొట్టిముక్కల బాలాజీ, మురుగుడు సత్యనారాయణ, మర్రివాడ వెంకట్రావులు డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు మజూరీలను పెంచాలని కోరుతూ తహశీల్దారు డి.మల్లిఖార్జునరావుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు అడ్డు అదుపులేకుండా పెరుగుతున్న నిత్యవసర సరుకుల



ధరలతో చాలిచాలని మజూరీతో కుటుంబం గడవక అర్థాలికతో బ్రతుకు సాగిస్తున్న కార్మికుల అనారోగ్యానికి గురవుతున్నవారు అనేకమంది ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతకు కేంద్రంగా ఉన్న మంగళగిరిలో చేనేత కార్మికులకు పెంచినవిధంగా రేపల్లె ప్రాంతంలోని చేనేత కార్మికులకు 15శాతం మజూరీలను పెంచి కార్మికులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు సీతారామయ్య, దొంతు శ్రీనివాసరావు, భాస్కర్‌రావు, గోలి వీరరాఘవయ ్య, జె.రామాంజనేయులు, వెంకటేశ్వర్‌రావు, కొడాలి కోటేశ్వరరావు, ఎఐటియుసి నాయకులు పి.నాగాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అల్పపీడనంతో రైతుల ఆందోళన

రేపల్లె, నవంబర్ 23, ప్రభాతవార్త : బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఆవిర్భావించి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలియచేయటంతో రైతుల్లో ఆవేదన వ్యక్తం చేశారు. చేతికొచ్చిన పంట నోటికి అందకుండా పోతుందేమోనని వర్షం పడితే పెట్టిన పెట్టుబడులు కూడా రాదేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. రానున్న మూడ్రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో రైతులలో ఆందోళన నెలకొంది. గాలివీస్తే పంట పడిపోతుందని, పడిపోయిన వెంటనే ధాన్యం తడిసి మొలకెత్తే ప్రమాదం ఉన్నందున వ్యవసాయశాఖాధికారులు రైతులకు పలు సూచనలు చేశారు. పడిపోయిన పంటపై ఉప్పు ద్రవాణాన్ని నీటిలో కలిపి పడిపోయిన పంటపై పిచికారి చేయాలని వారు తెలియచేశారు.

# మర్రి చెన్నారెడ్డి ప్రాథమిక పాఠశాలలో ఎంఇఒ రికార్లు తనిఖీ

చిలకలూరిపేట,నవంబర్23,ప్రభాతవార్త: పట్టణంలోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి పాఠశాలను గురువారం మండల విద్యాశాఖాదికారి కె లక్ష్మి సందర్శించారు. ఈ సందర ్భంగా పాఠశాలకు చెందిన పలు రికార్డులను ఆమె తనిఖీచేశారు. అనంతరం మధ్యాహ్నభోజన పథకం అమలును పరిశీలించి



ఉపాధ్యాయులకు తగు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె సుధ, ఉపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు, ఏ నీలిమ, టి కుమారి, ఆర్పి అనిత పాల్గొన్నారు.

# గాయపడిన విద్యార్థినికి చైర్మన్ ఆర్థికసాయం

చిలకలూరిపేట,నవంబర్23,ప్రభాతవార్త: ఇటీవల పట్టణంలోని శారదా హైస్కూల్‌లో 10వ తరగతి



చదువుతున్న ఐ ఉమా అనే విద్యార్థిని ప్రమాదవశాత్తు పడి గాయాలు అవ్వడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. గురువారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, జెసియాస్ కన్వీనర్ తోట బ్రహ్మస్వాములు ఆసుపత్రికి వెళ్లి విద్యార్థినిని పరామర్శించి ఆమె తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం రూ10వేలు ఆర్థిక సహాయాన్ని తల్లిదం డ్రులకు అందచేశారు.

# 27,28 తేదీల్లో విజయవాడలో 'మహాధర్నా' పిలుపు

చిలకలూరిపేట,నవంబర్23,ప్రభాతవార్త: ఈనెల 27,28 తేదీలలో విజయవాడలో జరిగే మహధర్నాను విజయవంతం చేయాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు కరపత్రాన్ని



పార్టీ ఆఫీసులో గురువారం ఆవిష్యరించారు. ఈ సందర ్భంగా సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ, సిపిఎం నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులు కాలరాస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తుందని మండిపడ్డారు. వ్యవసాయ నల్లచట్టాలకోసం ఉద్యమించి రైతులు మోదీ మెడలు వంచారని గుర్తుచేశారు. కార్మిక, కర్షక సోదరులు ఐక్యంగా ఉద్యమించి తమ డిమాండ్లు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు పేలూరి రామారావు, సిఐటియు డివిజన్ కన్వీనర్ పేరుబోయిన వెంకటేశ్వర్లు, తాళ్ళూరి బాబూరావు, షేక్ సుభాని, మహిళా సమాఖ్య ఏరియా కార్యదరి ్శ చెరుకుపల్లి నిర్మల, బొంతా భగత్‌సింగ్, కాసా సాంబయ్య, తూబాటి సుభాని మేస్త్రి, నాగేశ్వరరావు, కోటానాయక్, కె చెంచయ్య, కంబంపాటి శరబయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక రహిత సమాజం కోసం కృషి చేయాలి



సత్తెనపల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త : బాల కార్మిక రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని సీనియర్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని సుగాలి కాలనీలో ఉన్న ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు న్యాయమూర్తి, న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ డి.నాగ వెంకటలక్ష్మి సూచనల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బడికి రాని వారిని గుర్తించి తప్పనిసరిగా వారిని తిరిగి పాఠశాలకు రప్పించే ప్రయత్నం చేయాలని వక్తలు సూచించారు. కార్యక్రమంలో కార్మికశాఖ ప్రతినిధులు శ్రీనివాసరెడ్డి, షేక్.సుభాని, ముబారక్, నాగిరెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ జీవ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



అమరావతి, నవంబర్ 23 ప్రభాతవార్త : మండలంలోని దిడుగు గ్రామంలో కొలువైయున్న శ్రీ అభయాంజనేయస్వామి వారి నూతన శిలా విగ్రహ, జీవ ధ్వజస్తంభ, గణపతి, నాగపడిగెలు, శిఖర కలశ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివార్లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముందుగా అర్చకులు, గ్రామ పెద్దలు ఆయనకు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ ఆంజనేయస్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# ఆర్తిమళ్ళ పుట్టిన రోజు వేడుకలు



పెదకూరపాడు, నవంబర్ 23 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో అభిమానులు, కార్యకర్తల నడుమ జిల్లా టిడిపి కార్యదర్శి ఆర్తిమళ్ళ రమేష్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్టిన రోజు కేక్‌ను అభిమానులు కట్ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నాపై చూపే ఈ అభిమానం పార్టీ కోసం చూపాలన్నారు. పార్టీని గ్రామ గ్రామాన అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి సూచనలతో ప్రజా సమస్యల కోసం గ్రామాల్లో పర్యటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి ముంతాజ్, బెల్లంకొండ రామగోపాలరావు, వడ్లమూడి అప్పారావు, భాష్యం ఆంజనేయులు, మక్కెన సాగర్, సర్పంచ్ రఘు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అటల్ టింకరింగ్ ల్యాబ్స్ రాష్ట్ర సదస్సుకు 75 తాళ్ళూరు జెడ్పీహైస్కూల్ ఎంపిక

పెదకూరపాడు, నవంబర్ 23 ప్రభాతవార్త : విజయవాడలో అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌పై జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సులో ఎంపికలో 75 తాళ్ళూరు జెడ్పీహైస్కూల్ ఎంపికైనట్లు హెచ్ఎం ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. కొన్ని బెస్ట్ అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌లో జెడ్పీహైస్కూల్ ఉన్నట్లు ల్యాబ్స్ ఇన్‌ఛార్జి కె.వి.సుబ్బారావు గురువారం తెలియజేశారు. ఈ సదస్సులో మొత్తం 577 పాఠశాలలు ల్యాబ్స్ ఇన్‌ఛార్జిలు, రాష్ట్రంలోని జిల్లా సైన్స్ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ కళాకారులకు అండగా ..

**అమెరికాలో పుట్టి, పెరిగినా భారతీయ కళలపై ప్రేమను పెంచుకుంది. ఈ కళల్ని ప్రపంచమంతా పరిచయం చేయాలని వైతాళిక ఫౌండేషన్ స్థాపించింది. మరోవైపు గ్రామీణ కళాకారులకు అండగా ఉండేందుకు వి-హబ్‌తో కలిసి పనిచేస్తోంది ప్రీతికా పావిరాల. తన లక్ష్యాలను మనతో పంచుకుందిలా...**



నేను పుట్టి పెరిగింది అమెరికాలో. అమ్మానాన్నలది భీమవరం. అమ్మ దీపిక, నాన్న అచ్యుత్‌ప్రసాద్ ఐటి ఉద్యోగి. ఆయన వృత్తి రీత్యా అమెరికాలో స్థిరపడ్డాం. మా అమ్మమ్మ విమల బాగా పాటలు పాడేవారు. ఎవరు అడిగినా కాదనకుండా సాయం చేసేవారు. ఆమె ప్రభావం నాపై ఉంది. అందుకే అమెరికాలో ఉన్నా కూచిపూడి, సంగీతం నేర్చుకున్నా. వీలుదొరికినప్పుడల్లా సేవా కార్యక్రమాలు నిర్వహించేదాన్ని. నాయనమ్మ కోసమని ఐదేళ్ల కిందట మనదేశానికి తిరిగొచ్చి, హైదరాబాద్‌లో స్థిరపడ్డాం. స్కూల్ టూర్‌లో భాగంగా శిల్పారామం వెళ్లినప్పుడు ఎన్నో హస్తకళలని చూశా. వాటిపై అవగాహన లేక, సరైన మార్కెటింగ్ లేక చాలా కళలు ప్రాచుర్యానికి నోచుకోవడం లేదని తెలిసింది. మన కళలని ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేయాలనే లక్ష్యంతో వైతాళిక ఫౌండేషన్ ప్రారంభించా. మా సంస్థకి ప్రపంచ వ్యాప్తంగా 120 మంది వాలంటీర్లున్నారు. వీరంతా భారతీయ కళల పరిరక్షణ కోసమే పనిచేస్తున్నారు.

**అలా మొదలైంది.....** ఓసారి మా ఇంటికి దగ్గర్లోని చీర్స్ ఫౌండేషన్‌కి వెళ్లాను. మాటల మధ్యలో కొంతమంది అనాథ పిల్లలు మాకు నాట్యం నేర్చుకోవాలని ఉన్నా, నేర్పేవాళ్లు లేదని అన్నారు. సరే అని టీచర్ కోసం నా వంతు ప్రయత్నం మొదలుపెట్టా. నలభై యభైమంది టీచర్లతో మాట్లాడితే అతికష్టం మీద కొంతమంది ఒప్పుకొన్నారు. అక్కడుండే పిల్లలకు మా ఫౌండేషన్ తరపున ఉచితంగా నాట్యం, సంగీతం నేర్పిస్తున్న ఆ తర్వాత సికేత తపోవన్‌తోపాటు మరికొన్ని అనాథాశ్రమాలు, ప్రభుత్వ బడులకు వెళ్లి అక్కడ నాట్యం, సంగీతానికి సంబంధించిన సెషన్స్ నిర్వహించాం. వాళ్లలో ఆసక్తి ఉన్న వాళ్లకి క్లాసులు చెప్పడం మొదలుపెట్టాం. నలభై, యాభైమంది టీచర్లతో మాట్లాడితే అతికష్టం మీద కొంతమంది ఒప్పుకొన్నారు. అక్కడుండే పిల్లలకు మా ఫౌండేషన్ తరపున ఉచితంగా నాట్యం, సంగీతం నేర్పిస్తున్నా. ఆ తర్వాత నచికేత తపోవన్‌తోపాటు మరికొన్ని అనాథాశ్రాలు, ప్రభుత్వ బడులకు వెళ్లి అక్కడ నాట్యం, సంగీతానికి సంబంధించిన సెషన్స్ నిర్వహించాం. వాళ్లలో ఆసక్తి ఉన్న వాళ్లకి క్లాసులు చెప్పడం మొదలు పెట్టాం. ఇంతవరకూ 15 అనాథాశ్రమాల్లో.. 110 సెషన్స్ నిర్వహించాం. 400 మంది విద్యార్థులకు చేరువయ్యాం. వీరంతా ఉచితంగా నాట్యం, సంగీతం నేర్చుకుంటున్నారు. ఇందుకోసం అమెరికా, డల్లాస్ అట్లాంటాలో మా వాలంటీర్ల సాయంతో నిధులు సేకరిస్తున్నాం.

**చేర్యాల కళకోసం...** గ్రామీణ ప్రాంతాల్లో తిరుగుతున్నపుడు చేర్యాల మాస్కులు, చిత్రలేఖనం గురించి తెలిసింది. అక్కడ కొంతమంది మహిళలు ఈ కళలో శిక్షణ పొందారు. ఆనీ దానిపై వచ్చే రాబడి వాళ్లకు సరిపోవడంలేదు. మరేదయినా ఆదాయ మార్గాలని చూపించమని కోరారు. దాంతో వాళ్లకు కావాల్సిన వస్త్రాలు, జిగురు, రంగులతోపాటు ల్యాప్‌టాప్ వంటి వనరులు సమకూర్చాం. ఆధునిక అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులు తీర్చిదిద్దేలా 250 మందికి శిక్షణ ఇస్తున్నాం. కళాఖండాల ప్రచారం. మార్కెటింగ్, రవాణా ఖర్చులు భరించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ కళకు ప్రపంచవ్యాప్తంగా ప్రచారం కల్పించేందుకు వి-హబ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాం. ఒక వెబ్‌సైట్‌ని తీర్చిదిద్దాం. ఒక్క చేర ఆయలతో ఆగిపోఉండా వి-హబ్‌తో కలిసి తెలుగు రాష్ట్రాల్లో హస్తకళలు తయారుచేసే 25 గ్రామాలకూ వెళ్లి జియో ట్యాగింగ్ చేయడానికి కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ ఉత్పత్తులని విదేశాల్లోనూ అమ్మాలన్నదే మా లక్ష్యం. ఫేస్‌బుక్, ఇన్‌స్టా వంటి సామాజిక మాధ్యమాల ద్వారా వీటిని మార్కెటింగ్ చేస్తున్నాం. ప్రస్తుతం నేను 12 క్లాస్ చదువుతూనే ఇస్కారా స్కిన్‌కేర్ అనే స్టార్టప్ కంపెనీని ప్రారంభించా. చందనం, భృంగరాజ్ వంటివాటితో నాయనమ్మ చెప్పిన చర్మ, కేశ సంరక్షణ రహస్యాలతో మనలో ఒత్తిడిని తగ్గించేలా సౌందర్య ఉత్పత్తులని రూపొందిస్తున్నా. మా హెయిర్ ఆయిల్, చర్మ ఉత్పత్తుల తయారీ బాధ్యత కూడా గ్రామీణ మహిళలకే అప్పగించా. భవిష్యత్తులో వీటి అమ్మకాలతో వచ్చిన లాభాన్ని కూడా ఇవ్వాలనుంటున్నా. భారతీయ కళలని ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేయాలన్నదే నా కల. ❑



# ఇది ఆరోగ్యం గని..



- సీతా ఫలంలో ప్రొటీన్లు, ఖనిజాలు, విటమిన్లు, పీచు, పిండిపదార్థాలు, పొటాషియం, సోడియం, ఐరన్‌లు ఉన్నందున మంచి పోషకాహారం.
- ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది.
- ఇందులో దండిగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని సూక్ష్మక్రిములతో పోరాడతాయి. రిబోఫ్లేవిన్ నోటిపూత రానీయదు.
- గుండెజబ్బులను నివారిస్తుంది. కంటిచూపును మెరుగుపరుస్తుంది. అధిక రక్తపోటును అదుపులో ఉంచుతుంది. వాపును తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.
- ఇందులోని యాంటీ క్యాన్సర్ గుణాలు క్యాన్సర్‌లను, ట్యూమర్లను నిరోధిస్తే, మెగ్నీషియం శరీరంలో నీటిని సమంగా ఉంచుతుంది. దానివల్ల కీళ్ల వద్ద ఆమ్లాల ఉత్పత్తిని నిరోధింస్తూవుటుతుంది.
- ఈ పండ్లలోని బి-కాంప్లెక్స్ మెదడును ఆరోగ్యంగా ఉంచుతుంది. విసుగు, యాంగ్జయిటీ, ఒత్తిడి, టెన్షన్, డిప్రెషన్‌ల బారి నుంచి కాపాడుతూ ఉత్సాహంగా ఉంచుతుంది.
- సీతా ఫలం తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చర్మం ముడతలు పడదు, మృధుత్వం, నునుపుదనం వస్తాయి. యాంటీ ఏజెనింగ్ క్రీమ్‌లా పని చేస్తుందంటే అతిశయోక్తి కాదు. కురులు దృఢంగా, పట్టుకుచ్చులా ఉంటాయి.
- రక్తంలో హిమోగ్లోబిన్ తగ్గకుండా చేస్తుంది. మధుమేహం ఉన్నవారు కూడా తగిన మోతారులో ఈ పండు తినొచ్చు. జలుబు, దగ్గు ఉంటే మాత్రం దీనికి దూరంగా ఉండటం మంచిది. ❑

# రాగులతో చుండ్రుకు చెక్ !

**రాగులు తింటే రాయిలా ఉంటారని సామెత. పేదవాడి పాలు అని కూడా అంటారు. ఇంత ఆరోగ్యకరమైన రాగులు. అందానికీ మేలు చేస్తాయి. అందమైన చర్మం, ఆరోగ్యవంతమైన జుట్టుకోసం రాగులు ఎంతగానో సహకరిస్తాయి. వృద్ధాప్య లక్షణాలని అడ్డుకుంటాయి.**

- రాగులు చర్మాన్ని బిగుతూ చేయడంతోపాటు ఎండ వల్ల కలిగే హానినీ అడ్డుకుంటాయి. చెంచాడు రాగిపిండికి, కొన్ని పచ్చిపాలు, తేనె కలిపి మెత్తని పేస్టులా చేసి ముఖానికి పట్టించాలి. ఆరాక చల్లటి నీటితో కడిగితే సరి. ఇది చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. ఎండ కారణంగా వచ్చే డార్క్‌స్పాట్స్, మొటిమలను తగ్గించడంలో సాయపడుతుంది. చుండ్రుతో బాధపడేవారికి రాగులతో వేసిన హెర్బల్ హెయిర్‌ప్యాక్ భలేగా ఉపయోగపడుతుంది. నాలుగు చెంచాల రాగిపిండిలో సరిపడా పెరుగు కలిపి కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి అరగంటాగి గాఢత తక్కువ ఉండే షాంపూతో తలస్నానం చేయాలి. జుట్టు బలంగా అవ్వడమే కాకుండా సహజ మెరుపుని సొంతం చేసుకుంటుంది.



- రెండు చెంచాల రాగిపిండి, అంతే పరిమాణంలో ఉసిరిపొడి తీసుకుని బియ్యం కడుగు నీళ్లతో మెత్తని పేస్టులా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మాడు నుంచి చివర్ల వరకు పట్టించాలి. ఆరాక రసాయనాల్లేని షాంపూతో తలస్నానం చేయాలి. వారానికి రెండుసార్లు చేస్తే కురులు రాలవు.
- కప్పు ఉల్లి రసంలో రెండు చెంచాల రాగిపిండి వేసి బాగా కలిపి అరగంట పక్కన పెట్టేయాలి. ఈ మిశ్రమాన్ని మొదళ్ళ నుంచి చివర్ల వరకు పట్టించాలి. నాణ్యమైన షాంపూతో తలస్నానం చేస్తే సరి. వారానికి రెండు సార్లు ఇలా చేస్తే చుండ్రు తగ్గుముఖం పడుతుంది.

# తులసి కల్యాణం

హిందూ పంచాంగం ప్రకారం తులసి వివాహం ప్రతి సంవత్సరం కార్తీక మాసంలోని శుక్ల పక్షం ఏకాదశి తిథి తర్వాత రోజున జరుపుకుంటారు. ఈ రోజున దేశవ్యాప్తంగా తులసి వివాహాన్ని ఘనంగా నిర్వహిస్తారు. దీనితోపాటు వివాహం మొదలైన శుభకార్యాలకు కూడా శుభ ముహూర్తం ప్రారంభమవుతుంది. కార్తీక మాసం అంటేనే ఆధ్యాత్మిక మాసం. పూజ నెల. శివ కేశవులను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. ఇక ఈ నెలలో చేసే తులసి వివాహానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున శ్రీ మహా విష్ణువు. శాలిగ్రామ స్వరూపంతో తులసిని వివాహం చేసుకున్నాడని పురాణాల కథనం. ఆ ఆచారం నేటికీ కొనసాగుతోంది. ఈ రోజున ఎవరైతే తులసి మాత వివాహాన్ని శుభ సమయంలో జరుపుతారో వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలు నెలకొంటాయిని విశ్వాసం. కోరిన కోరికలన్నీ నెరవేరి సంతానం పొందే వరం కూడా లభిస్తుంది. తులసిని శ్రీ మహాలక్ష్మి స్వరూపంగా, శాలిగ్రామాన్ని శ్రీమహావిష్ణువు అవతారంగా భావించి వివాహం నిర్వహిస్తారు. ఈ రోజున తులసి-శాలిగ్రామ వివాహాన్ని ఆచారాల ప్రకారం నిర్వహించడం వల్ల జీవితంలో సానుకూలత ఏర్పడుతుందని నమ్ముతారు. అంతేకాకుండా వివాహానికి సంబంధించిన అడ్డంకులు కూడా తొలగిపోతాయన విశ్వాసం. జీవితంలో ఒక్కసారైన తులసి కళ్యాణం శాస్త్రోక్తంగా చేస్తే కన్యాదానం చేసినంత ఫలితాలు లభిస్తాయని చెబుతారు. ❑



ఆధ్యాత్మికం

# బ్లాక్‌హెడ్స్‌తో బాధపడుతున్నారా?

**వాక్యూమ్ హోల్‌లో** చిక్కిన చర్మం అద్దంలో కనిపించదు కాబట్టి ఈ టెక్నాలజీ బాగా ఉపయోగపడుతుంది. ఈ మెషిన్‌కి ఇంటర్‌చేంజ్ హెడ్స్ లభిస్తాయి. వాటిని డివైస్‌కి అమర్చుకునే చోటే.. మాగ్నిఫికేషన్ డిస్‌ప్లే హై-డోణిరిఫర్: లోన్స్‌తో ఒక కెమెరా ఉంటుంది. దాంతోనే ఫోన్‌లో చర్మం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ విజువల్ ఫేషియర్ బ్లాక్‌హెడ్ వాక్యూమ్ క్లీనర్.. కూలింగ్ అండ్ హీటింగ్ కంప్రెస్ ఫంక్షన్‌తో పని చేస్తుంది. ఇది 40 డిగ్రీల సెల్సియస్ హీటింగ్ ఫంక్షన్‌తో.. బ్లాక్ హెడ్స్ లాగిన తర్వాత.. ఆ రంధ్రాలు పెద్దవి కాకుండా చర్మం కూడుకునేలా చేస్తుంది. దీనిలోని కూలింగ్ ఆప్షన్ చర్మాన్ని చల్లబరుస్తుంది. సాఫ్ట్, నార్మల్, స్ట్రాంగ్ నే ఆప్షన్స్‌తో ఈ మెషిన్ వినియోగించడానికి చాలా సులభంగా ఉంటుంది. మొదట హెడ్స్ మార్చుకుని బ్లాక్ హెడ్స్ తొలగించుకున్నాక. వెనక్కి తిప్పి.. స్టెయిన్‌లెస్ స్టీల్‌తో రూపొందిన మసాజర్‌తో ఆ ప్రదేశంలో మసాజ్ చేసుకోవాలి. దానికే హాట్ అండ్ కూల్ అడ్జస్ట్ చేసుకోవచ్చు. దీనికి ఎప్పటికప్పుడు చార్జింగ్ పెట్టవచ్చు. వైర్‌లెస్ డివైస్‌గా వాడుకోవచ్చు. ❑



# ముచ్చటగా తులసికోట అలంకరణ









కార్తీక మాసంలో తులసిని ఎక్కువగా పూజ చేస్తారు. క్షీరాబ్ధి ద్వాదశి రోజున, పూర్ణమి రోజున తులసికోటకి పూజ చేస్తుంటాం. విశేషమైన ఈ రోజున కోటలో కొలువైన ఉన్న ఆ అమ్మవారిని చీర ఆభరణాలతో అలంకరించి, భక్తి శ్రద్ధలతో పూజించడం సంప్రదాయంగా మారిది. ఇవన్నీ అలా ముచ్చటగా అలంకరించిన తులసికోటలే. ఓ సారి చేసేయండి.









# ఈ అలవాట్లతో ఆనందంగా..

కొంతమంది అమ్మాయిలు తెల్లవారు తుందంటేనే బోరు కొడుతున్నట్లు అనిపిస్తుంది. రోజంతా ఏదో పోగొట్టుకున్నట్లు ఉంటుంది. ఈ ఆలోచన లొస్తున్నాయంటే ఈ కింది అలవాట్లు నేర్చుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

**నవ్వుతూ..** ముఖంపై చిరునవ్వు చెదరకూడదు. నవ్వడంవల్ల మెదడులో డోపమైన్ విడుదలై మరింత సంతోషాన్నిస్తుంది. అలాగని తెచ్చి పెట్టుకున్నట్లుగా కాకుండా మనస్ఫూర్తిగా నవ్వాలి. ఆ భావం మనసును ఉత్సాహపరుస్తుంది. నిద్ర లేవగానే అద్దంలో చూసుకొంటూ.. ఓసారి నవ్వి చూడడి. ఉల్లాసంగా రోజు మొదలవ్వడమే కాదు, ప్రతికూల ఆలోచనలూ.. రావు. నవ్వు ముఖ కండరాలకు వ్యాయామంగా మారి రక్త ప్రసరణ కూడా బాగా జరుగుతుంది. దీంతో మీ ముఖారవిందం మరింత అందాన్ని తెచ్చిపెట్టుకుంటుంది. మరింకెందుకాలస్యం.. ఉదయం లేవగానే కోపం, విసుగులను దూరంగా నెట్టేసి, ఓసారి హాయిగా నవ్వేయండి.

**వ్యాయామం...** ఉదయం శరీరమంతా బద్ధకంగా అనిపించొచ్చు. కండరాలకు కాస్తంత కదలిక వచ్చేలా చిన్నచిన్న వ్యాయామాలు చేస్తే చాలు. శరీరం ఉత్సాహాన్ని తెచ్చుకుంటుంది. లేదంటే రోజంతా ఆ బద్ధకం అలాగేలా ఉంది, ఏ పనీ చేయబుద్ధికాదు. నిరుత్సాహంగానూ అనిపిస్తుంది. వ్యాయామంతో రోజుని ప్రారంభిస్తే ఎంతో ఆరోగ్యం. ఒత్తిడి, ఆందోళన వంటివీ.. దూరమై సంతోషం, ఆత్మవిశ్వాసం దరిచేరతాయి. ఇవన్నీ ముఖంలో ప్రతిఫలించి అందం, ఆరోగ్యం రెండూ సొంతమవుతాయి.

**నిద్ర...** రాత్రి మంచంపైకి చేరడానికి రోజూ నిర్ణీత సమయాన్ని పాటించాలి. 6-7 గంటల సమయాన్ని నిద్ర కేటాయిస్తేనే, తెల్లారే సరికి మెదడు ఉత్సాహంగా ఉంటుంది. రోజంతా చురుకుగా పని చేయగలుగుతుంది. లేదంటే అలసటగా అనిపించి, సమయం దొరికితే చాలు.. చిన్న కునుకు వేద్దామా అనిపిస్తుంటుంది. ఏ పనిపైనా.. ఆసక్తి రాదు.



**కృతజ్ఞతగా..** మనిషిగా జీవించగలిగే అదృష్టం కలుగుతున్నందుకు కృతజ్ఞతగా ఉండాలి. ఎన్నో అనారోగ్యాలు, కష్టాలు, సమస్యలమధ్య బతుకుతున్న వారికన్నా మన పరిస్థితి నయం కదా అనుకోవాలి. అప్పుడే జీవితాన్ని ప్రేమించగలుగుతాం. రోజూ ఎవరికైనా చిన్న సహాయాన్ని చేయాలనే నియమం ఎంతో ఆనందాన్నిస్తుంది. ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉంటూ.. ప్రతి నిమిషాన్నీ సంతోషంతగా మలుకోవడానికి ప్రయత్నిస్తే చాలు అంతా ఆనందమే. ❑

# బంధం బలపడాలంటే..

**గృహిణి దేనికి కోపం వచ్చినా.. దాన్ని భర్తపై చూపిస్తుంది. దీంతో ఇరువురి మధ్య దూరం ఏర్పడుతోంది. తెలిసో తెలియకో ఎదుటివారి మనసు గాయపడటానికి తాము కారణమైతే, తమ మధ్య ఆ బంధాన్ని పునరుద్ధరించుకోవాల్సిన అవసరం కూడా ఆలూమగలదే అంటున్నారు నిపుణులు.**



దంపతుల మధ్య చికాకులు, కోపాలు, అలకలు వంటివి సహజమే. అయితే ప్రతిసారీ అప్పటికప్పుడు క్షమాపణలు అడిగి పరిస్థితిని చక్కదిద్దుకోవడం అలవాటైతే ఇది శాశ్వత పరిష్కారం కాదు. నాలుగైదుసార్లు ఇలా సారీ చెప్పినా.. అయిదోసారి భాగస్వామికి నమ్మకం కలగకపోవచ్చు. మంచి అభిప్రాయం దూరమయ్యే ప్రమాదం ఉంది. ప్రదిసారీ ఎందుకిలా జరుగుతోంది. దీనికి కారణమేంటి అని ఆలోచించి, అలా మరోసారి జరగకుండా జాగ్రత్తపడటానికి ప్రయత్నిస్తే శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. ఇరువురూ కాసేపు కూర్చుని ఎందుకిలా చిన్నచిన్న విషయాలకు గొడవపడాల్సిన అవసరమేంటి అని మృదువుగా చర్చించుకోవాలి. దానివల్ల కలిగే చికుతో ఎంతో కొంత సంతోషం దూరమవుతుందనే నిజాన్ని ఇరువురూ గుర్తించగలిగితే చాలు. ఒకరిపై మరొకరు అనవసరపు కోపాన్ని ప్రదర్శించాల్సిన సందర్భం రాదు.

**మాట్లాడితే...** కారణమేదైనా అవతలివారిపై మనసులోని కోపాన్ని ప్రదర్శించడం కాన్న, వెంటనే దానిగురించి మాట్లాడితే చాలు. కొందరు చిన్న చిన్న విషయాలకే రోజులతరబడి మాట్లాడకుండా భాగస్వామిని బాధిస్తుంటారు. సమస్య ఏంటో అవతలివారికి చెబితేనే పరిష్కారం దొరుకుతుంది. ఇరువురూ మనసువిప్పి మాట్లాడుకుంటే అసలు జరిగిందేంటో తెలుస్తుంది. ఊహలకు తావు లేకుండా నిజాన్ని గుర్తించొచ్చు. అప్పుడు కోపం దూదిపింజలా ఎగిరి పోతుంది. లేదంటే ఎన్ని రోజులైనా ఇరువురి మధ్య నిశ్శబ్దం ఏర్పడి ఇంటి వాతావరణంపై ప్రభావం చూపుతుంది.

**నమ్మకం...** ప్రతి అంశంలో అవతలివారికి భాగస్వామిపై కోపం రావడానికి కారణం సరైన నమ్మకం లేకపోవడం కూడా కావొచ్చు. భార్యాభర్తలు ఎదుటివారికి తమపై నమ్మకాన్ని కలిగించడమే కాదు, పూర్తిగా ప్రేమించడం మొదలుపెడితే చాలు. ఇరువురి నడుమ బంధం ఎప్పటికీ బలంగా ఉంటుంది. ఒకరికొకరు ఎక్కువ సమయాన్ని కేటాయించడం, కలిసి సంతోషంగా ఆ రోజు విశేషాలను చెప్పుకోవడం, ఇరువురూ ఎదుటివారిపై బాధ్యతవహించడం, వారి బాధ్యతలను పంచుకోవడం వంటివన్నీ కోపతాపాలను దరికి రానివ్వవు. ఆ సంసారం సంతోషంగా సాగుతుంది. ❑

# చైనాలో తలెత్తిన మరో మహమ్మారి



## మళ్లీ కరోనా తరహా విలయం?

**బీజింగ్, నవంబరు 23:** చైనా పుట్టిన మరో వ్యాధి ప్రపంచాన్ని భయాందోళనలకు గురి చేస్తోంది. ఇప్పుఇడిప్పుడే చైనాలో పుట్టిన కరోనా మిగిల్చిన విషాదం నుంచి ప్రపంచ దేశాలు కోలుకుంటు న్నాయి. ఇంతలోనే అక్కడి నుంచి మరో వ్యాధి పుట్టుకురావడం ప్రపంచాన్ని కలవరానికి గురి చేస్తోంది. చైనాలోనిపాఠశాల్లో అంతుచిక్కని న్యుమోనియా వ్యాధి విజృంభిస్తోంది. ఈ ప్రధానంగా చిన్నారులపై ప్రభావం చూపిస్తుండడం కలవర పరుస్తోంది. దీని కారణంగా పిల్లల్లో శ్వాసకోశ సంబంధిత సమస్యలు, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్, జ్వరం వంటివి వ్యాపిస్తున్నాయి. దీంతో బీజింగ్, లియోనింగ్ నగరాల్లోని ఆస్పత్రులు బాధిత చిన్నారులతో కిక్కిరిసిపోతున్నాయి. దీంతో ఈ అంటు వ్యాది ప్రజలకుండా చైనాలోని స్కూళ్లకు తాత్కాలిక సెలవులు ప్రకటించారు. టీచర్లలో కూడా ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తుండడం మరింత ఆందోళనకు గురిచేస్తోంది. చైనాలో కనోనా నియంత్రణ కోసం విధించిన ఆంక్షలు ఎత్తివేయడంతో ఇన్‌ఫ్లూయెంజా, మైకో ప్లాస్మా, న్యూమోనియా, శ్వాసకోశ సిన్సిటయల్ వైరస్ వంటి అంటువ్యాధులు ప్రబలుతున్నాయని, ఈ వ్యాధికారక వ్యాప్తికి చైనా అధికారుల నిర్లక్ష్యమే కారణమని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది.

ఈ క్రమంలో దేశంలోని ఉత్తరాన వ్యాపిస్తున్న శ్వాసకోశ అనారోగ్యాలకు సంబంధించిన మరింత సమాచారం ఇవ్వాలని చైనాను ప్రపంచ ఆరోగ్య సంస్థ కోరింది. సంక్రమణ ప్రమాదాన్ని తగ్గించ డానికి చైనీయులు చర్యలు తీసుకోవాలని సూచించింది.. డబ్ల్యుహెచ్ఒ ప్రకారం గత మూడేళ్లలో ఇదే కాలంలో ఉత్తర చైనాలో ఇన్‌ఫ్లుయెంజా అనారోగ్యం పెరుగుతోంది. 'పిల్లలలో శ్వాసకోశ వ్యాధుల పెరుగుదల, న్యుమోనియా సమూహాలను నివేదించడంపై వివరణాత్మక సమాచారం ఇవ్వాలని డబ్ల్యుహెచ్ఒ చైనాకు అధికారిక అభ్యర్థన చేసింది.' అని ఐక్యరాజ్యసమితి ఆరోగ్య సంస్థ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఇన్‌ఫ్లుయెంజా, సార్స్ కోవ్-2 (కోవిడ్-19కు దారితీసే వైరస్), శిశువులను ప్రభావితం చేసే ఆర్ఎస్‌వి, మైకోప్లాస్మా న్యుమోనియాతో సహా తెలిసిన వ్యాధికారక వ్యాప్తిలో ఇటీవలి పోకడలపై కూడా డబ్ల్యుహెచ్ఒ అదనపు సమాచారాన్ని కోరింది. ఈలోగా టీకాలు వేసుకోవడం, అనారోగ్య వ్యక్తుల నుంచి దూరంగా ఉండడం, మాస్కులు ధరించడం వంటి నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలను కోరింది.

చైనాలో వ్యాపిస్తున్న ఈ న్యూమోనియా వ్యాధి గురించి ప్రోమెడ్ బయటపెట్టింది. ప్రోమెడ్ అనేది ప్రపంచ దేశాల్లో మనుషులు, జంతువుల్లో వ్యాపించే వ్యాధుల గురించి ట్రాక్ చేసే సర్వైవలెన్స్ ప్లాట్‌ఫాం. ఈ ప్రోమెడే చైనాలోని న్యుమోనియా వ్యాప్తి గురించి బయటి ప్రపంచానికి చెప్పింది. 2019లో చైనాలో పుట్టిన కరోనా గురించి ఈ ప్రోమెడ్ సంస్థనే మొదట బయటపెట్టింది. అయితే చైనాలో ప్రస్తుత న్యుమోనియా వ్యాధి ఎప్పుడు మొదలైందనే విషయం స్పష్టంగా తెలియదని ప్రోమెడ్ తెలిపింది.

అయితే ఈ న్యూమోనియా కూడా మరో కరోనా మహమ్మారి మాదిరిగా మారు తుందా? లేదా అనేది కూడా ఇప్పుడే చెప్పలేమని వివరించింది. అయితే దీని కారణంగా మరోసారి కరోనా తరహా విలయం తప్పదేమోననే భయం కూడా పలువురిలో ఉంది.



## మహువా వివాదంలో
# మౌనం వీడిన మమతా బెనర్జీ!

**కోల్‌కతా, నవంబరు 23:** సొమ్ములు తీసుకుని లోక్‌సభలో ప్రశ్నలు లేవనెత్తారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న తృణమూల్ కాంగ్రెస్‌ఎంపి మహువా మొయిత్రా వివాదంపై పార్టీ అధినేత్రి, బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ఎట్టకేలకు మౌనం వీడారు. లోక్‌సభ నుంచి మహువాను బహిష్కరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కానీ, లోక్‌సభ ఎన్నికల ముందు ఇవి ఆమెకు సహాయపడతాయన్నారు. కోల్‌కతాలోని నేతాజీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న దీదీ మహువా వ్యవహారంపై తొలిసారి స్పందించారు. విపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుంటున్న కేంద్ర సంస్థలు 2024 ఎన్నికల తర్వాత బిజెపితోనే వెళతాయి. కేంద్రంలో ప్రస్తుత ప్రభుత్వం ఉండేది మరో మూడు నెలలే. వివిధ కేసుల్లో మా పార్టీ నేతలను అరెస్టు చేస్తున్నారు. ఎంపి మహువా మొయిత్రాను బహిష్కరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ, లోక్‌సభ ఎన్నికలకు ముందు ఇదే ఆమెకు సాయం చేస్తుంది అని మమతా బెనర్జీ పేర్కొన్నారు. వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ కోల్‌కతా లేదా ముంబయిలో జరిగితే భారత్ విజయం సాధించి ఉండేదని మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. భారత ఆటగాళ్లను చూసి గర్వపడుతున్నామని అన్నారు. దేశం మొత్తాన్ని కాషాయీకరణ చేయాలని బిజెపి ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. ఆటగాళ్ల జెర్సీలు మొదలు, కొన్ని రైళ్లను ఆ రంగులోనే రూపొందిస్తున్నారని విమర్శించారు. ఇదిలా ఉంటే డబ్బులు తీసుకుని లోక్‌సభలో ప్రశ్నలు అడిగారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపి మహువా మొయిత్రాను లోక్‌సభ నుంచి బహిష్కరించాలని లోక్‌సభ నైతిక విలువల కమిటీ సిఫార్సు చేసినట్లు వార్తలువచ్చాయి. ఈ వ్యవహారంపై తొలినుంచి మౌనంగా ఉంటోన్న తృణమూల్ కాంగ్రెస్ కొన్ని రోజుల నుంచి ఆమెకు మద్దతుగా మాట్లాడటం మొదలుపెట్టింది. ఇటీవలే మహువాకు పార్టీలో కొత్త బాధ్యతలు అప్పగించిన టిఎంసి ఓ జిల్లాకు పార్టీ అధ్యక్షురాలిగా నియమించింది.



## హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం
# ప్రాంతీయ సంక్షోభంగా మార్చొద్దు
### జి-20 దేశాలకు ప్రధాని మోడీ పిలుపు

**న్యూఢిల్లీ, నవంబరు 23:** ఇజ్రాయెల్-హమాస్ పోరు ప్రాంతీయ సంక్షోభంగా రూపుదాల్చకుండా అడ్డుకోవాలని ప్రధాని మోడీ జి-20 దేశాలకు పిలుపునిచ్చారు. బుధవారం జి-20 శిఖరాగ్ర సదస్సు వర్చువల్ భేటీ సందర్భంగా జి-20 దేశాధినేతలను ఉద్దేశిస్తూ ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగించారు. 'ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించేది లేదు. ఉగ్రవాదం కారణంగా ప్రపంచంలో ఎక్కడ పౌరులు మరణించినా తీవ్రంగా ఖండించాల్సిందే. బందీలను వదిలేస్తామంటూ హమాస్ ఉగ్రవాదులు ప్రకటించడం నిజంగా స్వాగతించాల్సిన విషయం. గాజాలో నిరంతర మానవతా సాయం అందించడం తప్పనిసరి. ఇజ్రాయెల్-హమాస్‌యుద్ధం ప్రాంతీయ సంక్షోభంగా పరిణామం చెందకుండా చూడాల్సిన బాధ్యత మనందరిది. పశ్చిమాసియాలో శాంతి, సుస్థిరత నెలకొనాలి' అని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. 'ఇటీవలి కాలంలో కృత్రిమ మేధ (ఎఐ) దుర్వినియోగం ఆందోళనకరం. ఈ విషయంలో భారత వైఖరి సుస్పష్టం. ఎఐ రంగం అంతర్జాతీయ క్రమబద్ధీకరణకు ప్రపంచ దేశాలతో కలిసి పని చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంది' అని మోడీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ యుద్ధంలో మాదిరిగా గాజాస్ట్రిప్‌లో అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోవడం తనను షాక్‌కు గురిచేసిందని భేటీ సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వ్యాఖ్యానించారు.

# ప్రపంచ వ్యాప్తంగా హమాస్ వేట
## రంగంలోకి మొస్సాద్: నెతన్యాహు



**జెరూసలెం,నవంబరు 23 :** హమాస్ మూలాలను లక్ష్యంగా చేసుకొని గాజాపై విరుచుకు పడుతున్న ఇజ్రాయెల్ తన వేట విస్తరించినుంది. విదేశాల్లో ఉంటున్న హమాస్ అగ్రనేతలను గుర్తించి వారిపై చర్యలు తీసుకునే బాధ్యతను ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్‌కు అప్పగించినట్లు ప్రధాని నేతన్యాహు ప్రకటించారు. హమాస్ దళాల ఏరివేత లక్ష్యంగా పెట్టుకున్న ఇజ్రాయెల్ ప్రభుత్వం తన ఆపరేషన్‌ను విస్తరిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హమాస్ అగ్రనేతలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని ఇజ్రాయెల్ నిర్ణయించింది. ఇందు కోసం నిఘా సంస్థ 'మొస్సాద్'ను రంగంలోకి దించింది. ఓ మీడియా సమావేశంలో పాల్గొన్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నేతన్యాహు స్పష్టం చేశారు. ప్రధానంగా గల్ఫ్ దేశాలైన ఖతార్, లెబనాన్‌లోని హమాస్ ఉగ్రనేతలు ఉంటున్నారని కథనాలు పేర్కొన్నాయి. ఇదిలా ఉండగా.. బందీల విడుదలపై ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం .. 50 మంది బందీలను హమాస్ విడుదల చేయాల్సి ఉంది. దీనికి ప్రతిగా ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న పాలస్తీనాకు చెందిన 150 మంది ఖైదీలను విడిచిపెట్టడంతోపాటు గాజాకు మానవతా సాయం చేసేందుకు అంగీకరించింది. అయితే, ఈ ఒప్పందం అమలు కాస్త అలస్యం కానుంది. శుక్రవారం వరకు కాల్పులు జరుపుతామని ఇజ్రాయెల్ ప్రభుత్వం తెలిపింది. కాగా.. ఒప్పందం కుదుర్చుకున్న అనంతరం.. హమాస్ అగ్రనేతలపై చర్యలకు 'మొస్సాద్'కు ఆదేశించినట్లు ప్రధాని తెలిపారు.

**అల్‌షిఫా ఆసుపత్రి కింద టన్నెల్**

ఇజ్రాయెల్, హమాస్ భీకర పోరులో గాజాలోని అతి పెద్ద ఆసుపత్రి అల్‌షిఫా కీలక కేంద్రంగా ఉంది. ఆ ఆసుపత్రిపై పట్టు సాధించిన ఇజ్రాయెల్ దళాలు దానికింద ఉన్న టన్నెల్ దృశ్యాలను వెలుగులోకి తీసుకువచ్చాయి. దీనిని హమాస్ మిలిటెంట్లు మిలిటరీ కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారని వెల్లడించింది. ఈ మేరకు గురువారం ఇజ్రాయెల్ సైన్యం ట్విటర్‌లో టన్నెల్ దృశ్యాలను షేర్ చేసింది. పైభాగంలో అల్‌షిఫా ఆసుపత్రి కింద హమాస్ కాంప్లెక్స్ హమాస్ మిలిటెంట్లు ఆసుపత్రుల కింద నక్కుతున్నారు. ఈ వాదనకు తిరుగులేని సాక్ష్యాలు ఈ దృశ్యాలు. హమాస్ ఆసుపత్రుల నుంచి యుద్ధం చేస్తోంది. ఈ గ్రూప్ చర్యలను ప్రపంచం ఖండిస్తుందా? అని సైన్యం ప్రశ్నించింది. సైన్యం ఈ టన్నెల్ వద్దకు కొందరు పాత్రికేయుల్ని కూడా తీసుకెళ్లింది. ఇది నగరం నుంచి ఆసుపత్రి వరకు ఉన్న అతి పొడవైన టన్నెల్ ఆసుపత్రిని మానవ కవచంగా వాడుకుని మిలిటెంట్లు అక్కడ సుదీర్ఘకాలం ఉండగలరు అని తెలిపింది. టన్నెల్‌లో వాష్‌రూం, కిచెన్, ఎసి మీటింగ్ రూం కూడా ఉన్నట్లు ఆ దృశ్యాలను బట్టి తెలుస్తోంది. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేసిన విషయం తెలిసిందే. వందలమంది ప్రాణాలు బలితీసుకొని 240 మందిని అపహరించి గాజాలో బందీలుగా చేసుకుంది. అనంతరం ఇజ్రాయెల్, హామాస్ మధ్య జరుగుతోన్న పోరులో ఇప్పటివరకు 13వేల మందికిపైగా స్థానిక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.

ఈ క్రమంలోనే నాలుగు రోజులపాటు యుద్ధానికి విరామమిచ్చేలా ఇజ్రాయెల్ ప్రభుత్వానికి, హమాస్‌కు మధ్య ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం బందీలుగా ఉన్న 50 మందిని హమాస్ విడుదల చేస్తుండగా బదులుగా ఇజ్రాయెల్ తమ దేశంలోని జైళ్లలో ఉన్న పాలస్తీనాకు చెందిన 150 మంది ఖైదీలను విడిచిపెట్టడంతో పాటు గాజాకు మానవతా సాయం చేసేందుకు ముందుకొచ్చింది.

# ఉక్రెయిన్‌తో చర్చలకు సిద్ధమే



## జీ 20 భేటీలో పుతిన్ వ్యాఖ్యలు

**మాస్కో,నవంబరు 23 :** ఉక్రెయిన్‌లో సైనిక చర్యను ముగించేందుకు శాంతి చర్చలకు తాము సిద్ధమేనని రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. ఉక్రెయిన్‌లోని పరిస్థితులు విషాదకరమేనన్నారు. యుద్ధ పరిష్కారం కోసం చర్యలను తామెప్పుడూ వ్యతిరేకించలేదని తెలిపారు. భారత్ అధ్యక్షతన జరిగిన జీ20(జి20) దేశాధినేతల వర్చువల్ సదస్సులో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'అవును సైనిక చర్య ఎప్పటికీ విషాదకరమే. దీన్ని ఎలా ఆపాలన్న దానిపై మనం ఖచ్చితంగా ఆలోచనలు చేయాలి. ఉక్రెయిన్‌తో శాంతి చర్యలను రష్యా ఎప్పుడూ తిరస్కరించలేదు' అని ప్రపంచ నేతలతో పుతిన్ అన్నారు. ఈ భేటీలో పుతిన్ దాదాపు 17 నిమిషాలు ప్రసంగించారు. భారత ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన బుధ వారం సాయంత్రం ఈ సదస్సు జరిగింది.

దీనిలో పలువురు జీ20 దేశాధినేతలు పాల్గొనగా.. చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ మాత్రం ఈభేటీకి దూరం గానే ఉన్నారు. ఆయన స్థానంలో చైనా ప్రధాని లి కియాంగ్ హాజరయ్యారు. ఉగ్రవాదం తోపాటు ఇజ్రాయెల్- హమాస్ పోరుతో పశ్చిమాసియాలోనెలకొన్న పరిస్థి తులపై దేశాధినేతలు చర్చించారు. సైనిక చర్య పేరుతో 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన రష్యా.. ఏడాదిన్నరకు పైగా యుద్ధం కొనసాగిస్తూనే ఉంది. అయితే ప్రస్తుతం అక్కడ మళ్లీ శీతాకాలం వచ్చేసింది. దీంతో రష్యా దాడులను ఎదుర్కోవడం కాస్త కష్టంగా ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇటీవల అన్నారు.

# డీప్‌ఫేక్‌లు సృష్టించేవారికి పెనాల్టీ



## కేంద్రం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,నవంబర్ 23 :** డీప్‌ఫేక్ వీడియోల వ్యాప్తి కట్టడి కోసం త్వరలోనే కొత్త నిబంధనలు తీసుకురానున్నట్లు కేంద్రమంత్రి అశ్విన్ వైష్ణవ్ వెల్లడించారు. దేశంలో అలజడి సృష్టిస్తున్న డీప ఫేక్ వీడియో వ్యాప్తి కట్టడికి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో అమల్లోకి రానుంది. ఈ వీడియోలను సృష్టించే వారికి, ఆ వీడియోల వ్యాప్తికి కారణమయ్యే సామజిక మాధ్య మాలకు భారీ జరిమానా విధించే యోచనలో ఉన్నట్లు తెలిపారు. డీప్‌ఫేక్ వీడియోల కట్టడిపై చర్చించేందుకు కేంద్రం గురువారం కీలక సమావేశం నిర్ణయించింది. సామాజిక మాధ్యమ సంస్థలు, నాస్కామ్, కృత్రిమ మేధపై పనిచేసే నిపుణులతో చర్చించింది. ఈ సమవేశం అనంతరం కేంద్ర ఐటీ మంత్రి అశ్విన్ వైష్ణవ్ మీడియాతో మాట్లాడారు. మన ప్రజాస్వామ్యానికి డీప్‌ఫేక్ సరికొత్త ముప్పుగా పరిణమించిందని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని కట్టడి చేసేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక మాధ్యమ సంస్థలతో జరిగిన సమావేశంలో నాలుగు అంశాలపై కీలకంగా చర్చించాం. డీప్‌ఫేక్‌లను గుర్తించడం, వాటి వ్యాప్తిని అరికట్టడం, వాటిని నివేదించడం, అవగాహన కల్పించడం వంటి అంశాలపై చర్చలు జరిపాం. రాబోయే కొన్ని వారాల్లో దీనికి సంబంధించిన కొత్త నిబంధనలను సవరించడమో లేకపోతే కొత్త చట్టం తీసుకురావడమో చేస్తాం అని కేంద్ర మంత్రి వెల్లడించారు.

డిసెంబరు తొలివారంలో దీనిపై మరోసారి చర్చిస్తామన్నారు. ఇటీవల సినీ తారలు, రష్మిక, కాజోల్, కత్రినాకైఫ్,సచిన్ కుమార్తె సారా సహా పలువురు సెలబ్రిటీల డీప్‌ఫేక్ వీడియోలు వైరల్ అయిన విషయం తెలిసిందే. టెక్నాలజీ దుర్వినియోగంపై పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రధాని మోడీ తీవ్రంగా స్పందించి, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని మీడియాను కోరారు. ఈ నేపథ్యంలోనే ఈ చర్యలకు సిద్ధమైంది.

# దేశంలో కరోనా తాజా కేసులు 23

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 23 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,01,629కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,68,136మంది కోలుకోగా 198 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,33,295కుచేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,926కి చేరగా,80,23,350మంది వరకు కోలుకున్నారు.1,48,563 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,598కి చేరింది. అందులో 68,35,468 మంది కోలుకున్నారు.72,043మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,910కి చేరింది.అందులో 40,48,551మంది కోలుకున్నారు.40,359మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితులసంఖ్య 36,10,745కి చేరింది.అందులో 35,72,650 మంది కోలుకున్నారు. 38,081మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45,501మందికి కరోనా సోకింది.21,21,729మంది కోలుకున్నారు. 23,713మంది మరణించారు. పశ్చిమబెంగాల్‌లో కేసుల సంఖ్య 21,26,540కి చేరింది.అందులో 21,04,984మంది కోలుకున్నారు. 21,555మంది మరణించారు.

# కాన్పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం
## నలుగురు దుర్మరణం

**లక్నో, నవంబరు 23:** ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకెళ్లిన కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. కాన్పూర్ దేహత్ జిల్లా ఎసిపి మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. అతి వేగంగా దూసుకొచ్చిన కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. డ్రైవర్, నలుగురు చిన్నారులు తీవ్రగాయాలపాలయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.

## భూ ప్రకంపనలతో మరోసారి
# వణికిన నేపాల్

**కఠ్మాండు, నవంబరు 23:** హిమాలయ దేశం నేపాల్‌లో మరోసారి భూకంపం వచ్చింది. గురువారం తెల్లవారుఝామున మక్వాన్‌పూర్ జిల్లాలో భూమి కంపించింది. దీని తీవ్రత 4.5గా నమో దయిందని నేపాల్ సిస్మోలాజికల్ సెంటర్ తెలిపింది. భూకంప కేంద్రం చిట్లాంగ్‌లో ఉన్నదని వెల్లడించింది. అర్ధరాత్రి వేళ భూమి కంపించడంతో ప్రజలు వణికిపోయారు. ఇళ్ల నుండి రోడ్లపైకి పరుగులు తీశారు. భూకంపం వల్ల జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదని అధికారులు వెల్లడించారు. కాగా, ఈ నెల 3న నేపాల్‌లో 6.4 తీవ్రతతో భారీ భూకంపం వచ్చిన విషయం తెలిసిందే. భూకంపం ధాటికి పెద్ద సంఖ్యలో ఇళ్లు నేలమట్టమయ్యాయి. దీంతో 157 మంది మరణించారు. దీని ప్రభావంతో ఉత్తర భారతదేశంలో భూమి కంపించింది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి.

# 'సుప్రీం'తొలి మహిళా న్యాయమూర్తి కన్నుమూత



**తిరువనంతపురం,నవంబర్ 23 :** సుప్రీం కోర్టు తొలి మహిళా న్యాయమూర్తి జస్టిస్ ఫాతిమా బీవీ గురువారం కేరళలో కన్నుమూశారు. గతంలో తమిళనాడు గవర్నర్‌గా కూడా పని చేశారు. సుప్రీం కోర్టు తొలి మహిళా న్యాయమూర్తి జస్టిస్ ఫాతిమా బీవి (96) కన్నుమూశారు. కేరళలోని కొల్లాం లో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఆమె తుదిశ్వాస విడిచారు. ఆమె మృతి పట్ల ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ సంతాపం తెలియజేశారు. తొలి మహిళా సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ ఫాతిమా బీవి చరిత్ర సృష్టించారని మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. జస్టిస్ ఫాతిమా బీవి. 1927,ఏప్రిల్ 30న కేరళలోని పతనంతిట్టలో జన్మించారు. తండ్రి ప్రోత్సాహంతో ఆమె న్యాయవాద విద్య అభ్యసించారు. 1950లో కేరళ బార్ కౌన్సిల్‌లో పరీక్షలో గోల్డ్ మెడల్ సాధించిఇన తొలిమ హిళగా రికార్డు నెలకొల్పారు. అనంతరం 1974లో జిల్లాలో సెషన్స్ కోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు.1980లో ఇన్‌కమ్‌ట్యాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్‌లో జ్యుడిషియల్ సభ్యురాలిగా నియమితులయ్యారు. 1983 నుంచి 1989వరకు హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు.అనంతరం 1989 అక్టోబర్ 6నుంచి 1992 ఏప్రిల్ 29 వరకు సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. 1997లో అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాల్ శర్మ ఆమెను తమిళనాడు గవర్నర్‌గా నియమించారు.

## కర్ణాటక పేదల ఖాతాలకు
# 68వేల కోట్లు
### - సిద్దరామయ్య

**బెంగళూరు,నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటకలో పేదల సంక్షేమం కోసం అమలుచేస్తున్న 5 గ్యారంటీ పథకాలకు ఇప్పటివరకు 38వేల కోట్లు రూపాయలను వారి ఖాతాల్లో వేశామని ఇది వచ్చే ఏడాది 68వేలకోట్లు పెరగనుందని సిఎం చెప్పారు. ఆయన గురువారం బాగలకోట జిల్లా హునగుందలో జరిగిన కెపిస్ ఫౌండేషన్ ఉచిత కెఎఎస్ ట్రైనింగ్ అకాడమీ ప్రారంభం సభలో మాట్లాడారు. పేద మహిళల సాధికారత కోసం అమలవుతున్న శక్తి,గృహజ్యోతి,గృహలక్ష్మి,అన్నభాగ్య గ్యారంటీ పథకాలకు 38వేల కోట్ల రూపాయలు లబ్ధి పొందారని తెలిపారు.

ఇది వచ్చే ఏడాది 68వేల కోట్లు వెచ్చిస్తామని అన్నారు.పేదలబాగు కోసం గ్యారంటీ పథకాలను తాను ప్రకటించి అమలుచేస్తే రాష్ట్ర ఖజానా దివాలా తీస్తుందని విపక్షాలు చేసిన ఆరో పణలకు బదులిస్తూ ఎక్కడ ప్రభుత్వం దివాలా తీసిందని ప్రశ్నించారు. పేదల బాగు కోసం సర్కారు సొమ్మును బ్యాంకు ఖాతాలకు వేస్తే దివాలా తీసినట్లా అని నిలదీశారు.కాంగ్రెస్ నాయకురాలు వీణా కాశప్పనవరు బాగలకోట జిల్లాలో పేద విద్యార్థులను కర్ణాటక అడ్మినిస్ట్రేషన్ సర్వీసులకు ఉచితంగా ట్రైనింగ్ ఇవ్వటం సంతోషంగా చెప్పారు. ఈసారి 200మందికి ట్రైనింగ్ ఇస్తారు.వచ్చే జనవరి నుంచి 1500మంది పేద విద్యార్థులకు కెఎఎస్ మరియు సబ్ ఇన్‌స్పక్టర్ ట్రైనింగ్ ఇస్తారు.బీహార్‌లో నితీషకుమార్ పేదల కోసం కులగణన జరిపి నివేదిక ప్రకటిస్తే అక్కడి సర్కారు పడిపోయిందా అని ప్రశ్నించారు.

## ఆహారం కోసం స్థానికుడిని కొట్టిన ఉగ్రవాదులు
# ఎన్‌కౌంటర్ చేసిన సైన్యం

**జమ్మూకశ్మీర్,నవంబర్ 23 :** తమ అవసరాలు తీర్చలేని స్థానికులను హింసించిన ఉగ్రవాదులను సైన్యం మట్టుబెట్టింది. ప్రస్తుతం కాల్‌కోట్‌లో జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లో లష్కరే కీలక కమాండర్‌ను మన దళాలు హమర్చాయి. కశ్మీర్‌లోని ఓ గ్రామంలో ఆహారం కోసం కొందరు ఉగ్రవాదులు స్థానికులను దారుణంగా కొట్టారు. ఈ విషయం తెలిసిన సైనికులు భారీ ఆపరేషన్ చేపట్టింది. ఈ క్రమంలో ఐదుగురు సైనిక సిబ్బంది మృతి చెందారు. అయిన లెక్కచేయకుండా ఆపరేషన్ కొనసాగించి ఉగ్ర సంస్థ టాప్ కమాండర్‌ను మన దళాలు మట్టుబెట్టాయి.జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీ జిల్లా కాల్‌కోట్ అడవుల్లో దాదాపు 24 గంటల నుంచి జరుగుతున్న భీకర ఎన్‌కౌంటర్‌లో పురోగతి కనిపించింది. నేడు భద్రతా దలాలు లష్కరే తోయిబా సంస్థకు చెందిన ఒక టాప్ కమాండర్‌ను, ఒక స్నిపర్‌ను హతమార్చాయి. మృతులను పాక్ జాతీయులుగా గుర్తించాయి. కశ్మీర్ ఉగ్రవాదాన్ని మళ్లీ ఎగదోయడమే లక్ష్యంగా అతడు పాక్ నుంచి వచ్చాడు. ఐఈడీలను పేల్చడం, గుహల్లో దాక్కొని ఉగ్రకార్యకలాలపాలు జరపడంలో నిపుణుడిగా అతడి సైన్యం గుర్తించింది. ఈ ఎన్‌కౌంటర్‌పై సైన్యం పీఆర్‌వో మాట్లాడుతూఖారీ అనే ఉగ్రవాది అఫ్గానస్థాన్, పాకిస్థాన్‌లలో శిక్షణపొందాడని పేర్కొన్నారు. అతడు లష్కరే ఉన్నత స్థాయి హోదాలో పనిచేస్తున్నాడని వెల్లడించారు. ఇక మరణించిన రెండో ఉగ్రవాది అత్యున్నత స్థాయి శిక్షణ పొందిన స్నిపర్‌గా పేర్కొన్నారు.ఇటీవల బిజిమహ్ గ్రామంవద్ద ఆహారం ఇవ్వలేదని స్థానిక గుజ్జర్‌ను కొందరు ఉగ్రవాదుల దారుణంగా కొట్టారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్థులు భద్రతా దళాలకు సమాచారం అందించారు. వెంటనే సైన్యం ఇతర దళాలను సమన్వయం చేసుకొంటూ యాంటీ టెర్రర్ ఆపరేషన్ చేపట్టింది.

కాకపోతే పర్వతాల్లో నక్కిన ఉగ్రవాదులకు అక్కడి పరిజ్ఞానం ఉండడంతో మన దళాలపై కాల్పుల జరిపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు కెప్టెన్లతోపాటు మరో ఇద్దరు సైనికులు ప్రాణాలు కొల్పొయారు. ఈ ఘటనలో గాయపడిన మరో సైనికుడు నేడు మరణించాడు. నిన్న రాత్రే అదనపు బలగాలను ఈ ప్రాంతానికి రప్పించి .. ఉగ్రవాదులు నక్కిన ప్రదేశాన్నిపూర్తిగా భద్రతా దళలు చుట్టుముట్టాయి. తొలుత ఇద్దరు ఉగ్రవాదులే ఉన్నట్లే భావించారు. కానీ కాల్పులు జరిగిన తీరును అంచనా వేసిన తర్వాత వారి సంఖ్య ఇంకా ఎక్కువ ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఈ ఉగ్రవాదులు దాదాపు ఏడాది నుంచి రాజౌరో -పూంచ్ ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు సైన్యం అంచనా కొచ్చింది. నవంబర్19 వతేదీన ఇక్కడ ఉగ్రకదలికలపై సమాచరం అందడంతో సైన్యం కూబింగ్ చేపట్టింది. బుధవారం ఎన్‌కౌంటర్ మొదలైంది. దీనిలో9 పారా ఎస్ఎఫ్‌కు చెందిన కెప్టెన్‌శుభం గుప్తా63, రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన కెప్టెన్ ఎంవీ. ప్రంజల్,హవాల్దార్ అబ్దుల్ మాజిద్, మరో ఇద్దరు సైనికులు మరణించారు. మరో మేజర్ ఈ ఎన్‌కౌంటర్‌లో గాయపడ్డారు. గతరెండేళ్లలో రాజౌరీ -పూంచ్ ప్రాంతంలోజరిగిన ఉగ్రదాడుల్లో జరిగిన కనీసం 30మంది సైనిక సిబ్బంది మరణించారు.



# నవ దంపతులు ఆత్మహత్య

## - గంగినేపల్లిలో విషాదం

**అనంతపురం, నవంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం గంగినేపల్లిలో గురువారం విషాధం చోటు చేసుకుంది. యువ దంపతులు ఆత్మహత్య చేసుకోవడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఇరు కుటుంబాల పెద్దలు ఒప్పుకోకపోవడమే కారణమా..? ఇతర కారణాలు వల్లనా అన్నది అంతు పట్టడం లేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. రామగిరి మండలం గంగంపల్లిలో ప్రేమించి పెళ్లి చేసుకున్న రెండు నెలల్లోనే తోటలో నవ దంపతులు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గంగవంపల్లి గ్రామానికి చెందిన దాదాపు (30) అనే యువకుడు జోత్స్న (26) అనే యువతి గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. పెద్దలు ఒప్పుకోక పోవడంతో రెండు నెలల క్రితం ఇంట్లో నుంచి పారిపోయి ప్రేమ వివాహం చేసుకున్నారు. గ్రామ పెద్దల సమక్షంలో ఇరువురి కుటుంబ సభ్యులు ఒప్పించి దాదా ఇంట్లోనే కాపురం ఉంటున్నారు. ఇంతలోనే ఏం జరిగిందో తెలియదు ఇద్దరూ కలిసి తోటకు వెళ్లొస్తామని అక్కడికి వెళ్లి ఒక చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.

# అభివృద్ధి పనులకు, రాజకీయాలకు ముడి పెట్టవద్దు

## ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

### - శానిటేషన్‌పై ఆగ్రహం వ్యక్తంచేసిన చైర్మన్ రాఘవేంద్ర -ఇరువురు శానిటరీ కార్యదర్శులపై సస్పెన్షన్ వేటు

**జగ్గయ్యపేట, నవంబర్ 23, ప్రభాతవార్త :** పురపాలక సంఘం పరిధిలో విశేషంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ప్రజల అవసరాలకు సంబంధించిన పనులు జరిగేప్పుడు రాజకీయాలకు అతీతంగా సహకరించాలేగాని పనులు



ఆపివేయించేందుకు రాజకీయం చేయటం పద్ధతి కాదని ప్రభుత్వవిప్, టిటిడి డైరెక్టర్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం వాడి, వేడిగా జరిగింది. అతిధిగా విచ్చేసిన ఎక్స్-అఫీషియో సభ్యులు ఉదయభాను మాట్లాడుతూ సమిష్టిగా పనిచేసిన్పుడే అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. ఎవరు అడ్డు పడినా అభివృద్ధి పనులు మాత్రం ఆగవన్నారు. పట్టణ ఊరచెర్వును ఆధునీకరిస్తూ సుందర నందన వనంలా తీర్చిదిద్దుతున్నామని, ఇది సహించలేక కోర్టుకు వెళ్ళి పనులు ఆపుచేయటం అనేది సమంజసం కాదన్నారు. ఊరచెర్వులో నీటినిల్వ వెయ్యి ఎకరాలకు సరిపడా ఉన్నదని, ఆయకట్టులో సాగులోవున్నది కేవలం 300ల ఎకరాలు మాత్రమేనని, సాగునీటికి ఇబ్బందులు వస్తాయనే ప్రచారంలో నిజంలేదన్నారు. కమ్యూనిటీ డెవలప్ ఫండ్ ద్వారా చెరువు అభివృద్ధితోపాటు కొహెన్స్ ఫ్యాక్టరీ ద్వారా ప్రభుత్వవైద్యశాలలోని డయాలసిస్ కేంద్రాన్ని అప్‌గ్రేడ్ చేయించేందుకు అదనపు నిధులను కోరామన్నారు. అభివృద్ధికి ప్రతిపక్షాలు సహ కరించాల్సిన అవసరం ఉందన్నారు. కాగా మున్సిపల్ కౌన్సిల్ ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తొలుత ఉదయభాను, చైర్మన్ రాఘవేంద్ర కేక్‌కట్‌చేసి సభ్యులకు పంచిపెట్టారు. అధికారంలోవున్నప్పటికీ వార్డులో సమస్యలను సిబ్బంది చేత పరిష్కరించుకోవటంలో విఫలం అవుతున్నామని, అధికారులు, సిబ్బంది కూడా కౌన్సిలర్లను ఖాతరు చేయటంలేదని, సమస్యలు పరిష్కారం కావటంలేదని వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్ పందుల రోశయ్య విచారం వ్యక్తంచేశారు. కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవస్థలోని లోపాలను సవరించుకోకుంటే అధికారంలో వున్నా ఏకున్నా ఒక్కటేనన్నారు. మంచినీరు, దోమల నివారణ, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, యగ్రకాల్వ ప్రక్షాళన పనులపై నిర్లక్ష్యం జరుగుతోందని ఆవేదన చెందారు. దీంతో చైర్మన్ రాఘవేంద్ర స్పందిస్తూ పట్టణంలోని ఏ వార్డులో శానిటేషన్ బాగుందో ఒక్కటి చెప్పగలరా అని ప్రశ్నించారు. ఎవరూ స్పందించకపోవటంతో కమిషనర్ మల్లేశ్వరరావును ఉద్దేశించి ఇది పరిస్థితి అని పెదవి విరిచారు. వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్ మాట్లాడుతూ మూడు ట్రాక్టర్లు ప్లాట్‌ఫామ్స్ చిల్లులు పడి దారిపొడవునా చెత్త పారవేస్తున్నాయని, వాటిని ఎందుకు మరమ్మతు చేయటంలేదని ప్రశ్నించారు. అలాగే సచివాలయాల్లో 15 మంది శానిటేషన్ సిబ్బంది ఉన్నారు, వారు ఏవిధంగా విధులు నిర్వర్తిస్తున్నారని నిగ్గదీశారు. మరో వైస్‌చైర్మన్ హఫీజున్నీసా ఫిరోజ్ మాట్లాడుతూ ఊరకుక్కలను పడుగున్నారా లేదా, కుక్కల సమస్యతో తీవ్రంగా ఉందన్నారు.



# రాష్ట్రం బాగుండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

## టిడిపి కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, నవంబర్ 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కు పూర్వవైభవం రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, ఇప్పటికే కుప్పకూలిన వ్యవస్థలు మరింతగా ధ్వంసం కాకుండా కాపాడుకోడాన్కి చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపే పట్టణంలోని 18వ వార్డు మార్కండేశ్వరస్వామి దేవాలయ వీధిలో గురువారం జరిగిన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న రాజగోపాల్ ఇంటింటికి తిరిగి జగన్మోహనరెడ్డి ప్రజావ్యతిరేక విధానాల గురించి, చంద్రబాబు పరిపాలనాదక్షత గురించి అవగాహన కలిగిస్తూ ముందుకు సాగిపోయారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ అసమర్ధత కారణంగా ఐటి కంపెనీలు అన్నీ వెళ్ళిపోయాయని, ఆంధ్రా ప్రాంత ఐటి నిపుణులు అందరూ హైదరాబాద్, బెంగ్లూర్ వంటి నగరాలకు వెళ్ళి ఉద్యోగాలుచేసే పరిస్థితి వచ్చిందన్నారు. 2024లో తిరిగి టిడిపి అధికారంలోకి తీసుకురావటం ద్వారా మాత్రమే చంద్రబాబు మన రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురాగలరన్నారు. నారా లోకేష్ ఈరాష్ట్ర యువతకు ఉజ్వల భవిష్యత్‌ను కల్పించగలరని ధీమా వ్యక్తంచేశారు. కాగా కార్యక్రమంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, సంగెపు బుజ్జిబాబు, ఇరి నరసింహారావు, గొట్టే నాగరాజు, గోంగూర నాగేశ్వరరావు, మారేపల్లి శౌరి, పున్నా ఉపేంద్ర, రచ్చ శ్రీనివాసరావు, పంతంగి రవి, పొట్టాబత్తిన గురునాధం, షేక్ షరీఫ్, చిలకా యలమందయ్య, షేక్ ఖాసిం, మొగిలి శ్రీనివాసరావు, ఎల్లోజి, సర్వేపల్లి శ్రీను, చెరుపల్లి నాగరాజు, ఒర్సు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# విశాఖ నుంచి వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 23 ప్రభాతవార్త** రైల్వే మంత్రిత్వ శాఖ ప్రఖ్యాత వాణిజ్య, వ్యాపార, పర్యాటక పట్టణాలైన విశాఖపట్నం, సికింద్రాబాద్, తిరుపతి, బెంగుళూరులకు ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 08579 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 06 నుంచి జనవరి 31వరకు ప్రతి బుధవారం సాయంత్రం 7:00 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08580 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్07 నుంచి ఫిబ్రవరి 01 వరకు ప్రతి గురువారం సాయంత్రం 7:40 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 9:15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. విశాఖపట్నం నుంచి తిరుపతి వేళ్లే నెంబర్ 08583 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ డిసెంబర్ 04 నుంచి జనవరి 09 వరకు ప్రతి సోమవారం సాయంత్రం 07:00 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:15 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08584 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ డిసెంబర్ 05 నుంచి జనవరి 30 వరకు ప్రతి మంగళవారం రాత్రి 9:55 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 10:15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలు మార్గంలో దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లి గూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. విశాఖపట్నం నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 08543 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 03 నుంచి జనవరి 28 వరకు ప్రతి ఆదివారం మధ్యాహ్నం 3:55 గంటలకు విశాఖపట్నం నుంచి బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 12:30 వరకు బెంగుళూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగుళూరు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08544 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ డిసెంబర్ 04 ను ంచి జనవరి 29 వరకు బెంగుళూరు నుంచి ప్రతి సోమవారం మధ్యాహ్నం 3:50 గంటలకు బెంగుళూరు నుంచి బయల్దేరి మ రుసటి రోజు మధ్యాహ్నం 1:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయ వాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట్, కుప్పం, బంగారు పేట, క్రిష్ణరాజపురం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# ఇంద్రకీలాద్రిలో భవానీ భక్తుల సందడి

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 23, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ భవానీ మండల దీక్షలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. ఇంద్రకీలాద్రి కుంకుమద్దినట్లుగా ఎర్రని వస్త్రధారణ భవానీ భక్తులతో నిండిపోయింది. ఉదయం ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, ప్రధానార్చకులు మరియు వైదిక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ఈవో కెఎస్ రామారావుచే ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించి, అమ్మవారి ఉత్సవ మూర్తిని పల్లకిలో 6వ అంతస్థులోని భవానీ దీక్షా మండపములో కొలువు దీర్చి, గణపతి పూజ, పుణ్యాహవాచనము, మండపారాధన, కలశస్థాపన చేసి అమ్మవారిని ఆవాహన చేయడం జరిగింది. అనంతరం దీక్షా పీఠంలో ఆలయ ఉప ప్రధానార్చకులు వై.నాగరాజు శాస్త్రి గురు భవానీ దీక్ష చేపట్టి భవానీదారులకు మాలధారణ చేసి మండల దీక్షాకార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ ధారణ కార్తీక శుద్ధ పౌర్ణమి 27వరకు కొనసాగనుంది.

అదే విధంగా అర్ధమండల దీక్షలు మార్గశిర శుద్ధ విదియ డిసెంబర్ 13 నుండి ప్రారంభమై 2024 జనవరి 3 నుండి మార్గశిర శుద్ధ షష్టి, 7వరకు శత చండీయాగం, గిరి ప్రదక్షిణలు దీక్షావిరమణలు కొనసాగుతాయి. డిసెంబర్ 26న మార్గశిర పూర్ణిమలో కలశ జ్యోతి ఉత్సవం సాయంత్రం 6.30గంటలకు శ్రీ శృంగేరి శారదా పీఠం పరిపాలిత శ్రీ శివరామకృష్ణ క్షేత్రం (రామకోటి) నుండి ప్రారంభమై కలశ జ్యోతులు దుర్గమ్మవారిని చేరుకుంటాయని, 2024 జనవరి 7న ఉదయం 10 గంటలకు భవానీ దీక్షలు పూర్ణాహుతితో సమాప్తమవుతాయని జనవరి 3 నుండి 7 వరకు ఆలయంలో ప్రత్యక్ష మరియు పరోక్ష ఆర్జిత సేవలు నిలుపుదల చేయబడతాయని ఆలయ ఈవో కెఎస్ రామారావు తెలిపారు.



**- మృత్తికా సహస్ర లింగార్చన :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల సన్నిధిలో ఇంద్రకీలాద్రిపై అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్చన నిర్వహించారు. నమక చమకం, రుద్రం, అంగన్యాస కరన్యాసములతో ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116లు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవలో దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు.

**- ఆలయంలో ప్రముఖులు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థమై రాష్ట్ర కార్మిక మరియు ఉపాధి శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, ఎండోమెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ కరికాల్ వలవెన్, ఎండోమెంట్ కమీషనర్ ఎస్ సత్యనారాయణ'లు రాగా వారిని ఆలయ ఈవో ఆలయ మర్యాదలతో స్వాగతించి, దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా, ప్రసాదము, అమ్మవారి చిత్రపటము అందచేశారు. అలాగే ఆలయంలో నిత్యము నిర్వహించే అన్నదాన పథకమునకు రూ.1లక్ష విరాళమును అందచేసిన హైదరాబాద్, దిల్‌షుక్‌నగర్, శ్రీకృష్ణనగర్‌కు చెందిన ఎండి కుమారి బంధువుల ద్వారా అందచేశారు. వారిని కూడా శ్రీ స్వామిఅమ్మవార్ల దర్శనానంతరం, వేదపండితులు ఆశీర్వచనం చేయగా ప్రసాదము, అమ్మవారి చిత్రపటము అందచేశారు.

# హుజూర్‌నగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరాలి

**హుజుర్‌నగర్(గరిడేపల్లి) నవంబరు 23, ప్రభాతవార్త:** హుజుర్‌నగర్ గడ్డపై గులాబి జెండాను ఎగురవేయాలని శానంపూడి సైదిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి శాఖా మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు పిలుపునిచ్చారు. హుజుర్‌నగర్ లో గురువారం నిర్వహించిన రోడ్‌షోలు ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఆడ కెసిఆర్ ముఖ్యమంత్రి కావటం తథ్యం ఈడ ఎస్ఎస్ఆర్( శానంపూడిసైదిరెడ్డి) ఎమ్మెల్యే కావటం తథ్యం అని ఆయన పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల కాలం పనిచేసిన ఎమ్మెల్యే శానంపూడి రెండు సంవత్సరాలు కరోనా సమయాన్ని కాటేసిందని ,కేవలం రెండు సంవత్సరాల కాలంలో 4వేల కోట్ల అభివృద్ధి పనులు చేశారని వాటిలో కొన్ని పూర్తికాగా మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. రెండు సంవత్సరాల కాలంలోనే ఇంత అభివృద్ధి చేసిన శానంపూడి సైదిరెడ్డిని పూర్తిస్థాయి కాలంలో ఎమ్మెల్యే గా గెలిపిస్తే ఎంత అభివృద్ధి జరుగుతుందో ప్రజలు ఆలోచించాలని కోరారు.రెండు సార్లు ఎమ్మెల్యే గెలిచి ఒకసారి మంత్రిగా పనిచేసిన ఉత్తమ్ పది సంవత్సరాలలో చేయలేని అభివృద్ధిని కేవలం రెండు సంవత్సరాలలో చేశారని తెలిపారు. ఉత్తమ్ గతమని... భవిష్యత్ కావాలంటే సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు. గడ్డం పెంచినంత మాత్రాన గబ్బర్‌సింగ్‌లు అవుతారా అని ఆయన ఎద్దేవా చేశారు. సైదిరెడ్డి యువకుడని ప్రతి విషయంలో దూసుకెళ్తున్న వ్యక్తి అని అలాంటి వ్యక్తి సైదిరెడ్డికావాలా.....అవుట్‌డేటేడ్ వ్యక్తి అయిన ఉత్తమ్ కావాలో ఆలోచించాలని కోరారు. రాజస్థాన్ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో ఒక కుటుంబానికి ఒకే టికెట్ అని తీర్మానించిన కాంగ్రెస్ పార్టీ ఇక్కడ మాత్రం కుటుంబానికి రెండు మూడు టికెట్లు ఇచ్చి వారు పెట్టుకున్న నిబంధనలనే కాలరాసిన ఘనత కాంగ్రెస్‌పార్టీకే చెందుతుందన్నారు. పట్టణాలను మున్సిపాలిటీలుగా, తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. కరెంటు కావాలో కాంగ్రెస్ కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. ఆరు గ్యారెంటలని కాంగ్రెస్‌పార్టీ బిల్డప్ ఇస్తుందని, సొంతపార్టీ ఇచ్చిన డిక్లరేషన్‌ను తుంగలోతొక్కిన కాంగ్రెస్‌పార్టీ మాటలు నమ్మవద్దన్నారు. అభివృద్ధి సైదిరెడ్డి రూపంలో మీముందున్నాడని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కెసిఆర్ ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి అనే రెండు కళ్లులాగా పాలన అందించిందన్నారు. వర్షం వచ్చినా......కెటిఆర్ హుజుర్‌నగర్ చేరే సమయానికి వర్షం వచ్చింది. అయినా పెద్ద ఎత్తున వచ్చిన జనం వర్షంలోనే కెటిఆర్ రాక కోసం ఎదురు చూశారు. కెటిఆర్ కూడా వర్షంలోనే తన ప్రసంగాన్ని కొనసాగించారు. వచ్చిన జనాన్ని చూస్తే ఇది ఎన్నికల ర్యాలీ కాదని, విజయోత్సవ ర్యాలిగా ఉందన్నారు. 24 గంటలు కరెంటు, రైతుబంధు ఇచ్చిన కెసిఆర్ ఈసారి గెలిపిస్తే తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలందరికి నెలకు 3వేల రూపాయలు అందించటం జరుగుతుందని, వృద్దులకు పించను 5వేలకు పెంచుతునా ్నమని, గ్యాస్ సిలిండర్‌ను 4వందలకే ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, కాసోజు శంకరమ్మ, గట్టు శ్రీకాంత్‌రెడ్డి,జిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 2022-23లో బిఆర్ఎస్‌కు రూ.683 కోట్ల విరాళాలు

## కేంద్ర ఎన్నికల సంఘానికి వివరాల అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 23:** బిఆర్ఎస్‌కు అందిన విరాళాల వివరాలను ఆ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించింది. 2022-23 ఏడాదిలో బిఆర్ఎస్‌కు మొత్తం 683 కోట్ల విరాళాలు అందాయి. ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా రూ. 529 కోట్లు,ఎలక్టోరల్ ట్రస్ట్ ఫండ్ ద్వారా రూ.90 కోట్ల విరాళాలు అందాయని పేర్కొన్నారు. మంత్రి గంగుల కమలాకర్ రూ.10కోట్లు, మంత్రి మల్లారెడ్డి రూ.4కోట్లు, గాయత్రీ గ్రానైట్స్ రూ.10కోట్లు, హన్స్ పవర్ కంపెనీ రూ.10 కోట్లు, రాజపుష్ప ప్రాపర్టీస్ రూ.10 కోట్లు అందించినట్లు బిఆర్ఎస్ వివరాలు తెలిపింది.

# టి 20 తొలి మ్యాచ్‌లో భారత్ ఘన విజయం

## 2 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాను చిత్తు చేసిన సూర్య సేన

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త** 208 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్‌కు ఆటగాళ్లు ఒకింత తడబడినా, తదుపరి తేరుకుని ఆసిస్ తమ ముందుంచిన భారీ లక్ష్యాన్ని అవలీలగా ఛేదించింది. 2 వికెట్లు తేడాతో 20 ఓవర్లు, 214 పరుగులు చేసిన సూర్యకుమార్ సేన ఆస్ట్రేలియాపై ఘన విజయం సాధించారు. దీంతో ఐదు టీ 20 సిరీస్‌లో 1-0తో భారత్ ఆధిక్యంలో నిలిచింది. కొండంత లక్ష్య ఛేదనలో భారత్ బౌలర్లు ఆస్ట్రేలియా ఆటగాళ్లను ఉతికి ఆరేశారు. ?షాన్ కిషన్ 58 పరుగులతో హాఫ్ సెంచరీతో ఆసిస్ బౌలర్లపై విరుచుకు పడ్డాడు. ఆ వెంటనే ఆగా సంఘా ఓవర్లో ఔట్ అయ్యాడు. మరో ఎండ్‌లో సూర్యకుమార్ యాదవ్ చెలరేగడంతో 55 పరుగులతో హాఫ్ సెంచరీని చేసి, తదుపరి దాన్ని కూడా దాటాడు. సియాన్ అబాట్ ఓవర్లో భారీ సిక్సర్‌తో సూర్య ఫిఫ్టీ సాధించాడు. 25 పరుగులకే 2 వికెట్లు పడిన సమయంలో ఇషాన్‌తో సూర్య మోడో వికెట్‌కు 133 పరుగులు జోడించాడు.?షాన్ వెనుదిరగడంతో తిలక్ వర్మ 3 పరుగులతో క్రీజులోకి వచ్చాడు. 14 ఓబర్లకు 3 వికెట్ల నష్టంతో 133 పరుగులకు చేశారు. తొలుత కేవలం 3 ఓవర్లలోనే భారత్ ఓపెనర్లు ఇద్దరూ పెవిలియన్ చేరారు. భారీ షాట్లతో కనిపించిన యశస్వీ జైస్వాల్ 21 పరుగులతో స్మిత్‌కు సులువుగా క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అంతకు ముందు రుతురాజ్ గైక్వాడ్ ఒక్క పరుగు కూడా చేయకుండానే రనౌట్ అయ్యాడు. విశాఖపట్నంలో జరుగుతున్న తొలి టీ 20 టోర్నీలో మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 208 పరుగులు చేసింది. జోష్ ఇంగ్లీస్ 50 బంతుల్లో 110 పరుగులు, 11 ఫోర్లు, 8 సిక్సర్లుతో భారత్ యువ బౌలర్లపై విరుచుకుడ్డాడు. స్టీవ్ స్మిత్ 52 పరుగులు చేసి హాఫ్ సెంచరీతో చెలరేగడంతో ఆసిస్ 20 ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 208 పరుగులు చేసింది. విశాఖపట్నం వైఎస్సార్ స్టేడియంలో గురువారం టీ20 సిరీస్ టోర్నమెంట్‌లో తొలి మ్యాచ్ భారత్, ఆస్ట్రేలియా మధ్య ప్రారంభమైంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు మాథ్యూ షార్ట్ 13 పరుగులుతో పాటు, స్మిత్ శుభారంభం ఇచ్చారు. కానీ యువ స్పిన్నర్ రవి బిష్ణోయ్ తన తొలి ఓవర్లలోనే షార్ట్‌ను బౌల్డ్ చేశాడు. దాంతో మొదటి వికెట్‌కు 31 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కానీ ఆ తర్వాత బిష్ణోయ్‌ను లక్ష్యంగా చేసి ఇంగ్లీస్ అతడు వేసిన 12వ ఓరల్లో సిక్సర్‌తో హాఫ్ సెంచరీ సాధించాడు. తొలి ఓవర్ నుండి దంచుడే పనిగా పెట్టుకున్న కంగారూ ఆటగాళ్లు 19వ ఓవర్ దాకా అదే జోరు కొనసాగించారు. చివర్లో టిమ్ డేవిడ్ 19 పరుగులు చేసి నాటౌట్‌తో ధనాధన్‌గా ఆడి జట్టు స్కోర్‌ను 200 పరుగులు దాటించాడు.

అలాగే ప్రసిధ్, అక్షర్ పటేల్ బౌలింగ్‌ను నియంత్రిస్తూ సెంచరీ చేశాడు. టీ20లో అతడికి ఇదే మొదటి సెంచరీ కావడం విశేషం. చివరకు ప్రసిధ్ ఓవర్లో ఇంగ్లీష్ భారీ షాట్ ఆడోబోయి యశస్వీ చేతికి చిక్కాడు. అక్కడితే స్కోర్ కాసింత నెమ్మదించింది. భారత్ బౌలర్లలో ముఖేష్ కుమార్ వికెట్ తీయకున్నా తక్కువ పరుగులు ఇచ్చారు. ?ఇలా భారత్ ఫీల్డర్ల వైఫల్యం కూడా ఆసిస్ పరుగుల ప్రవాహానికి తోడైంది.

# జహీరాబాద్‌కు'సంగమేశ్వర' నీరు

**జహీరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ పటేల్, పట్వారి వ్యవస్థ వస్తుందని, ధరణిని తీసేస్తే రైతు బంధు బంద్ అవుతదని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్‌లో గురువారం ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసిఆర్ మాట్లాడుతూ 50 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పర్చడంలో పూర్తిగా విఫలం అయిందన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకే దశాబ్ద కాలంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు జరిగినట్లు గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కొరకు 15 సంవత్సరాల పాటు పోరాటం చేశామని, పోరాట ఫలితంగానే కాంగ్రెస్ నాయకత్వం దిగివచ్చి తెలంగాణ 2004లో ఏర్పాటుకు హామి చేసిందని, తాను అమరదీక్షకు దిగడంతో 2009లో తెలంగాణ ఏర్పాటుకు ప్రకటన చేసిందన్నారు. 2009లో తెలంగాణ ఏర్పాటు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటే తమను మోసం చేసిందని విచారం వ్యక్తం చేశారు.

# షాద్‌నగర్‌లో ఘనంగా సిఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

## ● హాజరైన సినీనటి అనసూయ భరద్వాజ్, పట్టణ ప్రముఖులు

**షాద్‌నగర్, నవంబరు 23, ప్రభాతవార్త :** వస్త్ర రంగంలో రాణిస్తు అన్ని రకాల కస్టమర్లకు అందుబాటులో ఉండేవిధంగా షాద్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్ షాపింగ్‌మాల్‌ను గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సినీనటి అనసూయ భరద్వాజ్, టీడీపీ తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, మాజీఎమ్మెల్యే బక్కని నర్సింహులు, పట్టణ పురప్రముఖులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా షాపింగ్ మాల్‌ను ప్రారంభించారు.

అనంతరం సినీనటి, యాంకర్ అనసూయ జ్యోతిప్రజ్వళన చేశారు. అనంతరం షాప్‌లో ఉన్న పట్టుచీరలను, విభిన్న రకాల దుస్తులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... సీఎంఆర్ షాపింగ్ మాల్ ఎంతో నాణ్యతతో కూడిన దుస్తులను అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దారని, షాద్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఈ నూతన బ్రాంచ్‌ను ప్రారంభించడానికి ఇక్కడి రావడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు.

మొతంగా 27 బ్రాంచీలను దిగ్విజయంగా నడుపుతున్న నేడు షాద్‌నగర్ ప్రాంత ప్రజలకు సహితం తమ సేవలు అందించ డానికి నూతన బ్రాంచీని ప్రారంభించడం చాలా అభినందనీయమని అన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ... పట్టణంలో సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఎంతో అనుకూలంగా ఉంటుందని అన్నారు. ఇకపై హైదరాబాద్ వంటి మహానగరాలకు ఇక్కడి ప్రజలు వెళ్లకుండా ఇక్కడే అన్ని రకాల దుస్తులు లభించేలా ఏర్పాటు చేశారని నిర్వహకులను ఆయన అభినందించారు.



అనంతరం సినీనటి అనసూయకు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు తిరుపతి దేవస్థానం లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు, ప్రముఖ వ్యాపరవేత్త పాతూరి వెంకట్‌రావు, టీడీపీ సీనియర్ నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, అన్మారి వెంకటయ్య, సురేందర్‌రెడ్డి, బ

ొవన యాజమని పలబట్ల బాల్‌రాజ్, కౌన్సిలర్ వెంకట్‌రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెగా 156 రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్

మెగాస్టార్ చిరంజీవి మెగా ఫాంటసీ అడ్వెంచర్ మెగా 156 ..ధసరాకు గ్రాండ్‌గా లాంచ్ అవ్వటంతోపాటు రికార్డింగ్ సెషన్స్ కూడా ప్రారంభమయ్యాయి... బింబిసారా ఫేం వశిష్ఠ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ రూపొందిస్తోంది.. రెగ్యులర్ షూటింగ్



గురవారం ప్రారంభమైంది... క్లాప్‌బోర్డును దర్శకుడు మారుతి డిజైన్ చేశారు.. ఇది సీన్ నెంబర్ 9ని టీం చిత్రీకరిస్తుందని సూచిస్తోంది.. బ్యాగ్రౌండ్‌లో దట్టమైన అడవిని గమనించవచ్చు... మొదటి షెడ్యూల్‌లో మెగాస్టార్ చిరంజీవి కూడ టీంతో జాయిన్ అవుతారు..విక్రమ్, వంశీ, ప్రమోద్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు... సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందించారు.

# 2గంటల పాటు నాన్‌స్టాప్ కామెడీ

**ఫుల్ మాస్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రూపొందిన చిత్రం సౌండ్ పార్టీ. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు.. జయశంకర్ సమర్పణలో సంజయ్ శేరి దర్శకత్వం వహించారు.. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ అంచనాలను పెంచేశాయి. ఈచిత్రం ఈనెల 24న విడుదల అవుతోంది. ఈనేపథ్యంలో దర్శకుడు సంజయ్ శేరి మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

మాది కామారెడ్డి, చిన్నప్పటి నుంచిసినిమాలు చూస్తూ పెరిగాను. రైటింగ్‌పై ఇంట్రెస్ట్ పెరిగింది. పూరి జగన్నాద్ గారిని ఇన్‌స్పైర్‌గా తీసుకుని, డైరెక్టర్ అవ్వాలనుకున్నా.. మారుతి, సంపత్ నంది గార్ల వద్ద డిపార్ట్‌మెంట్‌లో పనిచేశా.. కామెడీ ఎంటర్‌టైనర్లు అంటే నాకు ఇష్టం.. అలాగే మా నిర్మాతలకు కూడా కామెడీ ఎంటర్‌టైనర్‌లు చేయటమే ఇష్టం. ఇంతకుమందు చాలా కథలు విన్నా.. ఈ కథను బాగా ఎంజాయ్ చేశారు.. జయశంకర్‌గారి ద్వారా నేను వారికి ఈ కథ విన్పించా.. అలా ఈ ప్రాజెక్టు స్టార్ట్ అయ్యింది.. ఇన్నోసెంట్‌గా ఉండే ఫాదర్ అండ్ సన్ రిలేషన్స్ పై జరిగే కథ ఇది... ఈ పాత్రలకి సన్నీ, శివన్నారాయణ కరెక్ట్‌గా సూటయ్యారు. నా రియల్ లైఫ్ ఇన్సిడెంట్స్ నుంచే ఈ కథను రాశాను.. దర్శకుడిగా నాకు ఇది తొలి సినిమా అయినా.. సీనియర్ నటీనటులు ఉండటంతో వారంతా నాకు చాలా బాగా కోఆపరేట్ చేశారు.. హ్రితిక శ్రీనివాస్‌ను సెలక్ట్ చేసిన తర్వాతమే ఆమె సీనియర్ నటి ఆమని గారి మేనకోడలు అని తెలిసింది.. ప్రేక్షకులు రెండు గంటలపాటు క్లీన్ కామెడీని ఎంజాయ్ చేస్తారు. జయశంకర్‌గారు నేను ఇద్దరం ఒకేసారి ఇండస్ట్రీకి వచ్చాం... నన్ను దర్శకుడిగా చేయటానికి ఆయన చేసిన సపోర్ట్ మరువలేనిది.. నిర్మాత లు రవిగారు మహేంద్రగారు ఈప్రాజెక్టు విషయంలో నాకు ఫ్రీహ్యాండ్ ఇచ్చి చాలా సపోర్ట్‌గా నిలిచారు. హీరో శివకార్తికేయన్‌గారితో సినిమా చేయాలనేది నా కోరిక. ఆయనకు నేను అభిమానిని.






# 'డంకీ డ్రాప్ 2' లుట్ పుట్ గయా. 'డంకీ' నుంచి సాంగ్

షారుక్‌ఖాన్, రాజ్‌కుమార్ హిరాణి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం డంకీ.. డంకీ డ్రాప్2 లుట్‌పుట్ గయా అంటూ తొలి పాటగా హృదయానికి హత్తుకునే రొమాంటిక్ సాంగ్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ ప్రపంచం ఏమనుకున్నా పర్లేదని, హార్డికి అండగా మను నిలబడుతుంది.. ఆ సమయంలో హార్డీ, మనుల ప్రేమ ప్రయాణాన్ని ఈ పాట తెలియజేసేలా



ఉంది. మన పట్ల తన మనసులోని భావనను హార్డీ పాట రూపంలో తెలియజేస్తున్నాడు.. ఈ మెలొడీ పాటకు ప్రీతమ్ అద్భుతమైన సంగీతం అందించారు. దర్శకుడు ఈచిత్రాన్ని మరో మాస్టర్ పీస్‌తో మన ముందుకు రాబోతున్నారు. చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే ఎమోషన్స్‌తో ఈసినిమా నిండి ఉంటుంది.. ఇది నలుగురు స్నేహితులకు సంబంధించిన కథ.. ఈ నలుగురూ వారి కలలను నిజం చేసుకోవటానికి విదేశాలకు వెళ్లాలని అనుకుంటారు..వారెలాంటి ఆటుపోట్లను ఎదుర్కొన్నారనేదే కథాంశం. స్నేహం, ప్రేమ వంటి అంశాలతో నిజ ఘటనలను ఆధారంగా చేసుకుని ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు..

# భారీసెట్‌లో సాంగ్ చిత్రీకరణ

నితిన్, శ్రీలీల హీరోహీరోయిన్లుగా రూపొందుతున్న చిత్రం 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'.. రైటర్, దర్శకుడు వక్కంతం వంశీ ఈసినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం శంషాబాద్‌లో వేసిన భారీసెట్‌లో 300కిపైగా ఫారిన్ డాన్సర్లతో జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో పక్కామాస్ సాంగ్‌ను హీరో, హీరోయిన్‌పైచిత్రీకరించారు.. మరోవైపు పోస్ట్‌ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి.. డిసెంబర్ 8న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రాన్ని విడుదల చేయనున్నారు. రీసెంట్‌గా విడుదలైన



టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. మూవీలో యూనిక్‌గా ఉన్న నితిన్ క్యారెక్టరైజేషన్, మూవీ కాన్సెప్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది.. నితిన్ ఈచిత్రంలో జూనియర్ ఆర్టిస్టు క్యారెక్టర్‌లో కన్పించి తన దైన కామెడీ టైమింగ్‌తో ఎంటర్‌టైన్ చేయించనున్నారు.. హేరిస్ జయరాజ్ సంగీతం అందిస్తున్నారు. శ్రేష్ఠ్ మూవీస్, ఆదిత్య మూవీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్, రుచిర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఎన్,సుధాకర్‌రెడ్డి, నికితారెడ్డి నిర్మిస్తున్నారు.

# కామెడీ, యాక్షన్, ఎమోషన్‌తో కమర్షియల్ చిత్రం 'ఆదికేశవ': యూనిట్

అన్నివర్గాల ప్రేక్షకులు థియేటర్లలో చూసి ఆనందించదగ్గ పక్కా కమర్షియల్ సినిమా వచ్చి చాలా కాలమైంది.. ఆ లోటును భర్తీచేయటానికి వచ్చేసింది 'ఆదికేశవ'.. మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, శ్రీలీల జంటగా నటించారు.. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందింది.. శ్రీకాంత్ ఎన్‌రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు శ్రీకర స్టూడియోస్ సమర్పణలోసితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ , సాయిసౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు.. జోజు జార్జ్, అపర్ణా దాస్ ముఖ్య పాత్రలు పోషించారు. ఈచిత్రం ఈనెల 24న విడు దల కానుంది.. ఈనేపథ్యంగా తాజాగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో పంజా వైష్ణవ్‌తేజ్ మాట్లాడుతూ, ఇది పూర్తిస్థాయి మాస్ సినిమా అయినప్పటికీ కథలో కొత్తదనం ఉంటుందన్నారు.. కథ విన్నపుడే ఇలాంటి పాయింట్ ఎవరూ టచ్ చేయలేదని అన్పించిందన్నారు. ఇందులో కామెడీ, సాంగ్స్, విజువల్స్, ఫైట్స్ బాగుంటా యన్నారు.. ప్రేక్షకులు ఓ మంచి సినిమా చూశామనే ఆనందంతో థియేటర్ల నుంచి బయటకు వస్తారన్నారు.. పతాక సన్నివేశాలు బాగుంటాయని తెలిపారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, ఈసినిమా విజయం పట్ల పూర్తినమ్మకంగా ఉన్నామన్నారు.. విడుదలకు ఒక రోజు ముందు సాయంత్రం తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్ షోలు, వేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు.. కార్యక్రమంలో దర్శకుడు శ్రీకాంత్ ఎన్ రెడ్డి. మాట్లాడుతూ, కథ విని సినిమా చేయటానికి అంగీకరించిన వైష్ణవ్‌గారికి, నాగవంశీగారికి, చినబాబు, త్రివిక్రమ్ గార్లకు ధన్యవాదాలు అని తెలిపారు. కొత్త దర్శకుడిని నమ్మి అవకాశం ఇచ్చినందుకు వారికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. జయప్రకాష్, సుదర్శన్, రచ్చ రవి, రామజోగయ్యశాస్త్రి, కాసర్ల శ్యామ్ మాట్లాడారు.






# ఎమోషనల్‌గా కూడ అందరికీ కనెక్ట్ అవుతుంది..

మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, యువ సంచలనం శ్రీలీల జంటగా నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ ఆదికేశవ.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ , సాయిసౌజన్య ఈచిత్రాన్ని నిర్మించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈసినిమాతో శ్రీకాంత్ ఎన్ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈనెకల 24న ఈచిత్రం విడుదల కానుంది. ఈ నేప థ్యంలో దర్శకుడు శ్రీకాంత్ ఎన్.రెడ్డి మీడియాతో మాట్లాడారు..



**ఆదికేశవ ప్రయాణం ఎలా మొదలైంది?**

సన్నిహితులంతా మంచి కమర్షియల్ సినిమా చేయమని సూచించారు. అపుడు ప్రేక్షకులకు ఎక్కడా బోర్‌కొట్టకుండా ఉండేలా మంచి కమర్షియల్ కథను సిద్ధం చేశాను. అదే ఆదికేశవ..

**ఈ కథ సితార దగ్గరకు ఎలా వెళ్లింది?**

బీమ్లానాయక్ సెట్స్‌కి వెళ్లి వంశీగారికి కథ చెప్పగా, ఆయనకు నచ్చింది.. ఆ తర్వాత చినబాబుగారికి, వైష్ణవ్‌తేజ్ గారికి కథ చెప్పాను.. అందరికీ నచ్చింది. అలా సితార సంస్థతో దర్శకునిగా నా ప్రయాణం మొదలైంది.

**అనకున్న బడ్జెట్‌లో పూర్తయిందా? నిర్మాతల సహకారం ఎలా ఉంది?**

ఏ రోజూ కూడ వంశీగారు ఇంత బడ్జెట్‌లోతీయమని నాకు చెప్పలేదు. కొత్తదర్శకుడివి నువ్వు.. నీకు డబ్బులు గురించి ఆలోచన వద్దని చెప్పారు. సినిమా కోసం నేను అడిగినవన్నీ సమకూర్చి పెట్టారు.. మంచి మంచి నటీనటులను ఇచ్చారు.. బడ్జెట్, పారితోషికం, ఇలాంటివి పట్టించుకోకుండా నా దృష్టి అంతా సినిమా చిత్రీకరణ మీద ఉండేలా చూశారు.

**కథ ఎలా ఉంటుంది?**

హైదరాబాద్‌లో ఉండే ఒక సాధారణ కుర్రాడు.. ఎక్కడో అనంతపురం దగ్గరున్న కళ్యాణదుర్గంలోని బ్రహ్మసముద్రం అనే గ్రామంలో జరుగుతున్న దారుణాలను ఎలా అడ్డుకున్నాడు అనేది ఈసినిమాలో చూస్తారు.

# తండ్రి కొడుకుల కామెడీ..

వీజే సన్నీ,. హ్రితిక శ్రీనివాస్ జంటగా తాజా చిత్రం సౌండ్ పార్టీ.. ఈచిత్రం ఈనెల 24న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఈనేపతనయంలోసన్నీ మీడియాతో మాట్లాడారు. బిగ్‌బాస్ తర్వా నేను చేసిన ప్రాజెక్టులో బెస్ట్‌ప్రాజెక్టు సౌండ్ పార్టీ.. ఈసినిమా కోసం 100శాతం ఎఫర్టస్ పెట్టాను. తండ్రీ కొడుకుల మధ్య ఉండే ఫ్రెండ్‌షిప్ బాండింగ్‌ను ఫన్నీవేలో చూపించాం.. డబ్బులు కోసం ఫాదర్ అండ్ సన్ ఏంచేశారనేది ఏం చేయకూడదనేది ఇందు లో చూపించాం.. కంప్లీట్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ ఇది.. ఇందులో బిట్ కాయిన్‌కు కూడా కీలకపాత్ర ఉంటుంది. ఈమూవీకి దర్శకుడు సంజయ్ నన్ను రిఫర్ చేశారు.. నిర్మాతలు కొత్త వారైనా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈచిత్రాన్ని నిర్మించారు..సినిమాలో పెద్ద సర్‌ప్రైజ్ కూడా ఉంటుంది. చాలా బాగా ఎంజాయ్ చేశాం..



# 'పారిజాత పర్వం' సక్సెస్ అందుకుంటుంది: తరుణ్‌భాస్కర్

చైతన్యరావు, సునీల్, శ్రద్ధాదాస్ , మాళవిక సతీశన్ ప్రధాన పాత్రల్లో వనమాలి క్రియేషన్స్ బ్యానర్‌పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహీధర్‌రెడ్డి, దేవెన్ నిర్మిస్తున్న చిత్రం పారిజాత పర్వం.. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం టైటిల్ ఫస్ట్‌లుక్‌కు స్పందన వచ్చింది. తాజాగా క్రియేటివ్ డైరెక్టర్ తరుణ్‌భాస్కర్ పారిజాత పర్వం కాన్సెప్ట్ టీజర్‌ను లాంచ్ చేసింది.. చైతన్యరావు తన కిడ్నాప్ ప్లాన్‌ను చెప్పటంతో టీజర్ ఆసక్తికరంగా ప్రారంభమవుతుంది. తరుణ్‌భాస్కర్ మాట్లాడుతూ నాకు క్రైమ్‌లోకామెడీ కన్పిస్తుంటుందన్నారు.. ఇలాంటి సినిమాలు థియేటర్‌లో చూస్తున్నపుడు సరదాగా ఉంటుందన్నారు.. పారిజాత పర్వం టీజర్ చాలా ఆసక్తికరంగా అన్పించిందన్నారు.. ఈసినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తెలిపారు. చైతన్య, హర్ష అంటే నాకు చాలా గౌరవం అన్నారు. చిత్ర నిర్మాతలకు, టీంకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. చైతన్యరావు మాట్లాడుతూ, ఇంత మంచి టీం ఇచ్చిన నిర్మాతలకు థాంక్స్ అన్నారు. చాలా మంచి సినిమా తీశామన్నారు. కచ్చితంగా సూపర్‌హిట్ అయ్యే సినిమా అన్నారు. ప్రేక్షకులు మెచ్చే అని ఎలిమెంట్స్ ఉంటాయన్నారు.



# 'ఇండియా హార్ సాన్స్ మే కబడ్డీ'

నందమూరి బాలకృష్ణ,కిచ్చా సుదీప్ , టైగర్ ష్రాఫ్ అభిమానులకు, మైలురాయి సీజన్‌ను అందించటానికి బ్యాటిల్ ఆఫ్ బ్రేవ్ ద్వారా కలిసి మీ ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. దేశంలో అత్యంత పేరొందిన లీగ్, ప్రో కబడ్డీ లీగ్ 'పికెఎల్'కు కౌంట్ డౌన్ ఆరంభమైంది.. లీగ్ యొక్క అధికారిక ప్రసార సంస్థ స్టార్‌స్పోర్ట్స్ నెట్‌వర్క్, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తునన ల్యాండ్ మార్క్ సీజన్ 10 రాకను తెలియజేసేందుకు రివేటింగ్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఇది కబడ్డీ అభిరుచి సాధారణ బ్యానర్ కింద దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులను ఏకం చేస్తుంది. వీక్షకులు, అభిమానులు డిసెంబర్ 2నుంచి ప్రారంభమయ్యే భావోద్వేగంతో కూడిన ప్రదర్శనను ఆశించవచని తెలిపారు.





# పేర్లు తికమక

## అసలు పేరు ఒకటి.. వాడుకలో మరొకటి

### ఎన్నికల్లో అభ్యర్థుల ఆందోళన

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** అసలు పేరు ఒకటైతే కొసరు పేర్లతో ప్రసిద్ధి చెందుతుంటారు కొంతమంది. ముఖ్యంగా సెలబ్రిటీల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. అయితే రాజకీయ నాయకులు కూడా దీనికి తీసిపోలేదు. వారి అసలు పేరు ఒకటి కాగా, వాడుకలో ప్రాచుర్యంలో ఉన్న పేరు మరొకటి. అదే ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్బందిగా మారే పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇప్పటికే అభ్యర్థులు ప్రచారంలో హోరెత్తిస్తున్నారు. ఇదే సమయంలో తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో పేర్ల గందరగోళం నెలకొంది. అసలు పేరు ఒకటి, వాడుకలో మరొకటిగా ఉండటం కొంతమంది అభ్యర్థులకు పెద్ద సమస్యగా మారింది. పోలింగ్ రోజున బ్యాలెట్ పేపర్లలో ఉన్న అసలు పేరు తెలియక, వాడుకలో ఉన్న పేరులో లేకపోవడంతో పలువురి ఓటర్లు తికమకపడే అవకాశం కన్పిస్తోంది. బ్యాలెట్ పేపర్లలో పేర్కొన్న పేర్లతో చూస్తే వీరెవరు కొత్తవారా అనుకునేటట్లుగా ఉన్నాయి. ఇటువంటి వారిలో పోచారం శ్రీనివాసరెడ్డి, శ్రావణి, సీతక్క, రసమయి బాలకృష్ణ, మధు యాష్కి, పద్మాదేవేందర్‌రెడ్డి తదితరులు ఉండటం విశేషం. రసమయి బాలక్రిష్టగా అందరికీ పరిచితుడైన బీఆర్ఎస్ అభ్యర్థి అసలు పేరు ఇరుకుల బాలకిషన్‌గా ఉంది.

తెలంగాణ ఉద్యమ సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయంలో తమకు జరుగుతున్న అన్యాయాన్ని పాటల రూపంలో ఎలుగెత్తి తెలంగాణ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేలా కృషి చేశారు. ఇందుకు గాను తెలంగాణలో రసమయి అనే సాంస్కృతిక సంస్థను ఏర్పాటు చేసి దాని పేరు మీద ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పనిచేశారు. దీంతో రసమయి బాలక్రిష్టగా గుర్తింపు వచ్చింది. అప్పటి నుండీ ఆయన పేరు రసమయి బాలక్రిష్టగా స్థిరపడిపోయింది. అయితే బ్యాలెట్ పేపర్లో మాత్రం ఇరుకుల బాలకిషన్‌గా ఉంటుంది. అలాగే జగిత్యాల బిజెపి అభ్యర్థి బండారు శ్రావణి. ఈ పేరు ఎవరిదో సహజంగా స్థానికులకు తెలియదు. అదే భోగ శ్రావణి అంటే ఇట్టే గుర్తుపడతారు. అత్తవారి ఇంటి పేరు భోగ కావడంతో ఆమె భోగ శ్రావణిగా వాడుకలో ఉండగా, బ్యాలెట్ పేపర్లలో మాత్రం బండారు శ్రావణిగానే ఉంటుంది.

ఇక ములుగు కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క అసలు పేరు ధనసరి అనసూయ. ఈ పేరు కొంత మందికే తెలుసు. అనసూయ సీతక్కగా ఎందుకు మారాల్సి వచ్చిందనేది తెలుసుకుంటే నక్సలిజంలో ఉన్నప్పుడు ఈ పేరు ముందుకొచ్చింది. ఆ సమయంలో ఆమెను సీతక్కగా గుర్తింపు పొందారు. ఆ తర్వాత జనజీవన స్రవంతిలోకి మారిపోయి, రాజకీయాల్లో రాణించిన ఆమె సీతక్క పేరుతోనే పిలవబడుతున్నారు. బాన్సువాడ బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డిది కూడా ఇలాంటిదే. ఆయన అసలు పేరు పరిగె శ్రీనివాస్‌రెడ్డి. శ్రీనివాస్ అనే పేరుతో ఎక్కువ మంది కనిపిస్తుంటారు. దీంతో ఆయన స్వగ్రామమైన బాన్సువాడ మండలం పోచారం గ్రామం పేరుతో ముడిపెట్టారు. ఈ నేపథ్యంలో ఆయన స్వగ్రామమం పేరే ఇంటి పేరుగా మారి పోచారం శ్రీనివాసరెడ్డి అయింది. అదేవిధంగా మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న పద్మాదేవేందర్‌రెడ్డి అసలు పేరు మారిపోయింది. ఆమె అసలు పేర మాధవరెడ్డిగారి పద్మ. కానీ రాజకీయాల్లో పద్మా దేవేందర్‌రెడ్డిగా గుర్తింపు పొందారు. ఇలా అసలు, వాడుకలో ఉన్న పేర్లతో పలువురు అభ్యర్థులు అసెంబ్లీ ఎన్నికల పోటీలో ఉన్నారు.

## ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ ఎన్నికలు జరపరా ?

**విజయవాడ, నవంబర్ 23, ప్రభాతువార్త' :** ఎపి గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ రిజిష్టర్డు నెంబరు 21/1973 ఎన్నికలను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు ఎస్ జ్యోతి, పద్మావతి ప్రకటించారు. ప్రభుత్వ గుర్తింపు గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్‌కు ఎన్నికల నిర్వాహణకు గత అక్టోబరులో సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేశారు. దీంతో ఎన్నికల నిర్వాహణకు అంతా సిద్దమైంది. అర్హత గల నర్సింగ్ అసోసియేషన్ సభ్యులందరూ నామినేషన్లు దాఖలుకు సిద్దమయ్యారు. అసోసియేషన్ చట్ట ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఐదు సంవత్సరాల సభ్యత్వం కలిగి ఉండాలి.

ఈ అసోసియేషన్‌కు అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి తదితర పదవులతో ఎన్నికలను నిర్వహిస్తారు. తొలుత ఆయా కేటగిరి ఎన్నికలు జరిగాక రాష్ట్రస్థాయి ఎన్నికలు నిర్వహిస్తారు. ఆ క్రమంలో 25వ తేదీన తొలుత జిల్లా స్థాయి ఎన్నికల నామినేషన్లు నిర్వహించి, డిసెంబర్ 13న ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయమైనది. ఈ ఎన్నికలు కో ఆపరేటివ్ సొసైటీ సమక్షంలో జరిపించాలని కొందరు ప్రభుత్వ పెద్దలు నిర్ణయిస్తున్నారు. నర్సులకు ఎటువంటి సంబంధం లేని కోఆపరేటివ్ సొసైటీని ఎందుకు దించుతున్నారో అర్థం కావట్లేదు. ఇది సబబు కాదని కొందరు సభ్యులు వాపోతున్నారు. సమస్యలపై పోరాడుతున్నప్పటికి సరైన గుర్తింపు లేదు. అనివార్య కారణాల రీత్యా నిలిపివేస్తున్నట్లు ప్రకటించడంతో సభ్యులు నిరుత్సాహం వ్యక్తం చేశారు. ఎన్నికలు లేనందున వివిధ స్థాయిల్లో ప్రభుత్వానికి వినతులు అందచేయడానికి అసౌకర్యంగా మారింది. కరోనా సమయంలో కూడా ప్రాణాలకు సైతం తెగించి నర్సులు తమ సేవలను సమర్ధవంతంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు తక్షణమే స్పందించి అసోసియేషన్‌కు సత్వరమే ఎనినకలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.

# భారత్ జట్టుకు కొత్త హెడ్ కోచ్‌గా లక్ష్మణ్!

### ముగిసిన రాహుల్ ద్రవిడ్ పదవీ కాలం



**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** భారత్ క్రికెట్ జట్టు కొత్త హెడ్ కోచ్‌గా మాజీ ఆటగాడు వీవీఎస్ లక్ష్మణ్ రానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకూ భారత్ జట్టు హెడ్ కోచ్‌గా ఉన్న రాహుల్ ద్రవిడ్ కాంట్రాక్ట్ వరల్డ్ కప్ 2023తో ముగిసింది. రెండేళ్ల పాటు భారత్ జట్టుకు కోచ్‌గా సేవలందించిన రాహల్ కాంట్రాక్ట్ కాలపరిమితి పూర్తయింది. అయితే ఆయన హెచ్ కోచ్‌గా కొనసాగుతాడా లేదా, లేకుంటే బాధ్యతల నుండి తప్పుకుంటాడా అనేది ఇప్పుడు సందిగ్దం నెలకొంది. 2021లో హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన రాహుల్ పలు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్వహించిన టోర్నీల్లో భారత్ జట్టులో కీలకంగా వ్యవహరించాడు. కోచ్‌గా ఉన్న సమయంలో భారత్ 2023 డబ్ల్యూటీసీ ఫైనల్, 2022 టీ 20 సెమీ ఫైనల్, తాజాగా వన్డే వరల్డ్ కప్ ఫైనల్ దాకా వెళ్లింది. అయితే రాహుల్ భారత్ జట్టుకు మళ్లీ కోచ్‌గా కనసాగడానికి ఆసక్తి చూపం లేదు. దీంతో బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా భారత్ జట్టుకు కొత్త హెచ్ కోచ్‌ను ఎంపిక చేసేందుకు అన్వేషిస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ జట్టు మాజీ ప్లేయర్ లక్ష్మణ్‌ను హెడ్ కోచ్‌గా నియమించే విషయమై భారత్ క్రికెట్ బోర్డు పరిశీలనలో ఉంది. లక్ష్మణ్‌తో పాటు, మాజీ ఆటగాళ్లు వీరేంద్ర సెహ్వాగ్, అనిల్ కుంబ్లే కూడా హెడ్ కోచ్ రేసులో ఉన్నట్లు సమాచారం. కాగా లక్ష్మణ్ ప్రస్తుతం భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న టీ 20 సిరీస్ మ్యాచ్‌లకు తాత్కాలిక కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. 49 ఏళ్ల లక్ష్మణ్ 2013లో కోచ్‌గా కెరీర్‌ను ప్రారంభించారు. అప్పుడు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు కోచ్‌గా వ్యవహరించాడు. ఆ తర్వాత మెంబర్‌గా అదే జట్టుకు సేవలందించి 2021లో ఎన్‌సీఏ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ఎన్‌సీఏ డైరెక్టర్‌గా ఉండటం వల్ల జట్టులోని ఆటగాళ్ల పిట్ నెస్‌పై ఓ స్పష్టత కూడా ఉంటుంది. గతంలో ద్రవిడ్ డైర్వాజరీలో లక్ష్మణ్ భారత్ ఏతో పాటు సీనియర్ జట్టుకు కోచింగ్ బాధ్యతలు నిర్వర్తించాడు. అలాగే అండర్ 19 ప్రపంచ కప్‌ను గెలుచుకోవడంలో లక్ష్మణ్ కీలక పాత్ర పోషించాడు. అంతేకాకుండా ఇదివరకు బెంగాల్ క్రికెట్ అసోసియేషన్‌లో బ్యాటింగ్ కన్సల్టెంట్‌గా కూడా వ్యవహరించాడు. లక్ష్మణ్ కెరీర్‌లో టెస్ట్ క్రికెట్‌లో అద్భుతంగా రాణించాడు. మొత్తం 134 టెస్ట్ మ్యాచ్‌ల్లో 45.50 సగటుతో 8,781 పరుగులు చేశాడు. అందులో 17 సెంచరీలు, 56 అర్థ సెంచరీలు ఉండగా, రెండు సారులన 200 పై బడిన స్కోర్లు చేసి రికార్డు సాధించాడు.



## వరల్డ్‌కప్ వెస్టిండీస్ విజేతపై ఆరేళ్ల నిషేధం

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** వెస్టిండీస్ మాజీ క్రికెటర్, రెండు సార్లు ప్రపంచ కప్ విజేత మార్లోన్ శామ్యూల్స్‌పై ఆరేళ్ల పాటు నిషేధాన్ని విధిస్తూ అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఎమిరేట్స్ క్రికెట్ బోర్డు అవినీతి నిరోధక కోడ్‌ను ఉల్లంఘించినందుకు శామ్యూల్స్ దోషిగా తేలాడు. ఇంతకు ముందు 2021 సెప్టెంబరులో శామ్యూల్స్‌పై మొత్తం నాలుగు ఆరోపణలపై అభియోగాలు మోపింది. 2023 అగస్టులో ఆ నేరాలకు సంబంధించి మాజీ వర్డ్ కప్ ప్లేయర్ శామ్యూల్స్ దోషిగా తేలాడు. వెస్టిండీస్ తరపున రెండు 120 ప్రపంచ కప్ ఫైనల్స్‌లో సభ్యుడిగా ఉన్న మార్లోన్ శామ్యూల్స్‌పై ఆరేళ్ల నిషేధం ఈ నెల 11వ తేదీ నుండి ప్రారంభమవుతుందని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ధృవీకరించింది. ఈ నిషేధం అమలులో ఉన్న సమయంలో శామ్యూల్స్ ఎలాంటి క్రికెట్ ఆడకూడదు. దీని ప్రకారం 2029 వరకూ శామ్యూల్స్ క్రికెట్ మ్యాచ్‌ల్లో ఎక్కడా కనిపించడు. శామ్యూల్స్ దాదాపు రెండు దశాబ్దాల పాటు అంతర్జాతీయ క్రికెట్ ఆడినట్లు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ హెచ్ఆర్ ఇంటెగ్రిటీ యూనిట్ హెడ్ అలెక్స్ మార్షల్ వెల్లడించారు. శామ్యూల్స్ క్రికెట్ కెరీర్‌లో ఎన్నో అవినీతి వ్యతిరేక సెషన్లలో పాల్గొన్నట్లు తెలిపారు. కాగా శామ్యూల్స్ 18 సంవత్సరాల పాటు వెస్టిండీస్ క్రికెట్ జట్టులో కనసాగాడు. అంతర్జాతీయ కెరీర్‌లో 300కు పైగా మ్యాచ్‌లు ఆడిన ఆయన మొత్తం 17 సెంచరీలు చేశాడు. వన్డే కెరీర్‌లో విండీస్ జట్టుకు కెప్టెన్‌గా చేసిన అనుభవం కూడా ఉంది. 2012 వరల్డ్ కప్ ఫైనల్లో శ్రీలంకపై వీరోచిత ఇన్నింగ్స్ ఆడి వెస్టిండీస్‌కు ఒంటి చేత్తో తొలిసారి టీ 20 ప్రపంచ కప్ అందించాడు.

## నిరాశ పరిచిన భారత్ షట్లర్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** భారత షట్లర్లు మరోసారి అభిమానులను తీవ్ర నిరాశపరిచారు. ఈ ఏడాది ఆరంభం నుండి విఫలమవుతూ వస్తున్న ఇండియన్ సింగిల్స్ షట్లర్లు చైనా మాస్టర్స్-2023 టోర్నమెంట్‌లోనూ తన వైఫల్యాన్ని కొనసాగించారు. తాజగా జరిగిన సింగిల్స్‌లో భారత బ్యాడ్మింటన్ ప్లేయర్లు ప్రియాన్షు రజావత్, లక్ష్యసేన్, కిదాంబి శ్రీకాంత్ ఓటమిపాలై టోర్నీ నుండి నిష్క్రమించారు. తొలుత జపాన్ ఆటగాడు కెంటా నిషిమొటో చేతిలో ప్రియాన్షు రజావత్ 21-17, 21-14 తేడాతో ఓటమిపాయ్యాడు. ఆ తర్వాత చైనా ప్లేయర్ షీ యూకీతో జరిగిన మ్యాచ్‌లో లక్ష్యసేన్ సైతం 21-19, 21-18 తేడాతో పరాజయం పాలయ్యాడు. చివరిగా థాయిలాండ్‌కు చెందిన కున్లావట్ విటిసార్న్ చేతిలో కిదాంబి శ్రీకాంత్ 15-21, 21-14, 13-21 తేడాతో ఓడిపోయాడు. రెండో రౌండ్‌లో అద్భుతంగా పుంజుకున్న శ్రీకాంత్ చివరి రౌండ్‌లో మళ్లీ తేలిపోయాడు. కాగా ఈ ఏడాదిలో లక్ష్యసేన్, జపాన్ మాస్టర్స్, ఫ్రెంచ్ ఓపెన్, డెన్మార్క్ ఓపెన్, హాంకాంగ్ ఓపెన్‌లో పాల్గొనగా, తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. కిదాంబి శ్రీకాంత్ సైతం ఈ ఏడాది ఎనిమిది సార్లు తొలి రౌండ్‌లోనే ఔట్ అయ్యాడు.

# భారత్‌తో అఫ్ఘానిస్థాన్ తొలి ద్వైపాక్షిక సిరీస్

### జనవరి 11 నుండి మూడు రోజుల టి 20 మ్యాచ్‌లు

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** వరల్డ్ కప్ టోర్నీ ముగిసిన తర్వాత ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ జట్టు ద్వైపాక్షిక సిరీస్ కోసం సన్నద్ధమవుతున్నాయి. ఓ వైపు భారత్ జట్టు ఆస్ట్రేలియాతో టీ 20 సిరీస్ ఆడనుండగా, మరోవైపు ఇప్పటి వరకూ ఒక్క వన్డే టీ 20 సిరీస్ కూడా ఆడని అఫ్ఘానిస్థాన్ జట్టు భారత్‌కు రానుంది. దీనికి సంబంధించి భారత్‌తో అఫ్ఘానిస్థాన్ తొలి ద్వైపాక్షిక సిరీస్ ఖరారైంది. దీనికి సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. అఫ్ఘానిస్థాన్ జట్టు 2004 జనవరిలో భారత్ పర్యటించనుంది. ఈ టూర్‌లో మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ అడనుంది. ఈ విషయాన్ని స్వయంగా అఫ్ఘానిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. నిజానికి భారత్, అఫ్ఘానిస్థాన్ మధ్య సిరీస్ గురించి చాలా కాలంగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు అది ఖరారై షెడ్యూల్‌ను తాజాగా విడుదల చేసింది. జనవరిలో భారత్, అఫ్గనిస్థాన్ జట్ల మధ్య మూడు టీ 20 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ పర్యటనకు అఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డు అమోదం తెలిపింది. ఈ షెడ్యూల్ ప్రకారం జనవరి 11, 14, 17 తేదీల్లో అఫ్గానిస్థాన్ మూడు టీ 20 మ్యాచ్‌లు ఆడనుంది. మూడు సిరీస్‌ల్లో భాగంగా తొలి మ్యాచ్ జనవరి 11వ తేదీన మొహాలీలోని పీసీఏ స్టేడియంలోనూ, రెండో మ్యాచ్ అదే నెల 14వ తేదీన ఇండర్ హోల్కర్ స్టేడియంలోను, మూడో మ్యాచ్ 17వ ఏతీన



బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియంలోనూ జరగనున్నాయి. ఇరు దేశాలు పరిమితి ఓవర్ల సిరీస్ ఆడటం ఇదే తొలిసారి. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌క సంబంధించి టోర్నమెంట్లు ఆసియా కప్‌లలో పరిమితి ఓవర్ల క్రికెట్ మాత్రమే అఫ్గానిస్థాన్, భారత్ తలపడ్డాయి. అయితే ఇరు జట్ల మధ్య ఇప్పటి వరకూ ఒకే ఒకన టెస్ట్ మ్యాచ్ జరిగింది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నేతృత్వంలో పురుషుల క్రికెట్ వరల్డ్ కప్ 2023 కోసం ఇటీవల భారత్‌లో పర్యటించిన అఫ్గనిస్థాన్ ఇంగ్లాండ్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్‌పై చిరస్మరణీయ విజయాలతో పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో నిలిచింది. కాగా ఇప్పటికే ఈ నెల 23 నుండి ఆస్ట్రేలియాతో భారత్ టీ 20 సిరీస్‌లో విశాఖపట్నంలో తొలి మ్యాచ్ ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో వేర్వేరు ప్రాంతాల్లో ఐదు రోజుల పాటు జరగనున్నాయి.

## అయిదేళ్లలో 3వేల కొత్త ఉద్యోగాలు: టాటా

**ముంబై, నవంబరు 23:** టెక్ దిగ్గజాల నుంచి స్టార్టప్‌ల వరకు పలు కంపెనీలు వరుస లేఆఫ్స్‌తో ఉద్యోగుల గుండెల్లో రైళ్ల పరుగెత్తించాయి. ఏకంగా లక్షల సంఖ్యలో సిబ్బందికి ఉద్వాసన పలికాయి. ఇక ఫ్రెషర్స్ విషయం అయితే మరీ దారుణం. ఆఫర్ లెటర్స్ ఇచ్చిన సంస్థలు కూడా ఆన్‌బోర్డ్ చేసేందుకు మొహం చాటేశాయి. అయితే ఇప్పుడిప్పుడే పరిస్థితులు మెరుగుపడుతున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల పలు కంపెనీలు రిక్రూట్‌మెంట్ చేపట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు కొన్ని నివేదికలు వెలువడుతున్నాయి. వాటిలో లగ్జరీ ఫ్యాషన్ ఉత్పత్తుల తయారీ కంపెనీ టైటాన్ కూడా ఒకటి. వచ్చే ఐదేళ్లలో దాదాపు 3వేల మంది ఉద్యోగులను నియమించుకోవాలని చూస్తున్నట్లు కంపెనీ తాజాగా ప్రకటించింది. ఇంజినీరింగ్, డిజైన్, లగ్జరీ, డిజిటల్,డేటా అనలిటిక్స్, మార్కెటింగ్, సేల్స్ సహా పలు డొమైన్‌లలో



కొత్తగా ఉద్యోగులను చేర్చుకోవాలని యోచిస్తున్నట్లు టైటాన్ తెలిపింది. వీటికి తోడు సైబర్ సెక్యూరిటీ, ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్, డిజిటల్ మార్కెటింగ్, లేటెస్ట్ కటింగ్ ఎడ్జ్ నైపుణ్యాలు కలిగిన నిపుణుల కోసం వెతుకుతున్నట్లు స్పష్టం చేసింది. 'రాబోయే 5 సంవత్సరాల్లో బిజినెస్‌ను లక్ష కోట్ల వ్యాపారంగా విస్తరించాలని ఆశిస్తున్నాం. ఈ ఉత్తేజకరమైన ప్రయాణంలో భాగంగా 3 వేల మంది ఉద్యోగులను నియమించుకోవాలని చూస్తున్నాం. వివిధ రంగాలకు చెందిన యువకులు, అనుభవజ్ఞులైన నిపుణుల సమిష్టి కృషితో పరిశ్రమలో మా స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని భావిస్తున్నాం' అని టైటాన్ హెడ్ హెచ్ఆర్ ప్రియా మతిలకత్ పిళ్లై ఓ ప్రకటనలో తెలిపారు.

# 'ఎక్స్'లో మరో మార్పు ..

**వాషింగ్టన్, నవంబరు 23:** దిగ్గజ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వాణిజ్య ప్రకటనల నుంచి వచ్చే ఆదాయం పడిపోతున్న తరుణంలో దాని అధిపతి ఎలాన్ మస్క్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ వేదికపై షేర్ చేసే లింక్స్‌కు సంబంధించిన హెడ్‌లైన్లు కనిపించేలా తిరిగి మార్పులు చేయనున్నట్లు వెల్లడించారు. అయితే గతంలో వలె కాకుండా ఇకపై ఇమేజ్లపైనే లింక్‌కు




సంబంధించిన హెడ్‌లైన్ కనిపిస్తుందని పేర్కొన్నారు. పునరుద్ధరిస్తున్న ఈ హెడ్‌లైన్ ఆప్షన్‌కు సంబంధించి ఎలాన్‌మస్క్ ఇతర వివరాలను వెల్లడించలేదు. ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుంది? అసలు ఇమేజ్‌పై హెడ్‌లైన్‌ను ఎలా చూపించనున్నారే విషయంపై స్పష్టత ఇవ్వలేదు. లింక్ ప్రివ్యూలకు సంబంధించిన హెడ్‌లైన్లు కనిపించకుండా 'ఎక్స్'లో అక్టోబరులో మార్పులు చేసిన విషయం విదితమే. దాదాపు నెల వ్యవధిలోనే తిరిగి ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోనుండడం విశేషం. అక్టోబరులో చేసిన ఆ మార్పుతో వార్తలు, వ్యాసాలకు సంబంధించిన లింక్‌లు కనిపించే విధానమే మారిపోయింది. విషయం తెలుసుకోవడానికి యూజర్లు లీడ్ ఇమేజ్ పైభాగంలో కనిపించే లింక్‌పై కచ్చితంగా క్లిక్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా వార్త, ప్రచురణ సంస్థలు లీడ్ ఇమేజ్‌పైనే హెడ్‌లైన్‌ను రాయడం మొదలుపెట్టాయి. ఎక్స్‌పై యూజర్లు వెచ్చించే సమయాన్ని పెంచడం కోసం పలు మార్పులు చేస్తున్నట్లు మస్క్ ఇప్పటికే ప్రకటించారు. హెడ్‌లైన్ కనిపించడం వల్ల దృష్టి దానిపైకి మళ్లి యూజర్లు లింక్‌పై క్లిక్ చేసి ప్లాట్‌ఫామ్ నుంచి బయటకు వెళ్లిపోతున్నారని ఆయన వివరించారు. పైగా లింక్స్‌ను కాకుండా నేరుగా కంటెంట్‌నే పోస్ట్ చేయాలని మస్క్ ప్రోత్సహిస్తున్నారు.

## వాణిజ్యం

### బిపిసిఎల్ నుంచి భారీ ఆర్డర్..

**ముంబై, నవంబరు 23:** సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్ కంపెనీకి బిపిసిఎల్ నుంచి ఆర్డర్ వచ్చింది. అయితే ఆర్డర్ వచ్చిందనే శుభవార్త మార్కెట్లోకి రావడంతో షేర్లు తుపాను వేగాన్ని అందుకున్నాయి. ఏకంగా ఇంట్రాడే ట్రేడింగ్ సమయంలో 5శాతం అప్పర్ సర్క్యూట్ తాకి రూ.79.10 రేటుకు చేరుకున్నాయి. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ నుంచి ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జర్ కోసం సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ ఆర్డర్ అందుకుంది. ఈ విషయాన్ని కంపెనీ స్టాక్‌ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. బిపిసిఎల్ నుంచి




మొత్తం 2,649 ఎసి ఇవి ఛార్జర్ల కోసం ఆర్డర్‌ను అందుకున్నట్లు వెల్లడించింది. అయితే ఈ ఆర్డర్ విలువ ఎంత అనే వివరాలను మాత్రం కంపెనీ ప్రకటించలేదు. దేశవ్యాప్తంగా వ్యూహాత్మకంగా ఇవి ఛార్జర్ల తయారీ, సరఫరా, ఇన్‌స్టాలేషన్‌కు కంపెనీ బాధ్యత వహిస్తోంది. బిపిసిఎల్ ఇ-డ్రైవ్ ప్రాజెక్ట్ కింద ప్రధాన భారతీయ నగరాల్లో పెట్రోల్ పంపులను సన్నద్ధం చేస్తోంది. ఇవి ఛార్జింగ్ సొల్యూషన్‌లను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ప్రాజెక్ట్ కోసం ఇవి ఛార్జర్‌ల పరిధిలో 3కెడబ్ల్యూ, 5కెడబ్ల్యూ ఉన్నాయి. ఎసి ఛార్జర్ల తయారీ, ఉత్పత్తి ఇప్పటికే ప్రారంభం కాగా డిసెంబర్ 15 నుంచి ఛార్జర్ల సరఫరా ప్రారంభం కానుంది. తాజా డీల్ ప్రకారం ఆర్డర్ డెలివరీ మూడు నెలల వ్యవధిలో పూర్తవుతుందని సమాచారం. సెప్టెంబర్ 2023 త్రైమాసికంలో సర్వోటెక్‌లాభం యేడాది ప్రాతిపదికన 300 శాతం పెరిగి రూ.3.12 కోట్లకు చేరుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా ఆదాయం 114 శాతం పెరిగి 85.93 కోట్ల రూపాయలకు చేరుకుంది.

## బ్రాడ్‌కామ్ చేతికి విఎంవేర్!

**వాషింగ్టన్, నవంబరు 23:** అమెరికా టెక్నాలజీ సెక్టార్‌లో ఓ భారీ డీల్ జరిగింది. కంప్యూటర్ చిప్స్ తయారీ సంస్థ బ్రాడ్‌కామ్ 69 బిలియన్ డాలర్లు వెచ్చించి క్లౌడ్ కంప్యూటింగ్ సంస్థ విఎంవేర్‌ను హస్తగతం చేసుకొంది. ప్రపంచవ్యాప్తంగా పలు రెగ్యులేటరీలు ఈ డీల్‌కు ఇప్పటికే ఆమోదం తెలిపాయి. ఇక చైనా రెగ్యులేటరీ నుంచి ఈ డీల్‌కు ఆమోదం ఇప్పించడంలో అమెరికా చురుగ్గా వ్యవ హరించింది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీజరిగింది. అది పూర్తయిన తర్వాత చైనా నుంచి బ్రాడ్ కామ్-విఎంవేర్ డీల్‌కు గ్రీన్‌సిగ్నల్ లభించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో సాన్‌జోస్ ప్రధాన కేంద్రంగా బ్రాడ్‌కామ్ కార్యకలాపాలు సాగిస్తోంది. సెమీ కండక్టర్ల డిజైన్, డెవలప్‌మెంట్, పంపిణీతో పాటు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సాఫ్ట్‌వేర్‌ను సేవలు కూడా అందిస్తుంది. ఇక విఎంవేర్ పాలో ఆల్టో కేంద్రంగా పనిచేస్తోంది. ఇది వర్చువల్ స్టేసన్ సాఫ్ట్‌వేర్‌ను తయారు చేస్తుంది. ఇవి ఒక కంప్యూటర్‌లో వర్చువల్‌గా మరో కంప్యూటర్‌ను నడిపించగలవు. ఇవి కంప్యూటర్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతాయి. ఈరెండు సంస్థల విలీనానికి ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఐరోపాసమాఖ్య, ఇజ్రాయెల్, జపాన్, దక్షిణ కొరియా, దక్షిణ ఆఫ్రికా, తైవాన్, యూకే అనుమతులు ఇచ్చాయి. ఈ నేపథ్యంలో న్యూయార్క్ స్టాక్ ఎక్ఛేంజీలో విఎంవేర్ షేర్ల ట్రేడింగ్‌ను నిలిపివేశారు. ఇక బ్రాడ్‌కామ్‌కు చైనాతో, హువావే టెక్నాలజీస్‌తో మంచి సంబంధాలున్నాయి. తొలుత సింగపూర్ కేంద్రంగా పనిచేసే ఈ సంస్థ ఆ తర్వాత అమెరికాకు ప్రధాన కార్యాలయాన్ని మార్చింది. ఈ సంస్థ 2017లో టెక్ దిగ్గజం క్వాల్‌కామ్‌కు దాదాపు 117 బిలియన్ డాలర్లకు కొనుగోలుచేసేందుకు డీల్‌నుప్రకటించింది. కానీట్రంప్ ప్రభుత్వం దీనికి అనుమతించేందుకు తిరస్కరించింది. ఆతర్వాత అమెరికా జాతీయభద్రతా అధికారులు ఈ డీల్‌తో చైనా లబ్ధి పొందుతుందని వెల్లడించారు.

## ఐఆర్‌సిటిసి సేవల్లో స్వల్ప అంతరాయం

**న్యూఢిల్లీ, నవంబరు 23:** రైల్వే టికెట్ బుకింగ్ కోసం ఉద్దేశించిన ఐఆర్‌సిటిసి వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో గురువారం ఉదయం అంతరాయం ఏర్పడింది. కొన్ని గంటల పాటు సేవలు నిలిచిపోయాయి. సాంకేతిక లోపంతో ఈ పరిస్థితి తలెత్తింది. తత్కాల్ సమయం కావడంతో యూజర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే కొన్ని గంటల తర్వాత సేవలు తిరిగి అందుబాటులోకి వచ్చాయి. ఈ మేరకు ఐఆర్‌సిటిసి అధికారికంగా ఎక్స్‌లో పోస్ట్ చేసింది. గురువారం ఉదయం నుంచి పలువురు యూజర్లు టిక్కెట్లు బుక్ చేయలేకపోతున్నామంటూ సామాజిక మాధ్యమా ల్లో పోస్టులు పెట్టారు. టికెట్ బుక్ చేస్తుంటే ఎర్రర్ మెసేజ్ వస్తోందంటూ సంబంధిత స్క్రీన్‌షాట్లు షేర్ చేశారు. టికెట్ బుక్ చేసినప్పుడు మెయింటెనెన్స్ కారణంగా ఇ-టికెట్ సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయని సందేశం వస్తోందని, యాప్‌లోనూ 'అనేబుల్ టు కనెక్ట్' అనే సందేశం కనిపిస్తోం దని తమ పోస్టుల్లో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఐఆర్‌సిటిసి సాంకేతిక కారణాల వల్ల ఇ-టిక్కెట్ బుకింగ్‌లో




అంతరాయం ఏర్పడిందని ఎక్స్‌లో పోస్ట్ చేసింది. టెక్నికల్ టీమ్ దీనిపై పనిచేస్తోందని పేర్కొంది. మధ్యాహ్నం 1.55 గంటలకు సేవలు అందుబాటులోకి వచ్చినట్లు మరో పోస్ట్‌లో పేర్కొంది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం తీవ్ర ఒడుదుడుకుల మధ్య కొనసాగి, చివరికి ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన మార్కెట్లు కాసేపటికే కిందకు దిగొచ్చాయి. అక్కడి నుంచి చివరి వరకు తీవ్ర ఒడుదుడుకుల్లో చలించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. చివరికి సెన్సెక్స్ 5.43 పాయింట్లు క్షీణించి 66,017.81 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 9.85 పాయింట్లు నష్టపోయి 19,802 పాయింట్ల వద్ద ముగిసింది. డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.83.34 వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, భారతీఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, విప్రో, టాటా స్టీల్, నెస్లే ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్‌అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, టైటాన్ కంపెనీ, కోటాక్ మహీంద్రా బ్యాంకు, సన్‌ఫార్మా, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మామాఎరన్త మాతృసంస్థ హోనాసా కన్జూమర్ షేర్లు గురువారం 20శాతం పెరిగి రూ.422.50 వద్ద నిలిచింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.29.40 కోట్ల నికర లాభాన్ని కంపెనీ నమోదుచేసింది. క్రితం యేడాది ఇదే సమయంలో కంపెనీ రూ.15 కోట్ల నికర నష్టాన్ని నివేదించిందిద. వార్షిక ప్రాతిపదికన ఏకీకృత ఆదాయం 21 శాతం పెరిగి రూ.496 కోట్లకు చేరింది. ఈ నేపథ్యంలో కంపెనీ షేర్లు ర్యాలీ చేశాయి. వరుసగా



మూడు రోజుల పాటు 12శాతం నష్టపోయిన సుజ్లాన్ ఎనర్జీ షేర్లు గురువారం పెరిగాయి. ఇపిసియేతర ఆర్డర్లపై దృష్టిసారించినట్లు కంపెనీ ప్రకటించిన నేపథ్యంలో షేర్లు పుంజుకున్నాయి. సిఇ ఇన్ఫో సిస్టమ్స్ షేరు గురువారం 1.07శాతం పెరిగి రూ.2,240.90 వద్ద నిలిచింది. నిధుల సమీకరణపై ఓ నిర్ణయం తీసుకోవడానికి కంపెనీ నవంబరు 27న భేటీ కానుంది. రెండు కీలక కంపెనీల్లో ఎల్ఐసి తమ వాటాలను తగ్గించుకుంది. ఎల్ఐసి షేరు 2.51 శాతం పెరిగి రూ.624 వద్ద నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14